సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

visit us @ http://epaper.suryaa.com
సంపుటి 19 | సంచిక 29
బుధవారం | 19 నవంబర్ 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - శరదృతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం బహుళ పక్షం చతుర్దశి ఉ.8.29, స్వాతి ఉ.7.50, వర్జ్యం మ.2.03 నుంచి 3.49 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.21 నుంచి 12.07 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



● 277 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 103 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ ● ఐటీ, ఆటో రంగాల్లో అమ్మకాల ఒత్తిడి

వివరాలు-5లో

## బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదా?



6 లో

● ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తీవ్ర విచారకరంగా ఉంటోంది ●12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆఫీస్ బేరర్లతో ఖర్గే భేటీ

## నేడు పుట్టపర్తికి
# ప్రధాని రాక

● సత్యసాయి శత జయంత్యుత్సవాలకు హాజరు కానున్న మోడీ ● హిల్ వ్యూ స్టేడియంలో భక్తుల నుద్దేశించి ప్రసంగం ● మహిళా దినోత్సవంలో పాల్గొంటున్న వైనం ● స్వాగతం పలకనున్న గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఐటీ మంత్రి, ట్రస్ట్ సభ్యులు



2 లో

దేశ ప్రధాని నరేంద్రమోదీ బుధవారం ఉదయం పుట్టపర్తి విచ్చేస్తున్నారు. భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తికి రానున్నారు. బుధవారం ఉదయం 9.45 గంటలకు ప్రత్యేక విమానంలో పుట్టపర్తి ఎయిర్పోర్టు కు చేరుకుంటారు. ఎయిర్పోర్ట్ లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖామాత్యులు నారా లోకేష్, తో పాటు కేంద్ర రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్ జె రత్నాకర్, తదితరులు స్వాగతం పలకనున్నారు.



## మా ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా
# అనుమతులు ఇవ్వాలి

● మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు.. సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతోనే ● గుజరాత్‌కు మోడీ ఇచ్చిన సహకారానే మేము కోరుతున్నాం ● నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం రేవంత్




3 లో

తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు. హైదరాబాద్‌లోని హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. "హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నాం. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుంది. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నాం.

## ప్రధాని ఎలక్షన్ మోడ్ కాదు ఎమోషనల్ మోడ్

● ప్రధాని మోదీపై శశిథరూర్ మరోసారి ప్రశంసలు ● మరణశిక్ష సరైందేనా? హసీనా కేసుపై కాంగ్రెస్ సీనియర్ నేత స్పందన ● ఏ పార్టీలో ఉన్నావంటూ కాంగ్రెస్ నేతల ఫైర్

6 లో

## నవంబర్ 30 అమిత్‌షా
# డెడ్‌లైన్



6 లో

● 12 రోజుల ముందే హిడ్మా ఎన్‌కౌంటర్ ● లక్ష్యాన్ని ముందే పూర్తి చేసిన బలగాలు

ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. చాలాకాలంగా భద్రతా బలగాలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా ఉన్న హిడ్మాను పట్టుకోవడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల అధికారులకు స్పష్టమైన డెడ్లైన్ విధించినట్లు సమాచారం.

## పద్ధతి మార్చుకోకపోతే
# మిమ్మల్ని మార్చుతాం

● అంగన్వాడి సరుకుల నాణ్యతపై మంత్రి సీతక్క సమీక్ష ● సరఫరాలో జాప్యంపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం ● జాప్యాన్ని సహించం..ఇదే చివరి అవకాశం ● బెస్ట్ ప్రైస్ ఇస్తున్నాం..బెస్ట్ క్వాలిటీ ఇవ్వండి



2 లో

వెంకలరావు నగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనరేట్‌లో అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పప్పు, మంచి నూనె, పాలు, ఇతర అవసరమైన సరుకులపై రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క జిల్లాల వారీగా సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారులు, సరఫరా దారులు, మిల్క్ సప్లయర్లు పాల్గొన్నారు. కోడి గుడ్లు, సరుకుల సరఫరా పరిస్థితులు, జాప్యాలు, నాణ్యత సమస్యలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. సరుకుల సరఫరాలో జరుగుతున్న జాప్యం పై మంత్రి సీతక్క కఠినంగా తప్పుబట్టారు. "మాకు కారణాలు చెప్పకండి.

## పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్‌లో
# రోల్ మోడల్‌గా తెలంగాణ

● ఏటా 10 లక్షల మంది యువతకు 'ఏఐ'పై శిక్షణ ● మా దృష్టిలో టెక్నాలజీ అంటే ఒక సమానత్వ సాధనం ● 'డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్'లో ఇతర రాష్ట్రాలకు బెంచ్ మార్క్ ● 'మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



2 లో

'పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్'లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏటా 10 లక్షల మంది తెలంగాణ యువతను 'ఏఐ' నిపుణులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన 'మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్'ను మంగళవారం బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణాలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'గవర్నెన్స్' అంటే కేవలం నాలుగు గోడల మధ్య పాలించడం కాదన్నారు. రాచరిక పోకడలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపసహ్యం చేసేలా వ్యవహరించిందన్నారు. ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేస్తూ... టెక్నాలజీ సాయంతో పౌర సేవలను వారి ముంగిటకే చేరుస్తూ 'గుడ్ గవర్నెన్స్'వైపు అడుగులు వేస్తున్నామన్నారు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## జిన్నింగ్ మిల్లర్లతో మంత్రి తుమ్మల
# చర్చలు సఫలం

● నేటి నుండి యథావిధిగా పత్తి కొనుగోళ్లు ● త్వరలోనే అన్ని జిల్లాలలో జిన్నింగ్ మిల్లులు ప్రారంభం ● రైతులు ప్రతిపక్ష నేతల ఉచ్చులో పడవద్దు ● ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తాం ● జిన్నింగ్ మిల్లర్లకు తుమ్మల హామీ ● సోయాబీన్ కొనుగోలు పరిమితి కూడా ఎకరానికి 7.62 క్వింటాళ్ల నుండి 10 క్వింటాళ్లకు పెంపు



2 లో

జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు మంగళవారం నాడు మంత్రి తుమ్మల సమక్షంలో సచివాలయంలో సీసీఐ సిఎండి లలిత్ కుమార్ గుప్తా, జిన్నింగ్ మిల్లర్ల అసోషియేషన్ నాయకులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమై వారి సమస్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో జిన్నింగ్ మిల్లర్లు తమ సమస్యలను మంత్రికి వివరించగా, మంత్రి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బీసీ వ్యతిరేకులకు
# గుణపాఠం తప్పదు



7 లో

● పార్టీ పరంగా వద్దు..చట్టపరంగా ఇవ్వాలి ● నమ్మించి మోసం చేశారు - దీనికి తగు గుణపాఠం చెబుతాం ● ఈ నెల 21న దీక్షలు - కలెక్టరేట్ల వద్ద ధర్నా ● బీసీ జాక్ చైర్మన్, ఎంపీ ఆర్. కృష్ణయ్య

చట్టబద్ధంగా ఇస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు, పార్టీ అధ్యక్షులు పదేపదే ప్రకటించి ఒక సంవత్సరం కాలంగా నమ్మించారు. ఇప్పుడు అది కాదని పార్టీ పరంగా 42% ఇస్తామని ఈరోజు క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గం. బీసీలను నమ్మించి మోసం చేయడం - దగా చేయడం కదా అని బి.సి జాక్ చైర్మన్ ఆర్.కృష్ణయ్య విమర్శించారు.

## పోలవరం- బనకచర్ల
# ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం

● అనుమతులు ఇవ్వొద్దు ● ఆల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణకు అన్యాయం.. కర్ణాటకను ఆపండి ● జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి ఉత్తమ్ భేటీ ● కీలక అంశాలపై ప్రభుత్వం తరపున విజ్ఞప్తులు



2 లో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్న పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని.. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని.. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్?ను కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయిన ఉత్తమ్ కుమార్.. విలేఖరులతో మాట్లాడారు. 'కొంత కాలం నుంచి జల్ శక్తి మినిస్ట్రీలో తెలంగాణకు చెందిన అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్రమంత్రిగా చొరవ చూపి వాటిని త్వరగా పరిష్కరించాలని కోరాం.



“నేను వెళ్లాలనుకున్న చోటికి వెళ్లి ఉండకపోవచ్చు, కానీ నేను ఉండాల్సిన చోటికి చేరుకున్నానని నేను అనుకుంటున్నాను.”
- డగ్లస్ ఆడమ్స్



“కుక్క వెలుపల, పుస్తకం మనిషికి మంచి స్నేహితుడు. కుక్క లోపల చదవడానికి చాలా చీకటిగా ఉంటుంది.”
- గ్రౌచో మార్క్స్



“సూర్యరశ్మి లేని పగలు రాత్రి లాంటిది.”
- స్టీవ్ మార్టిన్



# నేడు పుట్టపర్తికి ప్రధాని రాక

- సత్యసాయి శత జయంత్యుత్సవాలకు హాజరు కానున్న మోదీ
- హిల్ వ్యూ స్టేడియంలో భక్తుల నుద్దేశించి ప్రసంగం
- మహిళా దినోత్సవంలో పాల్గొంటున్న వైనం
- స్వాగతం పలకనున్న గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఐటీ.మంత్రి, ట్రస్ట్ సభ్యులు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, నవంబర్ 18: దేశ ప్రధాని నరేంద్రమోదీ బుధవారం ఉదయం పుట్టపర్తి విచ్చేస్తున్నారు. భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తికి రానున్నారు. బుధవారం ఉదయం 9.45 గంటలకు ప్రత్యేక విమానంలో పుట్టపర్తి ఎయిర్పోర్టు కు చేరుకుంటారు. ఎయిర్పోర్ట్ లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖామాత్యులు నారా లోకేష్, తో పాటు కేంద్ర రాష్ట్ర మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్ జె రత్నాకర్, తదితరులు స్వాగతం పలకనున్నారు. అక్కడినుంచి గవర్నర్, అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ తో కలసి ప్రశాంతి నిలయానికి చేరుకొని 10.30 గంటలకు సత్యసాయి సమాధిని దర్శించుకుంటారు. అక్కడినుంచి హిల్ వ్యూ స్టేడియం కు చేరుకుంటారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. హిల్ వ్యూ స్టేడియంలో జరిగే సత్య సాయిబాబా జయంతి లో పాల్గొంటారు. అనంతరం అంతర్జాతీయ సత్యసాయి మహిళా దినోత్సవం లో పాల్గొని ప్రసంగిస్తారు.

అడుగడునా పోలీస్ బలగాలు మోహరింపు....

సత్యసాయి జయంతి నీ పురస్కరించుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టపర్తి వస్తున్న దృష్ట్యా అసాధారణ భద్రతా ఏర్పాట్లు చేశారు. వేలాదిమంది పోలీస్ బలగాలను మోహరింపచేశారు. ఎస్పీజీ బలగాలు పుట్టపర్తి తమ అధీనంలోకి తీసుకున్నారు. ఐజీ, డిఐజీ లు, ఎస్పీ లు దగ్గరుండి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. కేంద్ర రాష్ట్రాలకు చెందిన 6000 మంది పోలీస్ బలగాలు బందోబస్తు లో పాల్గొంటున్నారు.

# పద్ధతి మార్చుకోకపోతే.. మిమ్మల్ని మార్చుతాం

- అంగన్వాడి సరుకుల నాణ్యతపై మంత్రి సీతక్క సమీక్ష
- సరఫరాలో జాప్యంపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం
- జాప్యాన్ని సహించం.. ఇదే చివరి అవకాశం
- బెస్ట్ ప్రైస్ ఇస్తున్నాం..బెస్ట్ క్వాలిటీ ఇవ్వండి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వెంకలరావు నగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనరేట్‌లో అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పప్పు, మంచి నూనె, పాలు, ఇతర అవసరమైన సరుకులపై రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క జిల్లాల వారీగా సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారులు, సరఫరా దారులు, మిల్క్ సప్లయర్లు పాల్గొన్నారు. కోడి గుడ్లు, సరుకుల సరఫరా పరిస్థితులు, జాప్యాలు, నాణ్యత సమస్యలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. సరుకుల సరఫరాలో జరుగుతున్న జాప్యం పై మంత్రి సీతక్క కఠినంగా తప్పుబట్టారు. “మాకు కారణాలు చెప్పకండి. అంగన్వాడి చిన్నారుల కోసం కోడి గుడ్లు పది రోజులకు ఒకసారి తప్పనిసరిగా సరఫరా కావాలి. సాకులు చెప్పి జాప్యం చేస్తే కాంట్రాక్టులు రద్దు చేస్తాం,” అని ఆమె హెచ్చరించారు. చిన్నారుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన, నిర్దిష్ట సైజు గుడ్లను సరఫరా చేయడం తప్పనిసరి అని కూడా అన్నారు. “చిన్న గుడ్లు, నాసిరకం గుడ్ల సరఫరా మహా పాపం,” అని మంత్రి స్పష్టం చేశారు.

నాణ్యమైన ఫుడ్ సప్లై ప్రభుత్వ లక్ష్యం

మారుతున్న వాతావరణంలో గుడ్లు త్వరగా పాడవుతుండటంతో పది రోజులకు ఒకసారి సప్లై వ్యవస్థ తప్పనిసరి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంగన్వాడి సిబ్బంది గుడ్ల నిల్వపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల బరువు, ఎత్తు పెరగడానికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. సరుకుల నాణ్యతలో లోపాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు.

సమావేశంలో గుడ్ల సప్లై దారులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సంక్షేమ హాస్టల్స్‌తో కలిపి సరఫరా చేయడం వల్ల సమన్వయం కుదరక ఇబ్బందులు వస్తున్నాయని, కొన్ని సందర్భాల్లో అంగన్వాడి కేంద్రాలకు కేటాయించిన గుడ్లను హాస్టల్ నిర్వాహకులు ఒత్తిడి చేసి తీసుకుంటున్నారని వివరించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

మసాలా వస్తువుల నాణ్యతపై మంత్రి ఆగ్రహం

అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అయ్యే జిలకర, ఆవాలు, పసుపు, ఉప్పు, కారం పొడి, చింతపండు వంటి వస్తువుల నాణ్యత ఆశించిన స్థాయిలో లేక పోవడాన్ని మంత్రి సీతక్క తీవ్రంగా పరిగణించారు.

“అంగన్వాడి కేంద్రాలకు రెస్టారెంట్ లుగా భావించి నాసిరకం వస్తువులు ఇస్తే అస్సలు సహించము. నాణ్యత లేని వస్తువులు పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడతాయి” అని ఆమె హెచ్చరించారు. ప్రభుత్వ సంస్థ ఆయిల్ ఫెడ్‌కు సరుకుల కాంట్రాక్టులు ఇచ్చినా నాణ్యత పరంగా ఆశించిన ఫలితాలు రాలేదని మంత్రి సీతక్క తెలిపారు. “ఆయిల్ ఫెడ్ నేరుగా రైతులు, మహిళా సంఘాల నుంచి ప్రొక్యూర్మెంట్ చేయాలి. లేదంటే అంగన్వాడి కేంద్రాలకు వస్తువుల సరఫరా కాంట్రాక్టులను నేరుగా మహిళా సంఘాలకు ఇస్తాము,” అని మంత్రి స్పష్టం చేశారు.

మహిళా సంఘాలను ప్రోత్స హించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సూచించినట్టు ఆమె తెలిపారు. “ఇది మీ చివరి అవకాశం. నాసిరకం వస్తువులు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పిల్లలు దేవుళ్లతో సమానం వారికి అందించే ఆహారంలో రాజీ ఉండదు.” అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, టీజీ ఫుడ్స్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

# పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం

- అనుమతులు ఇవ్వొద్దు
- ఆల్మట్టి ఎత్తు పెంచితే తెలంగాణకు అన్యాయం.. కర్ణాటకను ఆపండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి ఉత్తమ్ భేటీ
- కీలక అంశాలపై ప్రభుత్వం తరపున విజ్ఞప్తులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్న పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని.. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని.. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్?ను కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయిన ఉత్తమ్ కుమార్.. విలేఖరులతో మాట్లాడారు. ‘కొంత కాలం నుంచి జల్ శక్తి మినిస్ట్రీలో తెలంగాణకు చెందిన అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేంద్రమంత్రిగా చొరవ చూపి వాటిని త్వరగా పరిష్కరించాలని కోరాం. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు మొత్తం 90 టీఎంసీల నీటి కేటాయింపు అడిగాం. వాటిల్లో 45 టీఎంసీల నీటిని వెంటనే పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కేటాయించాలని అడిగాం. ఈ సమావేశంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో సహా.. సీడబ్ల్యూసీ ఛైర్మన్ కూడా ఉన్నారు. వారికీ కూడా ఇదే విషయాన్ని చెప్పాం. ఈ అంశం మీ దగ్గరే చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉందని చెప్పాం. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు మొదటి 45 టీఎంసీల నీటిని వెంటనే కేటాయించాలని ఈరోజు కూడా రెక్వెస్ట్ చేయడం జరిగింది’ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

**సమ్మక్క–సారక్క ప్రాజెక్టుకు క్లియరెన్స్ ఇవ్వండి.**

‘గోదావరి జలాల్లో.. సమ్మక్క–సారక్క ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను సబ్మిట్ చేశాం. సీడబ్ల్యూసీకి అనేక సందర్భాల్లో వారు అడిగిన వివరాలు ఇచ్చాం. ఇప్పటికే చాలా సమయం గడిచిపోయింది. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని క్లియరెన్స్‌లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. దాని పూర్తి వివరాలు మళ్లీ సమర్పించాం. బ్రిజేష్ ట్రిబ్యునల్ (కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్–2) ఏపీ–తెలంగాణ మధ్య 811 టీఎంసీలను ఇరు రాష్ట్రాలకు డివైడ్ చేయాలి. దీనికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కూడా చాలా స్లోగా వెళ్తున్నాయి. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం చొరవ చూపి.. జస్టిస్ బ్రిజేష్‌ను రిక్వెస్ట్ చేసి ఈ ప్రొసీడింగ్స్‌ను వేగవంతంగా ఫైనలైజేషన్ చేయించాలని కోరాం’ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

**పోలవరం–బనకచర్లకు మేము వ్యతిరేకం..**

‘ఆంధ్రప్రదేశ్ పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబులిటీ రిపోర్ట్‌ను సబ్మిట్ చేసింది. దాన్ని మేము వ్యతిరేకించాం. అది చాలా స్పష్టంగా గోదావరి వాటర్ డిస్ప్యూట్ 1980 అవార్డులో ఫ్లడ్ వాటర్ కేటాయించడానికి ఎవరికీ ఎటువంటి ఆస్కారం లేదనే విషయాన్ని అప్పుడు కూడా పాయింటవుట్ చేశాం. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు టర్మినల్ ఫేజ్ మార్చి, ప్రాజెక్టు పేరు మార్చి.. తిరిగి గోదావరి ఫ్లడ్ వాటర్ స్పేర్‌పై మరొకసారి కేంద్రానికి వస్తున్న సందర్భంగా.. మేము దీనికి కూడా వ్యతిరేకం అని చెప్పాం. స్పష్టంగా, లిఖితపూర్వకంగా కేంద్రమంత్రికి వివరించాం. ఈ ప్రాజెక్టు ఇల్లీగల్ అని స్పష్టంగా చెప్పాం. ఈ ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయి. ఆ రాష్ట్రాలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయో కేంద్రమంత్రికి తెలియజేశాం. దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వొద్దని చెప్పాం’ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

**ఆల్మట్టి ఎత్తు పెంచొద్దు.. ఆదేశాలు ఇవ్వండి.**

‘ఆల్మట్టి డ్యాం 519 మీటర్ల కంటే ఎత్తు పెంచొద్దని సుప్రీంకోర్టులో స్టే ఉంది. ఈ స్టే ఉండగానే కర్ణాటక ప్రభుత్వం కేబినేట్ తీర్మాణం చేసి, జీవో ఇచ్చి ఎత్తు పెంచడానికి భూసేకరణ కోసం ప్రొసీడింగ్స్ ఇచ్చింది. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం. ఇది చట్ట వ్యతిరేకం, కేంద్ర ప్రభుత్వంగా మీరు కూడా కర్ణాటక ప్రభుత్వానికి చెప్పండని విజ్ఞప్తి చేశాం. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచితే.. తెలంగాణ అన్యాయం జరుగుతుంది. అందుకే దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాం అని చెప్పాం’ అని మంత్రి వివరించారు.

**ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి.**

‘గత 22 నెలల నుంచి కేంద్ర ఫండింగ్ ఇరిగేషన్ కోసం అడిగాం. ఇప్పటివరకు ఫండింగ్ ఇచ్చిన ప్రాజెక్టులను మీరు పూర్తి చేయండని గతంలో నేను, సీఎం రేవంత్ రెడ్డి వచ్చినప్పుడు చెప్పారు. ఆ సూచన మేరకు దేవాదుల ప్రాజెక్టు మినహా.. అన్ని ప్రాజెక్టులు పూర్తి చేశాం. అలాగే కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం మేము కొన్ని ప్రాజెక్టులను లిస్టవుట్ చేశాం. వాటికి సీడబ్ల్యూసీ నుంచి ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్ ఇప్పించాలని కోరాం. ప్రాణహిత–చేవేళ్ల ప్రాజెక్టు, నారాయణపేట–కొడంగల్ ప్రాజెక్టు, సీతారామ ప్రాజెక్టు, పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, మోదికుంట వాగు ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అడిగాం’ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

‘రాష్ట్ర విభజన చట్టం ప్రకారం.. కృష్ణా నది నీటిని ఎవరూ ఎక్కువ డైవర్ట్ చేయొద్దు. దుర్వినియోగం చేయొద్దు. దీనిపై కేఆర్ఎంబీకి అధికారం ఇచ్చారు. అయితే గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదు. మేము వచ్చిన తర్వాత పదేపదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, కేఆర్ఎంబీకి నిధులు ఇచ్చి టెలిమెట్రీ స్టేషన్ ఇన్‌స్టాలేషన్‌లలో కొంత ప్రొగ్రెస్ తీసుకొచ్చాం. ఫేజ్–1 కింద 18 టెలిమెట్రీ స్టేషన్‌లు ఇన్‌స్టాల్ అయ్యాయి. ఫేజ్–2 కింద మరో 9 చేయాల్సి ఉంది. ఫేజ్–3 కింద 11 టెలిమెట్రీ స్టేషన్ ఇన్‌స్టాలేషన్ చేయాల్సి ఉంది. ఫేజ్–2, ఫేజ్–3కి సంబంధించి కేఆర్ఎంబీకి ఆదేశాలు ఇచ్చి వేగవంతంగా పూర్తి చేయాలని కోరాం. అప్పుడు ఏ రాష్ట్రం ఎంత కృష్ణా నది నీటిని వాడుకుంటుందో స్పష్టంగా తెలుస్తుందని చెప్పాం. అంతర్రాష్ట్ర వివాదాలు తగ్గుతాయని కేంద్రమంత్రికి వివరించాం. వెంటనే స్పందించిన కేంద్రమంత్రి సీఆర్ పాటిల్.. కేఆర్ఎంబీకి, ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు ఇస్తామని చెప్పారు’ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అనంతరం.. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. సీడబ్ల్యూసీ ఛైర్మన్‌తో సమావేశమయ్యారు. పెండింగ్‌లో ఉన్న తెలంగాణ ప్రాజెక్టుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ‘పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు అత్యంత వెనుకబడ్డ జిల్లాలో ఉంది. 45 టీఎంసీల నీటిని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు వెంటనే కేటాయించాలి. ట్రిబ్యునల్ కేటాయింపు కోసం చూడకుండా.. మైనర్ ఇరిగేషన్ కోసం 45 టీఎంసీల నీరు కేటాయించండి. సమ్మక్క–సారక్క ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి. తెలంగాణ–ఆంధ్రా మధ్య కృష్ణా నీటి పంపకాలు ట్రిబ్యునల్ ద్వారా త్వరగా పూర్తి చేయాలి. గోదావరి ట్రిబ్యునల్ ప్రకారం.. గోదావరి వరద జలాలు వినియోగం సాధ్యం కాదు.. ఇదే అంశాన్ని సీడబ్ల్యూసీ ఛైర్మన్‌కి తెలిపాం. తెలంగాణ నీటి పారుదల రంగానికి ఎక్కువ నిధులు ఖర్చు చేసే రాష్ట్రం. తెలంగాణ ప్రాజెక్టులకు పీఎంకెఎస్‌వై కింద 2026 – 2031 వరకు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. టెలీ మెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు ఏపీ ముందుకు రాకపోతే.. మేమే పూర్తి నిధులు వెచ్చిస్తామని కేంద్రమంత్రికి తెలిపా. ఏపీ టెలీమెట్రీ స్టేషన్ల ఏర్పాటుకు నిధులు ఇవ్వడం లేదు.’ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు.. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డా.శశాంక్ గోయెల్, నీటిపారుదల శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# డ్రగ్స్‌కు దూరంగా.. మంచి లక్ష్యాలు సాధించండి

- సరదాతో అలవాటయ్యే వ్యవసనాలతో జీవితం నాశనం
- తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించండి
- మత్తు రహిత తెలంగాణ కోసం సీఎం రేవంత్ రెడ్డి ఉక్కుపాదం
- వైద్య విద్యార్థులకు, యువతకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పిలుపు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల బారి నుండి పూర్తిగా బయటపడే రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందని రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధులు ట్రాన్స్‌జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. “డ్రగ్స్‌కు దూరంగా జీవిత లక్ష్యాలకు దగ్గరగా” అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి, యువకుడి వద్దకు చేరేలా సమగ్రమైన అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

మంగళవారం గాంధీ మెడికల్ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగులు వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారిత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నషాముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవంలో భాగంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...యువత చదువు, ఉద్యోగ అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం లో నిలబెట్టడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా ఉందని మంత్రి అన్నారు. మత్తు పదార్థాల పెరుగుతున్న దుష్ప్రభావాల నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించిందని అన్నారు.

రాష్ట్రంలో డ్రగ్ సరఫరా మార్గాలను పూర్తిగా నిర్మిలించదానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈగల్ స్పెషల్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. నగరాల్లో, విద్యాసంస్థల పరిసరాల్లో, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల్లో, డార్క్‌నెట్ ద్వారా జరిగే లావాదేవీలపై ఈగల్ టీమ్ నిరంతరం నిఘా పెట్టిందని చెప్పారు. రియల్ టైమ్ ఇంటెలిజెన్స్, డేటా విశ్లేషణ, వేగవంతమైన ఆపరేషన్లతో ఈ వ్యవస్థ రాష్ట్ర పోలీసింగ్ విధానాన్ని కొత్త దిశగా నడిపించిందని అన్నారు.

డ్రగ్ మాఫియాను ఒక్కో దశలో ఛేదిస్తూ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని, నేర ప్రపంచాన్ని కట్టడి చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని మంత్రి వివరించారు. మత్తు వ్యసనం వ్యక్తిగత అలవాటు కాదు..ఇది కుటుంబాలను కూల్చివేసే ఒక అగ్నికీల” అని మంత్రి పేర్కొన్నారు.

యువత రక్షణ తెలంగాణ భవిష్యత్తు రక్షణేనని ముఖ్యమంత్రి అభిప్రాయమని అన్నారు. యువత కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కళాశాలల్లో కౌన్సెలింగ్ సేవలు, స్పోర్ట్స్ కల్చరల్ ఈవెంట్లు, డ్రగ్ ఫ్రీ క్యాంపెయిన్‌లు, మారథాన్‌లు నిర్వహిస్తూ సానుకూల వాతావరణం ఏర్పడుతోందని తెలిపారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం అవసరమని అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా%" కెరీర్‌కు దగ్గరగా, విజయాలకు దగ్గరగా, భవిష్యత్తుకు దగ్గరగా” అనే నినాదాన్ని విద్యార్థి జీవన సూత్రంగా తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో సేవలందిస్తున్న వాలంటీర్లను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులు ప్రదర్శించిన నాటక ప్రదర్శన, ఆటలు,పాటలు యువతలో మత్తు వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డ్రగ్స్ కొద్ది రోజుల ‘కిక్’తో మొదలై, భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తుంది. మనం చూస్తున్న కేసుల్లో అనేక మంది విద్యార్థులు అలవాటు బారిన పడి చదువు, అవకాశాలు, కుటుంబాలను కోల్పోతున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు.

ఇది తెలంగాణ భవిష్యత్తు పై ఒక పెద్దముప్పుగా పరిణమించిందని ” అని అన్నారు. ప్రవర్తనలో మార్పులు, అర్థరాత్రి తిరగడం, కొత్త అలవాట్లుఇవన్నీ మత్తు వ్యసన సూచనలుగా కనిపిస్తాయని, వెంటనే కౌన్సెలింగ్‌కు తీసుకెళ్లాలని సూచించారు. విద్యాసంస్థల్లో ప్రత్యేక క్లబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులపై నిఘా కొనసాగించాలని సూచించారు. మత్తు నిరోధక చర్యల్లో భాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఎంబీఏ కమిటీలు ఏర్పాటు చేసి, పాఠశాలలు%–%కళాశాలల్లో క్లబ్‌లు స్థాపించామని మంత్రి వివరించారు. ఇప్పటివరకు 15,891 విద్యాసంస్థల్లో 7,018 కార్యక్రమాల ద్వారా 1.45 కోట్ల మందికి అవగాహన కల్పించామని చెప్పారు. ఇది దేశంలోనే అతిపెద్ద డ్రగ్స్ అవగాహన కార్యక్రమమని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. యువత పునరావాసానికి ప్రత్యేక చర్యల భాగంగా సైదాబాద్ అబ్జర్వేషన్ హోమ్‌లో పిల్లల కోసం డీ–అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్టు, చెర్లపల్లి, నిజామాబాద్, చంచల్గూడ, సంగారెడ్డిలో జైళ్లలో ప్రత్యేక చికిత్సా సేవలు ప్రారంభించామని చెప్పారు. అలాగే పది జిల్లాల్లో ఎన్‌జీఓ లతో కలిసి పునరావాస కేంద్రాలు, త్వరలో పన్నెండు జిల్లా ఆసుపత్రుల్లో కొత్త చికిత్సా కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. డ్రగ్స్ ఒకరి జీవితాన్ని నాశనం చేస్తే ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుంది. కానీ మత్తును వదిలేస్తే కొత్త జీవితం మొదలవుతుందనీ మంత్రి అడ్లూరి చెప్పారు. మాదకద్రవ్య రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం%–%సమాజం%–%యువత కలిసి ముందుకు సాగాలి” అని మంత్రి పిలుపునిచ్చారు. గాంధీ మెడికల్ కాలేజీలో నిర్వహించిన డీ–అడిక్షన్ మాస్ ప్లెడ్జ్ పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదకద్రవ్యాల నిరోధక 2025 ప్రతిజ్ఞను వైద్య విద్యార్థులచేత చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ చైల్డ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి అనితా రామచంద్రన్, టీజీ ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, సీనియర్ సిటిజన్ ట్రాన్స్‌జెండర్ విభాగం డైరెక్టర్ శైలజ, హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్, గాంధీ హాస్పిటల్ సూపరిండెంటెంట్ డాక్టర్ వాణి, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, యాంటీ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సీతారాం, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

‘ పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్’లో

# రోల్ మోడల్‌గా తెలంగాణ

- ఏటా 10 లక్షల మంది యువతకు ‘ఏఐ’పై శిక్షణ
- మా దృష్టిలో టెక్నాలజీ అంటే ఒక సమానత్వ సాధనం
- ‘డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్’లో ఇతర రాష్ట్రాలకు బెంచ్ మార్క్
- ‘మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్’ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ‘పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్’లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏటా 10 లక్షల మంది తెలంగాణ యువతను ‘ఏఐ’ నిపుణులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ‘మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్’ను మంగళవారం బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణాలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ‘గవర్నెన్స్’ అంటే కేవలం నాలుగు గోడల మధ్య పాలించడం కాదన్నారు. రాచరిక పోకడలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపసహ్యం చేసేలా వ్యవహరించిందన్నారు. ప్రజలను పాలనలో భాగస్వామ్యం చేస్తూ... టెక్నాలజీ సాయంతో పౌర సేవలను వారి ముంగిటకే చేరుస్తూ ‘గుడ్ గవర్నెన్స్’వైపు అడుగులు వేస్తున్నామన్నారు. మా ప్రభుత్వం టెక్నాలజీని కేవలం సాఫ్ట్ వేర్ గా మాత్రమే చూడటం లేదని, ఒక సమానత్వ సాధనంగా చూస్తున్నామన్నారు. టెక్నాలజీ ఫలాలను రాష్ట్రంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న చివరి వ్యక్తి వరకూ చేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ ఛేంజ్, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, తెలంగాణ ఇన్నోవేషన్ హబ్ తో ‘డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్’లో తెలంగాణ ఒక బెంచ్ మార్కెట్ ను సెట్ చేస్తోందన్నారు. తాజాగా ఇతర రాష్ట్రాలు తెలంగాణను అనుసరించేలా మీ సేవ ద్వారా అందించే 580కు పైగా 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన పౌర సేవలను ఫింగర్ టిప్స్ పై వాట్సాప్ లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జెన్ ఏఐ, మొబైల్ ఫస్ట్ అప్రోచ్ ద్వారా పౌర సేవల డెలివరీ ముఖ చిత్రాన్ని మార్చిన ఘనత ‘తెలంగాణ’కే దక్కిందన్నారు. త్వరలోనే తెలుగు, ఉర్దూలోనూ ఈ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ విభాగాలకు ఈ వాట్సాప్ సేవలను విస్తరిస్తామన్నారు. టైప్ చేయాల్సిన అవసరం లేకుండా వాయిస్ కమాండ్ తోనే అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, మీ సేవ కమిషనర్ రవి కిరణ్, మెటా ప్రతినిధి నటాషా తదితరులు పాల్గొన్నారు.

6వ జాతీయ

# జల అవార్డుల ప్రదానం

- తెలంగాణకు అవార్డుల పంట
- జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ టాప్
- పురస్కారాలు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలకు వరుసగా 3 ర్యాంకులు
- అవార్డులు అందుకున్న జిల్లాల కలెక్టర్లు





తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం టాప్‌లో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు–2024లో.. తెలంగాణ జాతీయ స్థాయిలో తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ మొత్తం 5,20,362 పనులు పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇవాళ (నవంబర్–18న) పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో దాని కింద కోటి రూపాయలు, మూడో కేటగిరీ కింద రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ–1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ–2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి. కేటగిరీ–3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీష్‌కు కూడా అవార్డు దక్కింది.

**అవార్డులు అందుకున్న వారు వీరే**

పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ కమీషనర్ డా.శ్రీజన , హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్ ఎండీ కే.అశోక్ కుమార్ రెడ్డి,
మహబూబ్ నగర్ కలెక్టర్ బి.విజయేందిర బోయి , ఆదిలాబాద్ కలెక్టర్, రాజర్షి షా, నల్గొండ అడిషనల్ కలెక్టర్ జే.శ్రీనివాస్, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, నిర్మల్ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ , జనగామ కలెక్టర్ జితేష్ వీ పాటిల్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్.



“ఒక పాఠకుడు చనిపోయే ముందు వెయ్యి జీవితాలను జీవిస్తాడు” అని జోజెన్ అన్నాడు. ఎప్పుడూ చదవని వ్యక్తి ఒకే ఒక్క జీవితాన్నే జీవిస్తాడు.”
- జార్జ్ ఆర్.ఆర్. మార్టిన్



“నిజమైన ప్రేమకు ఎప్పుడూ సమయం లేదా స్థలం ఉండదు. అది అనుకోకుండా, హృదయ స్పందనలో, ఒకే ఒక్క మెరుస్తున్న, కొట్టుకునే క్షణంలో జరుగుతుంది.”
- సారా డెస్సెన్



“మీరు అందరూ చదువుతున్న పుస్తకాలను మాత్రమే చదివితే, అందరూ ఏమి ఆలోచిస్తున్నారో మాత్రమే మీరు ఆలోచించగలరు.”
- హరుకి మురకామి






# మా ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు ఇవ్వాలి

- మా పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు.. సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతోనే
- గుజరాత్‌కు మోడీ ఇచ్చిన సహకారాన్నే మేము కోరుతున్నాం
- నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని.. తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకంగా మారుతుందని చెప్పారు.

హైదరాబాద్‌లోని హొటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో సీఎం మాట్లాడారు. “హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు కొత్త నగరాన్ని నిర్మించాలని భావిస్తున్నాం. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించాం. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుంది. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని భావిస్తున్నాం. జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయి. కేంద్రం సహకరించకుంటే రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుంది. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలి. దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధాని మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించుకున్నట్లే మేం తెలంగాణ మోడల్ తీసుకొచ్చాం. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్లే మేం మూసీ పునరుజ్జీవం చేస్తున్నాం. గుజరాత్‌కు మోదీ ఇచ్చిన సహకారాన్నే మేం తెలంగాణకు కోరుతున్నాం. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత దేశం అని, వికసిత్ భారత్ 2047 అనుగుణంగా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రధాని మోదీ పనిచేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్ర మంత్రి ఖట్టర్ ని కోరుతున్నానని తెలిపారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన అనుమతులు వేగంగా జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్, గోదావరి జలాల తరలింపు, మూసీ ప్రక్షాళనతో పాటు వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం ఉండాలని విన్నవించారు. రాబోయే ఏడాదిలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ నగరంలో తీసుకురావాలని ప్రణాళికలు వేస్తున్నామన్నారు. డిసెంబర్ 9 న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేయబోతున్నామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. దేశ ఎకానమీలో 10 శాతం ఎకానమీని తెలంగాణ నుంచి అందించాలని భావిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ నగర అభివృద్ధితోపాటు మేం భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో డ్రై పోర్టు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నామని, మా పోటీ ఇతర రాష్ట్రాల నగరాలతో కాదు.. మా పోటీ సింగపూర్, టోక్యో, న్యూయార్క్ నగరాలతో నే అని ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఏపీ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభాయ్ మోహన్‌లాల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు ఎంఓయూ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఈ మేరకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (సీఓఎల్ ) తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందనున్న అంబేద్కర్ వర్సిటీ బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి ఐడీఈఏ అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్న అంబేద్కర్ వర్సిటీ తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఓఎల్ అధ్యక్షుడు పీటర్ స్కాట్ కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు పీటర్ స్కాట్ , ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వైస్ చాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# జిన్నింగ్ మిల్లర్లతో మంత్రి తుమ్మల చర్చలు సఫలం

- నేటి నుండి యదావిధిగా పత్తి కొనుగోళ్లు
- త్వరలోనే అన్ని జిల్లాలలో జిన్నింగ్ మిల్లులు ప్రారంభం
- రైతులు ప్రతిపక్ష నేతల ఉచ్చులో పడవద్దు
- ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తాం
- జిన్నింగ్ మిల్లర్లకు తుమ్మల హామీ
- సోయాబీన్ కొనుగోలు పరిమితి కూడా ఎకరానికి 7.62 క్వింటాళ్ల నుండి 10 క్వింటాళ్లకు పెంపు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు మంగళవారం నాడు మంత్రి తుమ్మల సమక్షంలో సచివాలయంలో సీసీఐ సిఎండి లలిత్ కుమార్ గుప్తా, జిన్నింగ్ మిల్లర్ల అసోషియేషన్ నాయకులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమై వారి సమస్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో జిన్నింగ్ మిల్లర్లు తమ సమస్యలను మంత్రి కి వివరించగా, మంత్రి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశాన్నిఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. రైతుల సమస్యలను రెట్టింపు చేసేలా జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు సమ్మెకు దిగడం సమంజసం కాదని అన్నారు. జిన్నింగ్ మిల్లుల సమస్యలపై సమ్మెలాంటి విధానంతో కాకుండా, సామరస్యంగా కేంద్రంతో పోరాడుదామని, అందుకోసం ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై ఒక నివేదిక తయారుచేసి కేంద్ర జౌళిశాఖ అధికారులకు పంపాల్సిందిగా వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్ గారిని మంత్రిగారు ఆదేశించారు. జిన్నింగ్ మిల్లుల సమస్యలను పరిష్కరించేందకు ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రయత్నాలు చేస్తుందని, రేపటి నుండి పత్తి కొనుగోళ్ళు యధాతథంగా ప్రారంభించాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలను మంత్రి కోరారు. తక్షణమే అన్ని జిల్లాలలో నోటిఫై చేసిన అన్ని జిన్నింగ్ మిల్లులను ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా రైతుల సంక్షేమం కోసం కేంద్రం ప్రభుత్వం కొనకపోయినా మా ప్రభుత్వం ఇప్పటికే మొక్కజొన్న కొనుగోళ్ల పరిమితిని 18 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచి కొనుగోళ్లు చేస్తున్నది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాఫెడ్ సేకరించే 25శాతం సోయా చిక్కుడు పరిమితిని కూడా ఎకరానికి 6.72 క్వింటాళ్ల నుండి 10 క్వింటాళ్లకు పెంచి సేకరించాల్సిందిగా మార్క్ ఫెడ్ అధికారులను మంత్రి ఆదేశించారు. కౌలు రైతులకు ఇబ్బందులు కలగకుండా నాఫెడ్ తీసుకొచ్చిన ఆధార్ అథెంటికేషన్ తో పాటు మొబైల్ ఒటిపి తో కూడా కొనుగోళ్లు జరపాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రైతులు ఇబ్బందులు : మంత్రి తుమ్మల

కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తుమ్మల ఆరోపించారు. సీజన్ ఆరంభంలో పత్తి కొనుగోళ్లలో రైతుల సౌలభ్యం కోసం, వారు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కపాస్ కిసాన్ అనే యాప్‌ను తీసుకొచ్చింది కాని దాని ద్వారా రైతుల సేవలకు సౌలభ్యం కలగకపోగా, రైతులకు మరిన్ని ఇబ్బందులు తలెత్తాయి. రైతుల నమోదు ప్రక్రియలో, మొబైల్ ఓటిపిలో సమస్యలతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఇక ఎలాగోలా యాప్ నమోదు చేసుకున్న రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే, అక్కడ కూడా కేంద్రం మరో నిబంధన పెట్టిందని తుమ్మల విమర్శించారు. సీజన్ మొదట్లో ఎకరానికి 12 క్వింటాళ్ల లెక్కన కొనుగోలు చేసి, ఒక్కసారిగా ఆ పరిమితిని 7 కు తగ్గించి, ఎకరానికి 7 క్వింటాళ్ల లెక్కన కొనుగోలు చేస్తామనడంతో, రైతులు తమ మిగిలిన పంటను ఎక్కడా అమ్ముకోవాలో తేల్చుకోలేని పరిస్థితిని ఏర్పాటు చేసిందన్నారు. ఇక తేమశాతం అనే మరో కఠిన నిబంధన పెట్టి, రైతులకు ఊపిరిసలపకుండా చేసింది. అప్పటికే రాష్ట్రంలో అకాల వర్షాలు, మొంథా తుపాను వంటి సహజ విపత్తులు వచ్చి, రైతులు తీవ్రంగా నష్టపోయినప్పటికి, అవన్ని పట్టని కేంద్ర ప్రభుత్వం 8నుండి12 శాతం ఉన్న పత్తిని మాత్రమే కొంటామని చెప్పి, రైతుల గోస పుచ్చుకుందని తెలిపారు. జిన్నింగ్ మిల్లుల విషయంలో కూడా కేంద్రమే నిర్ణయం తీసుకుంటామని చెప్పి, జిన్నింగ్ మిల్లులను తామే కేటాయిస్తామని, కేటాయించిన జిన్నింగ్ మిల్లులను ఎల్1 నుండి ఎల్ 12 లుగా విభజించి, జిన్నింగ్ మిల్లర్లను కూడా ఇబ్బందులకు గురిచేసింది. కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించిన జిన్నింగ్ మిల్లుర్లు, పత్తి కొనుగోళ్లు నిలిపేస్తామనే నిర్ణయానికి వచ్చారు. వీటన్నింటికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనాలోచిన నిర్ణయాలే కారణం అని మంత్రి తుమ్మల అన్నారు. జిన్నింగ్ మిల్లర్లకు కేంద్ర తీసుకునే నిర్ణయాలపై అసంతృప్తి ఉంటే, వారు కేంద్రంతో పోరాడాలని కాని రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించకూడదని మంత్రిగారు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి పత్తి కొనుగోళ్లలో ఎలాంటి సంబంధం లేకున్నా, రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో జిన్నింగ్ మిల్లుర్ల సమస్యలపై మాట్లాడటం జరిగిందని అన్నారు.

తమ ఉనికిని చాటుకోవాలనే ఉద్దేశంతోనే బిఆర్ఎస్ నాయకులు, లేని గొప్పలు చెప్పుకుంటూ రైతులను, తెలంగాణ ప్రజానికాన్ని మోసం చేయాలని చూస్తున్నారని



మంత్రి ఘాటుగా విమర్శించారు. ఇన్ని రోజులు తెలంగాణ రైతులు పడుతున్న కష్టాలు కానరాని బిఆర్ఎస్ నాయకులకు, తీరా మా ప్రభుత్వం చొరవ చూపి జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో మాట్లాడి వారిని ఒప్పిస్తే, అదేదో తాము ప్రశ్నిస్తేనే చేసినట్టు గొప్పలు చెప్పుకుంటు తిరుగుతున్నారని అన్నారు. పత్తి రైతుల కోసం మా ప్రజా ప్రభుత్వం తీసుకున్న చొరవ ఎలాంటిదో తెలంగాణ రైతాంగానికి తెలుసు గాని, బిఆర్ఎస్ నాయకులు మాత్రం కళ్లు ఉన్న కబోదిలాగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. పత్తి కొనుగోళ్లలో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేకున్నా, తెలంగాణ రైతులు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశ్యంతో, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తూనే ఉన్నామని, కేంద్ర మంత్రులను, అధికారులకు పదేపదే విజప్తులు చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. తేమ శాతం, పత్తి కొనుగోళ్లలో పరిమితులు విధించడంపై మా ఎంపీలు కేంద్ర మంత్రులను కలవడంతో పాటు మా అధికారులు నిరంతరం కేంద్ర అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు.

ఇక జిన్నింగ్ మిల్లులు సమ్మె అని చెప్పడంతోనే కేంద్ర జౌళిశాఖ మంత్రికి లేఖలు రాయడంతో పాటు, వారి అధికారులతో మాట్లాడటం జరిగిందని, ఇదే విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారితో కూడా చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. తీరా ఇప్పుడు సమస్యలు ఒక కొలిక్కి వచ్చే సమయంలో బిఆర్ఎస్ నాయకులు వచ్చి, ఇదంతా మేము ప్రశ్నిస్తేనే అయిందనడం, ‘వాన వచ్చాక మేఘాలను లెక్కేసినట్టు’గా ఉందన్నారు. రైతుల విషయంలో మాకు మూడోవ్యక్తి జోక్యం అవసరం లేదని, రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలిపారు.

## ఆహ్లాదంగా కొప్పుల వెలమల కార్తీక వనభోజనాలు



హైదరాబాద్: కార్తీకమాసం సందర్భంగా హైదరాబాదులో కొప్పుల వెలమ. సంక్షేమ .సంఘం ఏర్పాటు. చేసిన వన భోజన కార్యక్రమం ఆద్యంతం ఉల్లాస భరితంగా జరిగింది. హైదరాబాద్ నగర శివారులో జరిగిన ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ ముఖ్య అతిథిగా వచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన గౌరవ ముఖ్యమంత్రి .నారా చంద్రబాబు నాయుడుగారికి మరియు యువకిశోరం నారా లోకేశ్. బాబు లు మన కొప్పుల వెలమలకి.ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని పలు సందర్భాలను వివరించారు. ఈ సందర్భంగా సంఘం తరపున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు.




అయితే కొప్పులవెలమల ను. తెలంగాణ.. ప్రభుత్వం బిసీ. ల జాబితా నుంచి .తొలగించి.ఓసీలు. గా. మార్చేసి, రాజకీయ, విద్య, వివిధ విభాగాలలో పరిగణిస్తూ వస్తుండటం బాధాకరం.అని. అన్నారు. ఈవిషయాన్ని సరి చేయించుకోవాల్సిన బాధ్యత మనందరి మీదా ఉందని, అన్నారాయన. తన వరకు ఈ విషయంపై అన్ని వివరాలను. గౌరవ. ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు.గారి. దృష్టికి.తీసుకొని. వెళతానని, సమస్య పరిష్కార దిశగా అడుగులు వేస్తానని అన్నారు. ఈ కార్తీక వనభోజన కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బాబురావు, సూర్య పత్రికాధినేత. నూకరాపు.సూర్య ప్రకాశరావు లతో పాటు సంఘ కార్యవర్గ సభ్యులు, పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, యువతులు ఉత్సాహంగా.పాల్గొన్నారు. ఈ వేడుకలో చిన్నారుల ఆటపాటలు, పెద్దలు స్ఫూర్తి కలిగించే ప్రసంగాలు, చలోక్తులతో హాస్యరస విందులతో ఆహ్లాద భరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు నిర్వాహకులు.



# కోటి మంది మహిళలకు కోటి చీరలు

- అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీర
- రేపు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పంపిణీ ప్రారంభం
- ఇందిరమ్మ చీరలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కోటి మంది మహిళలకు కోటి చీరలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిరమ్మ చీరలకు సంబంధించి మంగళవారం మంత్రి సీతక్కతో కలిసి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరను అందించాలని అధికారులకు సూచించారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించనున్నారు. చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారు. ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉత్పత్తికి అనుగుణంగా రెండు దశలుగా చీరల పంపిణీ చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. తొలి దశలో గ్రామీణ ప్రాంతాల్లో చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇందిరా గాంధీ జయంతి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. రెండవ దశలో పట్టణ ప్రాంతాల్లో మార్చి 1నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చీరల నాణ్యత విషయంలో రాజీపడొద్దని, మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సాంకేతికను వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా జరిగేలా చూడాలని, పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ చీరల పంపిణీని లాంఛనంగా ప్రారంభిస్తారు. అనంతరం సెక్రటేరియట్ నుంచి గ్రామీణ ప్రాంత మహిళలతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడుతారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందుబాటులో ఉన్న కలెక్టరేట్ల నుంచి వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొనాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ హ్యాండ్లూమ్స్ శైలజా రామయ్యర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, సెర్ప్ సీఈవో డి.దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిస్తా హౌస్ యజమాని ఇంట్లో ముగిసిన ఐటీ సోదాలు

### ఏకకాలంలో 15 చోట్ల సోదాలు చేసిన ఐటీ అధికారులు

హైదరాబాద్ : హైదరాబాద్లో ఉదయం ప్రారంభమైన ఆదాయపన్నుశాఖ అధికారుల సోదాలు ముగిశాయి. ఏకకాలంలో 15 చోట్ల ఐటీ అధికారులు సోదాలు చేశారు. ప్రముఖ హొటళ్లు పిస్తా హౌస్, షా గౌస్, మెహిఫిల్ ఛైర్మన్లు, డైరెక్టర్ల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఏటా వందల కోట్ల వ్యాపారం చేస్తున్న నేపథ్యంలో పన్ను ఎగవేత ఆరోపణలతో ఐటీ అధికారులు ముమ్మరంగా సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సోదాల్లో పిస్తా హౌస్ యజమాని మాజీద్ ఇంటి వద్ద హార్డ్‌డిస్క్‌లు, పలు దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కార్మికుల గదుల్లోనూ ఉంచిన పలు హార్డ్‌డిస్క్‌లు, దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్తో పాటు ఇతర నగరాల్లోనూ ఈ రెండు హొటళ్లు నడుస్తున్నాయి. దుబాయ్లోనూ పిస్తా హౌస్, షా గౌస్, మెహిఫిల్ హొటళ్ల బ్రాంచ్లను నిర్వహిస్తున్నారు.

హైదరాబాద్లో ఐటీ సోదాలు : శాలిబండలోని పిస్తా హౌస్ ప్రధాన బ్రాంచ్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజేంద్రనగర్ గోల్డెన్ హైట్స్ కాలనీలో నివాసం ఉంటున్న పిస్తా హౌస్ యజమాని మాజిద్ ఇంట్లోనూ ముమ్మర తనిఖీలు చేశారు. భారీ స్థాయిలో పన్ను ఎగవేత ఆరోపణలు వచ్చిన సందర్భంగా ఐటీ అధికారులు ఈ సోదాలు చేపట్టారు. పెద్ద కోట్ల రూపాయల విలువైన అమ్మకాలు, కొనుగోళ్ల వివరాలు గోప్యంగా ఉంచినట్లు అనుమానిస్తున్నారు. అందుకే ఈ 3 గ్రూపులకు చెందిన కార్యాలయాలు, వారికి సంబంధించిన నివాసాలు, ఇతర సంబంధిత ప్రదేశాల్లో ఏకకాలంలో దాడులు చేశారు.

విదేశాల్లోనూ ఈ హొటళ్ల బ్రాంచీలు : ఈ మూడు బ్రాండ్లకు చెందిన పలు యూనిట్లు, శాఖలు, అకౌంటింగ్ సెక్షన్లు, గిడ్డంగులు, నిర్వాహకులకు చెందిన ఇళ్లు వంటి చోట్ల ఒకేసారి సోదాలు చేపట్టారు. మెహిఫిల్ రెస్టారెంట్కి హైదరాబాద్ నగరంలో 15 బ్రాంచీలు ఉండగా అదనంగా యూఏఈలో కూడా శాఖలు ఉన్నాయి. పిస్తా హౌస్కి విదేశాల్లో కలిపి మొత్తం 44 స్టోర్లు ఉన్నాయి. గచ్చిబౌలి, ఓల్డ్ సిటీ తదితర ప్రాంతాల్లో అనేక చోట్ల షాగౌజ్కు స్టోర్లు ఉన్నాయి.



# ఇది మోడీ సర్కార్.. అక్కడున్నది అమిత్ షా

- మావోల విషయంలో అమిత్ షాది నో కాంప్రమైజ్ పాలసీ
- వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతారు
- మావోయిస్టులారా.... అర్బన్ నక్సల్స్ మాటలు నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు
- మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సల్స్ కారకులు
- నక్సల్స్‌కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులు
- వేములవాడ ఏరియా ఆసుపత్రికి రూ.1.5 కోట్ల విలువైన వైద్య పరికరాల అందజేత

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అర్బన్ నక్సల్స్ మాయలో పడి మావోయిస్టులు మోసపోయి ప్రాణాలు కోల్పోవద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. కేంద్రంలో నరేంద్రమోదీ ఆధ్వర్యంలో అమిత్ షా కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. ఇచ్చిన మాట మేరకు వచ్చే మార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతారని అన్నారు. “అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో కుటుంబ సభ్యులతో కలిసి జల్సా చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు కూడగట్టుకుని కార్లలో తిరుగుతున్నారు. వాళ్ల మాటలు నమ్మిన అమాయకులు తుపాకీ పట్టుకుని అడవుల్లో తిరుగుతూ తిండీ తిప్పలేక ప్రాణాలు కోల్పోతున్నారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి. చేసేదొకటి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. మంచి ఆలోచనలతో సమాజంలోకి రండి. ప్రజలకు సేవ చేయండి.”అని పిలుపునిచ్చారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవడానికి మరో 4 నెలల సమయం మాత్రమే ఉందని, 2026 మార్చినాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. మంగళ వారం వారం సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆసుపత్రికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ నేషనల్ మినరల్ డెవలెప్ మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) సహకారంతో సీఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన రూ.1.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తోపాటు వైద్యశాఖ అధికారులతో కలిసి ఆ పరికరాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరిశీలించారు. ఆసుపత్రి అంతా కలియ తిరిగి రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, అధికారులతో కొద్దిసేపు సమావేశమై ఆసుపత్రి అభివృద్ధి, పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలూ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని బండి సంజయ్ భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే యువ డాక్టర్లకు నా సూచన ఒక్కటే. డాక్టర్ల రిక్రూట్ మెంట్ కోసం కలెక్టర్ 89 వైద్య పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. యువ డాక్టర్లంతా దరఖాస్తు చేసుకుని ఉద్యోగాలు పొందాలని కోరుతున్నా. కరీంనగర్ నుండి వేములవాడ ఎంతో దూరం కూడా లేదు. ఉద్యోగాల్లో చేరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు సేవ చేయాలని కోరుతున్నా. మీ చదువుకు సార్థకత, మీ తల్లిదండ్రుల రుణం తీరాలంటే పేదలకు సేవ చేయాలని కోరుతున్నా. కరీంనగర్ సహా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పేదలను ఆదుకుంటాం. తుపాకీ ద్వారా రాజ్యాధికారం సాధ్యం కాదు. తుపాకీ పట్టుకుని అమాయకులైన దళిత, గిరిజనులను చంపారు. పోలీసులను చంపారు. మా ప్రతాప రామక్రిష్ణను కూడా కాల్చి చంపేందుకు యత్నించారు. చావుదాకా వెళ్లొచ్చారు. జాతీయ జెండా ఎగరేయొద్దని నక్సలైట్లు బీజేపీ నేతలను ఎంతోమందిని కాల్చి చంపారు. జాతీయ జెండా ఎగరేసేటోడు భారతీయుడా? నల్లజెండా ఎగరేసేటోడు భారతీయుడా? నక్సలైట్లది ఏ సిద్ధాంతం? తుపాకీ ద్వారా మీరు సాధించిందేమిటి? మీరు సాధించిందల్లా అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. మీరూ బలైపోయారు? మావోయిస్టులారా.... 4 నెలలు మాత్రమే మీకు సమయం ఉంది. 2026 మార్చిలోపు మావోయిస్టులను అంతం చేయడమే మా లక్ష్యం. అమిత్ షా మాట ఇస్తే నిలబెట్టుకునే నాయకుడు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య సాధించిందేమిటి? అర్బన్ నక్సల్స్ మాయలో పడి మీ ప్రాణాలు తీసుకోవద్దు. అర్బన్ నక్సల్స్ ఏసీల్లో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పైరవీలు చేస్తూ ఆస్తులు సంపాదించుకుంటూ కార్లలో తిరుగుతున్నారు. మీరు మాత్రం అడవుల్లో తిండి తిప్పలు లేకుండా తుపాకీ పట్టుకుని తిరుగుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. అర్బన్ నక్సల్స్ చెప్పేదొకటి. చేసేదొకటి. వారి మాటలు నమ్మి మోసపోవద్దు. మంచి ఆలోచనలతో సమాజంలోకి రండి. ప్రజలకు సేవ చేయండి. తుపాకీ పట్టుకుని చర్చలు జరుపుతామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదు. తుపాకీ వీడాల్సిందే. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. తుపాకీ వీడి జనంలోకి వచ్చే వారికి కేంద్రం పూర్తిగా సహకరిస్తోంది. బుల్లెట్ ను నమ్ముకుంటే ప్రాణాలు తీసుకోవడం మినహా మీరు సాధించేదేమీ లేదు. బ్యాలెట్ ను నమ్ముకుంటే అధికారంలోకి రాగలమనే విషయాన్ని గుర్తుంచుకోండని గుర్తు చేశారు.


గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC

EE-Div16/EE/Divn.16/(SBZ) GHMC, ‘ఇ’ ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.31/CIR-16/Engg-Div-16/SBZ/GHMC/2024 తేదీ: 18-11-2025

**పని పేరు:** అంబర్‌పేట్ సర్కిల్-16, సికింద్రాబాద్ జోన GHMC నందు మెయింటెనెన్స్ (రోడ్ మెయింటెనెన్స్ పనులు. **మొత్తం అంచనా వ్యయం: రూ. 67.75 లక్షలు.** క్రమ సంఖ్య 1 నుండి 5 వరకు **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 19-11-2025 మ॥ 3.30 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 26-11-2025 మ॥ 3.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీమతి డి.ఆషాలత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ సర్కిల్-16, అంబర్‌పేట్, సికింద్రాబాద్ జోన్, GHMC, అబిడ్స్, సెల్: 9963550657/6309920591. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ, GHMC

DIPR.RO.No.10889-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-11-2025

## హసీనాకు అండగా భారత్!

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు అక్కడి ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించడం ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. గత సంవత్సరం ఢాకాలో జరిగిన విద్యార్థి నిరసనలను అణచివేయడంలో ఆమె పాత్ర ఉన్నందున, మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలు చేసారన్న ఆరోపణల మధ్య ఈ తీర్పు ఇవ్వబడింది. అధికార పీఠం నుండి దిగిపోయిన తర్వాత దేశం విడిచి భారత్కు చేరుకున్న హసీనా ఢిల్లీలోని ఒక రహస్య ప్రదేశంలో ఉన్నారు. ఈ తీర్పు వెలువడిన వెంటనే, ఆమెను తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ యొక్క విదేశాంగ శాఖ భారత్ను కోరింది. ఈ అభ్యర్థనపై భారత్ ఎలా స్పందిస్తుందనే ఉత్కంఠ నెలకొన్న వేళ, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన చాలా ముఖ్యమైనది. భారత విదేశాంగ శాఖ, మాజీ ప్రధాని షేక్ హసీనాకు సంబంధించి బంగ్లాదేశ్ న్యాయస్థానం ప్రకటించిన తీర్పును తాము గమనించామని తెలిపింది. అయినప్పటికీ, బంగ్లాదేశ్ చేసిన అప్పగింత అభ్యర్థనపై మాత్రం ప్రత్యక్షంగా స్పందించలేదు. ఒక సన్నిహిత పొరుగు దేశంగా, బంగ్లాదేశ్ ప్రజల యొక్క శాంతి, ప్రజాస్వామ్యం, సమగ్రత మరియు స్థిరత్వంతో కూడిన ఉత్తమ ప్రయోజనాలకు తాము కట్టుబడి ఉంటామని భారతదేశం స్పష్టం చేసింది. ఈ ముఖ్యమైన లక్ష్యాల సాధన కోసం, బంగ్లా దేశ్లోని సంబంధిత ప్రతి వర్గంతో కూడా భారత్ ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరిస్తుందని ఆ ప్రకటనలో వివరించింది. ఈ ప్రకటన ద్వారా, భారత్ అటు బంగ్లా దేశ్ యొక్క అంతర్గత న్యాయ ప్రక్రియను గౌరవిస్తూనే, ఇటు తన మిత్రురాలి అయిన హసీనాకు అండగా నిలబడుతున్నట్లు పరోక్షంగా తెలియజేసింది.

ట్రిబ్యునల్ ఇచ్చిన ఈ తీర్పు ప్రకారం, షేక్ హసీనా ప్రేరేపణ, హత్యకు ఆదేశం, మరియు దారుణాలను ఆపడంలో విఫలం కావడం వంటి మూడు ప్రధాన నేరాలకు దోషిగా తేలారు. అయితే, ఈ తీర్పు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనదిగా హసీనా అభివర్ణించారు. ఆమెకు మద్దతుగా ఉన్న అవామీ లీగ్ పార్టీ (ప్రస్తుత పాలనలో నిషేధించబడింది) ఈ తీర్పును నిరసిస్తూ రెండు రోజుల దేశవ్యాప్త బంద్కు పిలుపునిచ్చింది. సోషల్ మీడియాలో నిరసనకారులను పోలీసులు లాఠీలతో వెంటాడడం, పేలుళ్లశబ్దాలు వినిపించడంి దృశ్యాలు కనిపించాయి. ముఖ్యంగా, అవామీ లీగ్ మద్దతుదారులు విద్యార్థుల ఉద్యమాన్ని సమన్వయం చేసిన సంస్థ అయిన జాతీయ ఛాత్రా శక్తి మద్దతుదారులతో ఘర్షణలకు దిగడంతో దేశంలో మరింత అలజడి మొదలైంది. ఈ పరిణామాలు, బంగ్లాదేశ్లో ప్రస్తుత తాత్కాలిక పాలనకు మరియు గత ప్రభుత్వానికి మధ్య ఉన్న తీవ్రమైన రాజకీయ విభేదాలకు అద్దం పడుతున్నాయి. ఏదేమైనా, శాంతి మరియు స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తూ, భారతదేశం ఈ సంక్లిష్ట పరిస్థితిని దౌత్యపరంగా జాగ్రత్తగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తోంది.

ఈ తీర్పుపై షేక్ హసీనా, అది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనది అని బలంగా వాదించారు. బూటకపు ఆరోపణలు మరియు నిరాధారమైన వాదనలు అని ఆమె కొట్టిపారేయడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా, ఈ న్యాయస్థానం (ట్రిబ్యునల్) ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని మరియు ఎలాంటి చట్టబద్ధత లేని తాత్కాలిక ప్రభుత్వం చేత ఏర్పాటు చేయబడిందని ఆమె మరియు ఆమె మద్దతుదారులు ఆరోపించారు. ఒక మాజీ ప్రధానిపై ఇంత తీవ్రమైన చర్య తీసుకునేటప్పుడు పాటించాల్సిన నిష్పక్షపాత విచారణ ప్రక్రియలు సరిగా జరగలేదని, కోర్టులో తన వాదనలు వినిపించుకునే సరైన అవకాశం కూడా తనకు ఇవ్వలేదని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థుల నిరసనలను అణచివేయడానికి కాల్పులు జరపాలని తాను ఆదేశించాననే ఆరోపణలు పచ్చి అబద్ధాలు అని హసీనా పేర్కొన్నారు. అంతేకాకుండా, నిరసనల్లో మరణించిన వారి సంఖ్యను కూడా ఎక్కువ చేసి చెబుతున్నారని, ఇదంతా తన రాజకీయ జీవితాన్ని అంతం చేయడానికి జరుగుతున్న కుట్ర అని ఆమె అన్నారు. అందువల్ల, సరైన ఆధారాలు మరియు నిష్పక్షపాతంగా విచారించే నిజమైన న్యాయస్థానం ముందు మాత్రమే ఈ ఆరోపణలు నిలబడగలవు తప్ప, ఈ తీర్పు చెల్లదనే వాదన బలంగా ఉంది.

ఈ క్లిష్ట సమయంలో, భారతదేశం ఆమెకు అండగా నిలబడుతున్న తీరు అంతర్జాతీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా, భారత్ గడిచిన కాలంలో అనేక సందర్భాల్లో హసీనాకు నిజమైన ఆశ్రయాన్ని అందించింది. ఆమె అధికారాన్ని కోల్పోయిన తర్వాత, బంగ్లాదేశ్ నుండి భారత్కు చేరుకోగానే, ఢిల్లీలోని ఒక రహస్య సురక్షిత ప్రాంతంలో ఉండడానికి అవకాశం కల్పించింది. బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ ఆమెను అప్పగించాలని అధికారికంగా అభ్యర్థించినప్పటికీ, భారతదేశం ఇప్పటివరకు ఆ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించకుండా, ఆమెకు రక్షణ కల్పిస్తోంది. భారతదేశం షేక్ హసీనాకు మద్దతు ఇవ్వడానికి కేవలం వ్యక్తిగత స్నేహం మాత్రమే కాక, బలమైన వ్యూహాత్మక మరియు భద్రతాపరమైన కారణాలు ఉన్నాయి. హసీనా పాలనలోనే ఇరు దేశాల మధ్య సంబంధాలు మైత్రి బంధంగా బలపడ్డాయి. ముఖ్యంగా, ఉగ్రవాద నిరోధం మరియు ఈశాన్య రాష్ట్రాల భద్రత విషయంలో ఆమె భారత్కు పూర్తి సహకారం అందించారు. బంగ్లాదేశ్ భూభాగాన్ని భారత్కు వ్యతిరేకంగా పనిచేసే శక్తులు ఉపయోగించకుండా ఆమె నియంత్రించారు. ఈ సహకారం వల్ల సరిహద్దు ప్రాంతంలో శాంతి నెలకొంది. అందువల్ల, హసీనా లేని పాలన వస్తే, బంగ్లాదేశ్ మళ్లీ అస్థిరతలోకి జారిపోయి, ఉగ్రవాద శక్తులకు నిలయమయ్యే ప్రమాదం ఉందని భారత్ భయపడుతోంది. ప్రాంతీయ స్థిరత్వం మరియు భారతదేశ భద్రత కోసం, ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నమ్మకం ఉన్న షేక్ హసీనా నాయకత్వమే సరైనదని భారత్ విశ్వసిస్తుంది.

ప్రస్తుత పరిస్థితిలో కూడా భారతదేశం తన వైఖరిని స్పష్టంగా తెలియజేసింది. విదేశాంగ శాఖ ప్రకటనలో బంగ్లాదేశ్ ప్రజల శాంతి, ప్రజాస్వామ్యం మరియు స్థిరత్వానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పడం ద్వారా, రాజకీయ కక్ష సాధింపులకు తాము మద్దతు ఇవ్వబోమని పరోక్షంగా సూచించింది. ఇకముందు కూడా భారత్ ఈ తీర్పును రాజకీయ ప్రేరేపితమైనదిగా భావించి, షేక్ హసీనాను అప్పగించడానికి నిరాకరించే అవకాశం ఉంది. భారత్-బంగ్లాదేశ్ మధ్య ఉన్న అప్పగింత ఒప్పందంలో, నేరం రాజకీయపరమైనదిగా భావించినట్లయితే, ఆ వ్యక్తిని అప్పగించకుండా ఉండే వెసులుబాటు ఉంది. ఈ నిబంధనను ఉపయోగించుకుని, షేక్ హసీనాకు సురక్షిత ఆశ్రయం కల్పిస్తూనే, బంగ్లాదేశ్లో ప్రజాస్వామ్య వ్యవస్థల పునరుద్ధరణ మరియు సాధారణ స్థితి కోసం అంతర్జాతీయ వేదికలపై దౌత్యపరమైన ఒత్తిడి తీసుకురావడానికి భారత్ ప్రయత్నించే అవకాశం ఉంది. హసీనాకు రక్షణ కల్పించడం ద్వారా, పొరుగు దేశంలో తనకు మద్దతుగా నిలబడే ఒక నాయకురాలిని భవిష్యత్తు కోసం కాపాడుకుంటున్నామని భారత్ భావిస్తోంది.

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తూ ఒక న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కేవలం బంగ్లాదేశ్ అంతర్గత వ్యవహారం మాత్రమే కాదు, ఇది యావత్ దక్షిణాసియా ప్రాంత రాజకీయ స్థిరత్వాన్ని పరీక్షించే అంశంగా మారింది. ఈ తీర్పు చుట్టూ ఉన్న అశాంతి, రాజకీయ కక్ష సాధింపు ఆరోపణలు, మరియు నిష్పక్షపాత విచారణపై తలెత్తిన సందేహాలు ఈ తీర్పు యొక్క చట్టబద్ధతను తీవ్రంగా ప్రశ్నిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు ఆరోపణలు మరియు అస్థిరమైన తీర్పుల మధ్య, తన సొంత భద్రత మరియు ప్రాంతీయ భద్రత కోసం భారతదేశం తీసుకున్న నిర్ణయం అత్యంత కీలకం. తన మిత్రురాలికి ఆశ్రయం కల్పించడం ద్వారా, బంగ్లాదేశ్లో ఉగ్రవాద నిరోధం మరియు ప్రజాస్వామ్య విలువలకు అండగా నిలబడాలనే తన చిరకాల విధానానికి భారత్ బలంగా కట్టుబడి ఉంది. కాబట్టి, ఈ తీర్పు కేవలం ఒక కాగితపు తీర్పుగానే మిగిలిపోయే అవకాశం ఉంది. భారతదేశం ఈ సంక్లిష్ట పరిస్థితిని దౌత్యపరమైన వ్యూహంతో ఎదుర్కొంటూ, మానవత్వం మరియు మైత్రికి విలువనిస్తూ, భవిష్యత్తులో బంగ్లాదేశ్లో శాంతియుత ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొనడానికి కృషి చేయబోతోందని స్పష్టమవుతోంది.

# అవగాహన లేమితోనే సామాన్యులకు స్టాక్ కష్టాలు




- జేన్ స్ట్రీట్ ట్రేడింగ్ ఉదంతంతో బైటపడ్డ మోసాలు
- ముందుగా ప్రోగ్రామ్ చేసిన అల్గోరిథమిక్ ట్రేడింగ్ వ్యూహం
- ఈ వ్యూహాల ద్వారా మొత్తం ?43,289 కోట్ల లాభాలను సాధించిన జేన్ స్ట్రీట్
- వైఫల్యం నియంత్రణా వ్యవస్థలోని లోపాలు బహిర్గతం
- కఠిన నియంత్రణ చర్యలు సెబి తీసుకోవాల్సిన అవసరం


అశోక్ గుంటుక
9908144099


ఈ మధ్య కాలంలో ఉమ్మడి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో జరుగుతున్న అన్యాహ ఘటనలు ఉమ్మడి కుటుంబాలలో ఒక ఆందోళనను, అలజడులను రేకెత్తిస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు.ఎందుకంటే ఎక్కువ మంది కుటుంబ సభ్యులు వున్న ఉమ్మడి కుటుంబాలలో పొరపాటున నిరక్షరాస్యులు అయిన వృద్ధ తల్లిదండ్రులు వున్నారు అంటే ఆ ఇంటి కుటుంబసభ్యులు అందరూ కూడా ఎంతో అప్రమత్తం గా ఉండాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. లేకపోతే వృద్ధులైన తల్లిదండ్రులు నిరక్షరాస్యులు అయితే అదే ఒక గొప్ప బలహీనతగా భావించి ఉమ్మడి కుటుంబాలలో వున్న అన్నదమ్ములలో ఎవరైనా ఆస్తులను తమ వశం చేసుకోవాలనే దుర్బుద్ధి కలిగిన వారు ఎవరైనా వుంటే వారి నుంచి మిగతా కుటుంబసభ్యులకు తీవ్ర ప్రమాదం పొంచి వుంది.అది ఎలాగంటే నిరక్షరాస్యులు అయిన వృద్ధ తల్లిదండ్రులు ఎదోలా మభ్య పెట్టి, వారిని మాయ చేసి,వారిని పక్క దోవ పట్టించి మేము లోను తీసుకోవాలనే సాకు తోనే లేక మీకు పింఛను,రేషన్ కార్డు ఇస్తామనో వారి నుంచి ఆస్తుల రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకాలు తీసుకోని మరీ ఆస్తులను తమ వశం చేసుకొని మిగతా అన్నదమ్ములకు ద్రోహం చేసే కిరాతక,నయ వంచన,దుర్మార్గపు బుద్ధి గల, మానవత్వం మరచిన మృగాళ్ల లాంటి కొంతమంది వ్యక్తులు వున్న ఈ సమాజంలో ఉమ్మడి కుటుంబ సభ్యులు తమ ఆస్తుల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలి. అలాకాకుండా ఏ మాత్రం అశ్రద్ధ వహించిన తమ విలువైన ఆస్తులు కోల్పోవడమే కాదు, అందరూ అనుభవించాల్సిన ఆస్తులు కేవలం ఓకే ఒక్కరి పాలు మాత్రమే అయ్యే అపాయక పరిస్థితులు నేటి సమాజంలో పొంచి వున్నాయి అనే మాట సత్యదూరం కాదు. అంతేకాదు ' చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న ' చందనా జరిగిన నష్టం జరిగి పోయిన తరువాత అరచి గీ పెట్టిన కూడా పోయిన ఆస్తులు తిరిగిరావు.ఎందుకనో నిరక్షరాస్యులైన వృద్ధ తల్లిదండ్రులు తాము చేసినది తప్పు అని తెలుసుకొని అందరికి చెందాల్సిన ఆస్తులను ఒక్కరి పేరే తాము పొరపాటున రిజిస్ట్రేషన్ పత్రాలలో సంతకాలు చేసినాము అని పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చినప్పటికి అది ఒక సివిల్ కేసుగా పరిగణించి పోలీసు డిపార్ట్మెంట్ వారు ఈలాంటి కేసులను కోర్టుకు పంపుతున్నారు.

అయితే ఇరు పక్షాలు అంటే కక్షి, ప్రతి కక్షి దారులు కేసు వేసుకొని కోర్టుకు వెళితే అక్కడా వాదనల పేరుతో ఆ కేసులు సంవత్సరాలు సంవత్సరాలు వాయిదాలు పడుతూ తీరా దురదృష్టవశాత్తు చట్టంలోని లొసుగులను ఆధారంగా చేసుకొని ఒక వేళ తప్పు చేసిన వారి పక్షానే,ఆస్తులను కొల్లగొట్టిన వారి తరపున తీర్పు వెలువడితే అన్యాయంగా ఆస్తులు కోల్పోయిన వారి పరిస్థితి దయనీయంగా మారే ప్రమాదం పొంచి వుంది.కాబట్టి వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి కుటుంబసభ్యులు అందరూ కూడా తమకు చెందాల్సిన ఆస్తుల విషయంలో ఎలాంటి అశ్రద్ధకు తావు ఇవ్వకుండా ఎప్పటికప్పుడు ఎవరికివారు పంచుకొని రిజిస్ట్రేషన్ చేయించుకుంటే భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ఉమ్మడి కుటుంబ సభ్యులు అందరూ అత్యంత ప్రశాంతంగా, సుఖప్రదంగా జీవించగలుగుతారు అనే మాట లో ఏ మాత్రం అవాస్తవం లేదు.

ఏదిఏమైన ఉమ్మడి కుటుంబసభ్యులు తమ ఉమ్మడి ఆస్తుల విషయం లో మోసపోకుండా ఉండాలంటే మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో నిద్రాణావస్థలో జోగాడకుండా త్వరితగతిన మేల్కొని తమ ఆస్తుల పరిరక్షణకు నడుం బిగిస్తే అది ఎంతో ఆరోగ్యకరం,సురక్షితమైనది కూడా.

ఏమైనా సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన,కొత్త పుంతలు తొక్కిన నేటి రోజుల్లో కూడా,ఆస్తుల రక్షణకు ఒక ఆయుధంగా నిలుస్తున్న ఆధార్ కార్డు వ్యవస్థ ఎంతగానో అభివృద్ధి చెందిన ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ఇప్పటికి ఆస్తులు కాజేసే దుశ్చర్యలు అక్కడక్కడా,అడపాదడప జరుగుతుండటం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఓ సిగ్గుచేటైన వ్యవహారం,మాయను మచ్చను కలిగించే విషయం కూడా.కాబట్టి ఇలాంటి మోసాలకు వృద్ధ నిరక్షరాస్యులు అయిన తల్లిదండ్రులు బలవ్వకుండా ఉండాలంటే మాత్రం నేటి పోలీసు,న్యాయవ్యవస్థ వారు యుద్ధప్రాతిపదికన మరింతగా తీవ్ర కృషి చేయాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైన వుంది.లేకపోతే ' సొమ్ము ఒకడిది సోకు మరొకడిది' అన్న సామెత ప్రకారం చట్టం అంటే ఏ మాత్రం భయం లేకుండా చట్టం తమ చుట్టంగా భావించి నిరక్షరాస్యులైన తల్లిదండ్రులను దగా చేసి వారిని ప్రక్క దోవ పట్టించి వారిచేత అడ్డదారిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని అందరికి చెందాల్సిన ఉమ్మడి ఆస్తులు ఒక్కరే తమ పాలు, హస్తగతం చేసుకునే అత్యంత దురదృష్టకరమైన పరిస్థితులు ఈ సమాజంలో మరింతగా పొడచూపే ప్రమాదం పొంచి ఉంది.కాబట్టి తిన్నింటి వాసాలు లెక్కబెట్టే ఇలాంటి మోసగాళ్లపై పోలీసు,న్యాయ వ్యవస్థ వారు కొరడా గులిపించి వారి భరతం పడే చర్యలకు పూనుకుంటే,నడుం బిగిస్తే మాత్రం మరెవ్వరూ కూడా వక్ర మార్గంలో తమ సొంత వారి ఉమ్మడి ఆస్తులను కొల్లగొట్టే దుస్సాహసానికి వడిగట్టరు,పాల్పడరు అనే మాట అక్షర సత్యం.

# కాంగ్రెస్ ... నీ అడ్రస్ ఎక్కడా?

- బీహార్ ఫలితాలతో పార్టీ పరిస్థితి అయోమయం
- విజయమాదేనని ప్రచారం చేసినా ఫలితం దక్కని మహాఘట్ బంధన్
- కాంగ్రెస్ని మరింత దెబ్బతీసిన రాహుల్ ఓట్ చోరీ అతి ప్రచారం
- గెలిచే అవకాశం తక్కువ ఉన్న చోట్ల పోటీ చేయలేని పరిస్థితి
- బలమే లేని చోట్ల పోటీ చేసి తమని తామే దిగజార్చుకున్న వైనం




తేజస్విని
హైదరాబాద్


(నిన్నటి సంచిక తరువాయి)

**ప్రాంతీయ నాయకత్వ బలోపేతం**

కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తిరిగి బలోపేతం కావాలంటే, రాష్ట్రాల వారీగా బలమైన ప్రాంతీయ నాయకత్వం అత్యవసరం. కేవలం ఢిల్లీ కేంద్రంగా కాకుండా, ప్రతి రాష్ట్రంలోనూ డీకే శివకుమార్, సిద్ధరామయ్య వంటి చురుకైన మరియు ప్రజల్లో పట్టున్న నాయకులను ప్రోత్సహించాలి. ముఖ్యంగా, చిదంబరం, కార్తి చిదంబరం వంటి నేతల కుటుంబాల వారసత్వం ఉన్నప్పటికీ, స్థానిక పరిస్థితులను, సంస్కృతిని అర్థం చేసుకునే కొత్త నాయకత్వాన్ని కూడా సిద్ధం చేయాలి. ఈ ప్రాంతీయ నాయకులు నిర్భయంగా, స్వతంత్రంగా పనిచేయడానికి వీలుగా వారికి ఆర్థికపరమైన అధికారాలు మరియు నిర్ణయాధికారాల్లో మరింత స్వయంప్రతిపత్తి ఇవ్వాలి. రాష్ట్రాల్లో అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు మరియు నిధుల సమీకరణ వంటి కీలక అంశాలపై వారికి ఎక్కువ స్వేచ్ఛ ఉండాలి. అప్పుడే వారు రాష్ట్రస్థాయిలో ప్రతిపక్ష పార్టీలను, అధికార పార్టీని సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతారు. ఇలా చేయడం ద్వారా మాత్రమే క్షేత్ర స్థాయిలో పార్టీ పట్టు పెరుగుతుంది, కార్యకర్తలకు విశ్వాసం కలుగుతుంది, మరియు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఒక శక్తివంతమైన ప్రతిపక్షంగా లేదా ప్రత్యామ్నాయంగా ఎదగడానికి అవకాశం ఉంటుంది.

ప్రాంతీయ నాయకులను బలోపేతం చేయడంలో భాగంగా, పార్టీ హైకమాండ్ వారిపై విశ్వాసం ఉంచాలి. ఎన్నికల సమయంలో, ముఖ్యంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నప్పుడు, రాష్ట్ర నేతలకు తక్షణ నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని ఇవ్వడం చాలా కీలకం. ఈ నాయకులు ప్రజల సమస్యలపై రాజీ లేకుండా పోరాడటానికి, అధికార పార్టీ అన్యాయాలను ఎత్తి చూపడానికి నిర్భయంగా ఉండాలి. కేంద్ర నాయకత్వం తమ వెనుక బలంగా ఉందని, వారిని రక్షిస్తుందని వారికి భరోసా ఉన్నప్పుడు,ఈ ధైర్యం వారికి వస్తుంది. ప్రతీ రాష్ట్రంలోనూ ఇలాంటి శక్తివంతమైన నాయకులను తయారుచేయాలి, వారు తమ సొంత బలంతో ఎన్నికల్లో విజయం సాధించే సామర్థ్యం కలిగి ఉండాలి. అటువంటి నాయకులకు ఆర్థిక వనరులను సమకూర్చుకునే లేదా వాటిని పారదర్శకంగా ఉపయోగించే స్వేచ్ఛ ఉండాలి. స్థానిక సమస్యలపై పోరాటం చేయడంలో, ప్రజలకు దగ్గరవడంలో వారికి ఎలాంటి ఆటంకాలు ఉండకూడదు. అప్పుడే కాంగ్రెస్ కేవలం జాతీయ పార్టీగా కాకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ గట్టి పునాదులు ఉన్న, తిరుగులేని ప్రాంతీయ శక్తిగా కూడా మారుతుంది, తద్వారా దేశవ్యాప్తంగా బలమైన ప్రతిపక్షంగా ఎదిగే లక్ష్యాన్ని సాధిస్తుంది.

ప్రతి ఒక్కరినీ గౌరవించే, దేశంలోని వైవిధ్యాన్ని మెచ్చుకునే భావనను పెంచాలి. అలాగే, ఆర్థిక దేశభక్తి గురించి మాట్లాడాలి. కేవలం నినాదాలు కాకుండా, నిజంగా దేశంలో ఉత్పత్తి పెంచడం, పరిశ్రమలను బలోపేతం చేయడం ద్వారా దేశంపై ప్రేమను చూపించాలి. ఈ విధంగా, కాంగ్రెస్ తన సొంత బలాన్ని ఉపయోగించి, దేశభక్తి విషయంలో ఒక నూతన చర్చను మొదలు పెట్టవచ్చు.

10. పోలింగ్ కేంద్రాల స్థాయిలో బలం పెంచుకోవడం:

కాంగ్రెస్ పార్టీ యొక్క పెద్ద బలహీనత ఉన్నత స్థాయిలో కాదు, పోలింగ్ కేంద్రం (బూత్) స్థాయిలో ఉంది. ఇక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు సరిగా పనిచేయడం లేదు. ఈ సమస్యను సరిదిద్దడానికి పోలింగ్ కేంద్రాల బలోపేత అధికారులను నియమించాలి.ప్రతి మూడు నెలలకు ఒకసారి శిక్షణా శిబిరాలను నిర్వహించడం ద్వారా, పోలింగ్ కేంద్రాల స్థాయిలో పనిచేసే కార్యకర్తలకు ప్రణాళికలు, వ్యూహాలను వివరించాలి. స్థానిక వాట్సాప్ గ్రూపులను కేవలం చాటింగ్కు కాకుండా, వృత్తిపరంగా ప్రచారం కోసం ఉపయోగించాలి.

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాల నుంచి పోలింగ్ కేంద్రాల కెప్టెన్లను నియమించాలి. దీనివల్ల పార్టీ అన్ని వర్గాల ప్రజల్లోకి లోతుగా వెళ్లగలుగుతుంది. పోలింగ్ కేంద్రాల స్థాయిలో బలంగా ఉంటేనే, ఎన్నికల రోజున ఓట్లను పోల్ చేయడంలో విజయం సాధిస్తుంది.

వచ్చే 2026 రాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలంగా నిలబడాలంటే, ముందుగా సంస్థాపరంగా మరియు సిద్ధాంతాల పరంగా తయారవ్వాలి. ఈ ఎన్నికల్లో విజయం సాధించడానికి, ఢిల్లీపై ఆధారపడటం పూర్తిగా తగ్గించాలి. రాష్ట్ర నాయకులకు (పీసీసీలకు) ముఖ్య నిర్ణయాలు తీసుకునే పూర్తి అధికారం ఇవ్వాలి. ముఖ్యంగా, అభ్యర్థులను ఎంపిక చేసే విషయంలో పెద్ద మార్పులు రావాలి. సమాచార విశ్లేషణ ఆధారంగా, ప్రజల్లో నిజంగా బలం, గెలిచే సత్తా ఉన్న కొత్త వారికి మాత్రమే టిక్కెట్లు ఇవ్వాలి. కేవలం పాత నాయకుల ఒత్తిడికి లొంగి టిక్కెట్లు ఇవ్వకూడదు. తమ సిద్ధాంతాన్ని రాష్ట్రంలోని స్థానిక సమస్యలకు అనుగుణంగా మార్చాలి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల కష్టాలు వంటి అంశాలపై స్పష్టంగా, నిలకడగా మాట్లాడాలి. ఈ మార్పులు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి, పార్టీని ఎన్నికలకు సిద్ధం చేస్తాయి.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ వేగం మరియు విశ్వసనీయతపై దృష్టి పెట్టాలి. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో (ఉదాహరణకు, తెలంగాణ, కర్ణాటక) ఇచ్చిన హామీలను ప్రజలకు కనిపించే విధంగా పనులకు మార్చి, ఆ విజయాలను గట్టిగా ప్రచారం చేయాలి. మంచి పరిపాలన అనేది గొప్ప రాజకీయ ప్రకటన. రెండోది, సామాజిక మాధ్యమాలలో ఇతర పార్టీలతో పోటీ పడాలి. తప్పుడు వార్తలకు జవాబివ్వడానికి ఒక ఇరవై నాలుగు గంటల యుద్ధ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఆలస్యం చేయకుండా తక్షణమే ప్రజలకు చేరువవ్వాలి. అన్నిటికంటే ముఖ్యంగా, కాంగ్రెస్ యొక్క అతి పెద్ద బలహీనత అయిన పోలింగ్ కేంద్రాల స్థాయిలో బలాన్ని పెంచాలి. ప్రతి కేంద్రంలో బలమైన కార్యకర్తలను నియమించి, వారికి శిక్షణ ఇవ్వడం ద్వారా మాత్రమే ఎన్నికల రోజున ఓట్లను వేయించడంలో విజయం సాధించగలుగుతారు.

వచ్చే 2026 రాష్ట్ర ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి కేవలం సాధారణ ఎన్నికలు కాదు, ఇది తమ భవిష్యత్తును నిర్ణయించే ఒక ముఖ్యమైన పరీక్ష. ఈ పైన చెప్పిన విధంగా వేగంగా, పక్కా ప్రణాళికతో సంస్థాగత మార్పులు చేస్తూ, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి, పరిపాలనలో మంచి మార్పులను చూపగలిగితే, కాంగ్రెస్ పార్టీ మళ్లీ దేశ రాజకీయాల్లో బలమైన శక్తిగా నిలబడగలుగుతుంది. లేకపోతే, తన స్థానాన్ని పూర్తిగా కోల్పోయి, చిన్న పార్టీగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

# పురుష ఆధిపత్యం హద్దులు దాటుతోందా!

పురుషాధిక్య సమాజంలో మనం ఉన్నాం. పురుషుల నాయకత్వంలో స్త్రీలోకం వంటింటికుందేలుగానే ఇంటికి మాత్రమే పరిమితం అవుతున్నది. అన్ని రంగాల్లో పురుషులు మాత్రమే అత్యధిక సంఖ్యలో ముందంజలో ఉంటున్నారు. వార్డు మెంబర్ నుంచి దేశ ప్రధానులు, అధ్యక్షుల వరకు పురుషులే ఉంటున్నారు. ఉద్యోగాలు, ఉపాధుల్లో కూడాపురుషులదే సింహభాగం ఉంటున్నది. పురుషులే కుటుంబం నుంచి పౌర సమాజం వరకు అంతటా మగ మహారాజులే కనిపిస్తున్నారు. సమాజం ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, మహిళకు స్వేచ్ఛ ఇవ్వకపోవడం లాంటి కొన్ని సమస్యలకు ప్రధాన కారణం పురుష సమాజమే అవుతున్నపుడు వారి కోసం ఒక దినోత్సవం జరపడం సోచనీయమంటూ వాపోతున్న వారు కూడా ఉన్నారు. ఈవిచిత్ర పరిస్థితుల్లో పురుషులకంటూ ఒక దినోత్సవం కేటాయించడం కొంత ఆశ్చర్యకరంగా ఉన్నది. ప్రకృతిలో సగమైన, మన జన్మలకు కారణమైన మహిళాలోకం అసమానతల విషవలయంలో చిక్కి కొట్టుమిట్టాడుతున్న వేళ అంతర్జాతీయ పురుషుల దినం పాటించడం అసమంజసంగా ఉందని అభిప్రాయపడేవారు ఉన్నారు. ఏది ఏమయినా నవంబర్ 19న ప్రతి ఏట ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ పురుషుల దినోత్సవం లేదా ఇంటర్నేషనల్ మెన్ డే" పాటించడం 1999 నుంచి ఆనవాయితీగా మారింది.

**అంతర్జాత పురుషుల దినం-2025 థీమ్:** అంతర్జాతీయ పురుషుల దినం వేదికగా ప్రపంచ పురుష/బాలుర సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడం, సమాజాభివృద్ధిలో వారి పాత్రను కొని యాడడం, వారు కుటుంబ/సమాజ/వృత్తి



సంబంధ బాధ్యతలను భుజాన ఎత్తు కున్న ఎదుర్కొంటున్న కష్టనష్టాలను గుర్తు చేసుకోవడం, పలు రంగాల్లో రాణిం చిన పురుషులను అభినందించడం, పురుషుల ఆరోగ్య సమస్యలు, మానసిక రుగ్మతలు, అసమానతలను/వివక్షలను రూపుమాపడం, సానుకూల మేల్ రోల్ మాడల్సు సన్మానించడం, లింగ-ఆధార హింసలు లాంటి అంశాలను వివరించడం జరుగుతున్నది. ఒక తండ్రి, భర్త, ఉద్యోగి, అన్న, గురువు, మెంటర్, సైనికుడు, పైలెట్, వ్యాపారి, వినియోగదారుడు, శ్రామికుడు లాంటి అనేక పాత్రల్లో పురుష సమాజం నాయకత్వం వహించడం చూస్తున్నాం. అంతర్జాతీయ పురుష దినోత్సవం-2025 థీమ్గా "సెలబ్రేటింగ్ మెన్ అండ్ బాయ్స్" అనబడే అం శాన్ని తీసుకున్నారు.

**6-పిల్లర్స్-ఆఫ్ ఇంటర్నేషనల్ మెన్-డే:** అంతర్జాత పురుష దినం వేదికగా ఆరు ప్రధాన అంశాలను తీసుకొని చర్చించడం జరుగుతున్నది. పురుష ఆదర్శ మూర్తులను ప్రోత్సహించడం, సమాజాభివృద్ధిలో పురుషుల పాత్రను గుర్తించడం, పురుషుల ఆరోగ్యం/శ్రేయస్సుపై దృష్టి పెట్టడం, పురుషుల/బాలుర పట్ల వివక్ష లేదా అసమానతలను రూపుమాపడం, లింగ సమానత్వాన్ని సాధించడం, ప్రపంచం ఒక సురక్షిత ప్రదేశంగా మార్చడం అనబడే ఆరు మూల స్తంభాలను ఈ వేదికగా తీసుకోవడం జరుగుతోంది. ఈ రోజున పురుషులు, మగతనం, పురుషత్వం లాంటి అంశాల గూర్చి సానుకూల సంభాషణలు ప్రచారం చేయడంతో పాటు మనకు ఇష్టమైన నాన్న, భర్త లేదా సోదరుడికి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ పురుష దినం రోజున సామాజిక మాధ్యమాల్లో చమెన్నెల్త్, చజెండర్ఈ క్వాలిటీ, చమేల్రోల్మాడెల్స్, చమెంటల్హెల్త్ లాంటి హాష్ట్యాగ్లను వాడుతూ ప్రచారం నిర్వహించవచ్చు.

1999లో ట్రినిడాడ్కు చెందిన జెరోమ్ తీలుక్సింగ్ ప్రారంభించిన ఒక చిన్న కార్యక్రమం నేడు ప్రపంచ దేశాలు పాటించే స్థాయికి చేరడం హర్షదాయకం, అభినందనీయం. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో పురుషులు కుటుంబ పెద్దలుగా అనేక బాధ్యతను మోస్తూ, కష్టనష్టాలను భరిస్తూ, మానసికంగా కుంగిపోతూ, చివరకు ఆత్మహత్యలకు సహితం పూనుకోవడం చూస్తున్నాం. ఇలాంటి సంసార, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, వృత్తి, పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయడం లాంటి అనేక బాధ్యతను తన భుజాన వేసుకొని శ్రమిస్తున్న మగ మహారాజులను అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలియజేద్దాం.


-ఆచార్య బుర్ర మధుసూదన్రెడ్డి 9949700037


# బాబాల ఆశ్రమాలకు వెళ్లి, ప్రజలకు ఏ సంకేతాలు ఇస్తున్నారు

బాబాల ఆశ్రమాలన్నీ ఆధ్యాత్మికం పేరుతొ నేరకేంద్రాలుగాతయారైనాయి.

డేరాబాబా , ఆశారాంబాపు , రాం పాల్ బాబా , నిత్యానంద , కర్నూల్ బాలసాయిబాబా , కల్కి , పుట్టపర్తి సాయిబాబా , ఒక పెనుగొండ సాయి , చంద్రస్వామి , గణపతి సచ్చితానంద , స్వారూపానంద , చేవూరు దొంగస్వామి ఎవరువీళ్లంతా ?

ఒకరు భూఅక్రమణదారుడు .ఇంకొకడు అమ్మాయిలపిచ్చొడు. ఇంకోడు అబ్బాయిల పిచ్చొడు . ఇంకొకడు మాదకద్రవ్యాలు అమ్ముకుంటాడు. ఇంకోబాబా చూపులన్నీ మహిళాభక్తులమీదే ఉంటాయి. మరొకడు రేపులుచెయ్యటంలో పేరున్నోడు. ఇంకొకడు చెక్ బౌన్స్ కేసుల్లోఉన్నోడు. ఎందుకు పనికిరాని అవారాగాళ్ళు , చిన్నపుడు గోడలుదూకిన వాళ్లు , సినిమా హాల్స్ లో బ్లాక్ టికెట్లు అమ్ముకునేవాళ్ళు కాషాయగుడ్డలు వేసుకొని , మెడలొ రుద్రాక్షలు , ముఖాన విభూది పూసుకుని నాలుగు కంత్రీమాటలు , నాలుగంటే నాలుగు మ్యాజిక్కులు నేర్చుకుని రాష్ట్రపతులను సయితం బురిడీకొట్టించ గలిగినవాళ్లు ఈరోజు బాబాలగా వేశాలు వేస్తూసమాజాన్ని మూఢనమ్మకాలలొ ముంచివేస్తున్నారు.

రాజభవనాలను మరపించే ఆశ్రమాలు , ఇంపోర్టెడ్ కార్లూ , విలాసవసంతమైన జీవితాలూ ...వీరందరిని the drugs and maagic remedy act 1954" క్రింద అరెస్టు చెయ్యవలసినవాళ్ళే.ఒకస్వామి ABN రాధాకృష్ణతో లైవ్ లో మెము భూములను ఆక్రమించకపోతే మాకుభూములు ఎవడు ఇస్తాడు అని డైరెక్టుగా చెప్పాడు. ఒకడు జుట్టుపెంచు కుంటాడు .మరొకడు గడ్డం పెంచుకుంటాడు.తలిదండ్రులు పెట్టినపేర్లు ఎల్లయ్య , పుల్లయ్య ఉంటె , నిత్యానందగాను , ప్రేమానందగాను , కామానందగాను పేర్లు మార్చుకుంటారు. ఇలాంటిబాబాలమీద సామాన్యప్రజలకు నమ్మకంలేదు. వీళ్లను రాజకీయనాయకులే పెంచిపోషిస్తున్నారు .అందుకె జీవిత శిక్షపడిన డేరా బాబాకు 14 సార్లు పెరోల్ మీద బయటికి వచ్చాడు .ప్రభుత్వభూములు ఆక్రమించినాకూడా ఐఏఎస్ ల పుణ్యమా అని బాబాలుగా కొనసాగుతున్నారు . రాజకీయనాయకులకు బాబాలు ఒక ఆయుధంగా ఉపయోగపడతారు.ఎన్నికలల్లో వీరిభక్తుల ఓట్లకోసం వీరు ఎన్ని మోసాలుచేసినా , ఎన్నిఎకరాలు అటవీభూములు ఆక్రమించినా పట్టించుకోరు .ఆశ్రమాలలో ఎన్నిహత్యలు , అత్యాచారాలుజరిగినా కేసులుండవు.అందుకుదాహరణగా రేపు 23 తేదీ పుట్టపర్తి సాయిబాబా శతజయంతి అంటు ప్రభుత్వం జరుపటాన్నిచెప్పుకోవచ్చు .రాష్ట్రపతులూ , ప్రధానులూ , ఉపరాష్ట్రపతులు , గవర్నర్లూ , ముఖ్యమంత్రులూ గుంపుగుంపులుగా వస్తున్నారు.ప్రజలకు ఏమిసంకేతాలు ఇస్తున్నట్లు ?బాబాలు చేసిన తప్పుడుపనులకు వీరంతా మద్దతుపలికినట్లేకదా ?వీరంతా వారిసొంత డబ్బుతో , ఆయాఉద్యోగాలకు , పదవులకు రెండురోజులు సెలవుపెట్టుకొని , అనధికారికంగా వస్తే ఇబ్బందిలేదు.అధికారికంగావస్తేనే రాజ్యాంగములోని లౌకికవాదాన్ని మంటగలిపినట్లు.


-నార్నెవెంకట సుబ్బయ్య
92906 17819


# కీలు బొమ్మగా మారుతున్న కేంద్ర ఎన్నికల సంస్థ

భారత రాజ్యాంగంలో ఎన్నికల వ్యవస్థకి ఉండే స్వాతంత్ర ప్రాతిపత్తి గురించి ఆర్టికల్ 324 తెలుపుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం లేకుండా స్వాతంత్రంగా పనిచేసే అతికొద్ది సంస్థల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థ ప్రధానమైనది. ఎందుకంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకై ఓటర్లకు సంబంధించిన ఓటర్ లిస్ట్ ని తయారు చేసేది, వివిధ రాజకీయ పార్టీలకి గుర్తింపుని, రాజకీయ పార్టీలకి చిహ్నాలని కేటాయించేది కేంద్ర ఎన్నికల సంస్థ. కాబట్టి ఐదు సంవత్సరాలకి ఒకసారి నూతనంగా ఏర్పాటు అయ్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వ్యవస్థ పై పెత్తనం చూయించి వివిధ రాజకీయ పార్టీలకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి అనుకూలంగా వ్యవహరించేలా వేటికి కూడా హక్కు ఎన్నికల వ్యవస్థ పై ఉండదు. భారతదేశం అంటే స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ దేశంగా ఉండడానికి భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 324 ద్వారా అంబేడ్కర్ ఎన్నికల వ్యవస్థకు చాలా పటిష్టమైన భద్రతను ఇస్తూ, స్వాతంత్ర ప్రాతిపత్తిని కల్పించారు. అందుకే కేంద్ర, రాష్ట్రలల్లో ఎంతటి బలమైన ప్రజా బలం ఉన్న నాయకులు ఉన్నప్పటికిని ఎన్నికల వ్యవస్థని, వాటిని నడిపే అధికారులని ఆయా పార్టీలకి, ప్రభుత్వాలకి అనుకూలంగా వ్యవహరించడానికి సాధ్యం లేదు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాడానికి భారత రాజ్యాంగం రూపంలో ఎన్నికల వ్యవస్థకి అత్యున్నతమైన స్వేచ్ఛ స్వాతంత్రత ఉన్నది, ఇది భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని చెప్పడానికి నిదర్శనం. కానీ గత దశాబ్ద కాలంగా కేంద్ర ప్రభుత్వంలో బిజెపి అనుబంధ ఎన్డిఏ ప్రభుత్వ హయాంలో కేంద్ర ఎన్నికల వ్యవస్థ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అనేక సందర్భాల్లో అనుకూలం గా వ్యవహరిస్తున్నదని ప్రతిపక్ష పార్టీ నాయకులు బలమైన ఆధారాలతో ఆరోపణలు చేస్తున్నారు.అందులో భాగంగానే తాజాగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపిస్తూ హర్యానా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల వ్యవస్థని తమకి అనుకూలంగా మలుచుకొని హర్యానాలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ఆధారాలతో సహా ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా ఢిల్లీలో ప్రొజెక్టర్లో ఫోటో, వీడియోలు వేసి ఎన్నికల వ్యవస్థ లోపాలను వివరిస్తూ దాదాపు 25 లక్షల నకిలీ ఓట్లు హర్యానాలో ఉన్నాయని చెప్తున్నారు. అందువల్లనే హర్యాన లో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు.


పుల్లెంల గణేష్ ,9553041549

# ఏఐతో భారతీయ జీసీసీ ఉద్యోగుల సంఖ్య ముప్పై లక్షలు

గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీల) రంగంలో కృత్రిమ మేధస్సును (ఏఐని) వేగంగా స్వీకరించడం వల్ల రెండు వేల ముప్పై సంవత్సరం నాటికి భారతీయ జీసీసీ ఉద్యోగుల సంఖ్య ముప్పై నాలుగు లక్షల అరవై వేలకు చేరుతుందని ఎన్ఎల్బీ సర్వీసెస్ నివేదిక వెల్లడించింది. దీని ద్వారా మరో పదమూడు లక్షల కొత్త ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. రెండు వేల ఇరవై ఆరులోనే ఈ మొత్తం పెరుగుదలలో పదకొండు శాతం అదనపు ఉద్యోగాలు, అంటే రెండు లక్షల నలభై వేల మంది సిబ్బంది పెరుగుతారని అంచనా. దాదాపు యాభై ఎనిమిది శాతానికి పైగా జీసీసీలు ఇప్పటికే ఏఐ పైలట్ ప్రాజెక్టులను దాటి అమలు వైపు అడుగులు వేస్తున్నాయి. రెండు వేల ఇరవై ఐదులో డెబ్బై శాతం జీసీసీలు జనరేటివ్ ఏఐలో పెట్టుబడి పెడుతుండగా, అరవై శాతం సంస్థలు రెండు వేల ఇరవై ఆరు నాటికి ఏఐ భద్రత మరియు పాలన కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తాయి. ఇది వనరులను పెంచడమే కాక, ఉద్యోగాల స్వరూపాన్ని మారుస్తుంది. ఉదాహరణకు, ఏఐ సహచర, ఆటోమేషన్ సాధనాల ప్రభావ ప్రపంచలోకి రావడంతో ఇరవై ఏడు శాతం మధ్య స్థాయి, ఇరవై ఐదు శాతం జూనియర్ టెక్ పాత్రలు పునర్నిర్వచించబడుతున్నాయి. ఏఐ వినియోగం విస్తరిస్తున్న నేపథ్యంలో, జీసీసీలలో సైబర్ సెక్యూరిటీ మరియు ఏఐ పాలనా ఆర్కిటెక్టులు, ప్రాంప్ట్ ఇంజనీర్లు, జెన్ ఏఐ ప్రోడక్ట్ ఓనర్లు వంటి నూతన ఉద్యోగాలు ఉద్భవిస్తున్నాయి. అదే సమయంలో, సాంప్రదాయ పాత్రలైన ఎల్-వన్ ఐటీ సపోర్ట్, లెగసీ అప్లికేషన్ డెవలప్‌మెంట్, మాన్యువల్ క్యూఏ వంటివి తొలగించబడుతున్నాయి. ఏఐ అమలు పరిణతి చెందుతున్న కొద్దీ, భారతదేశ జీసీసీ పటం కూడా భౌగోళికంగా మారుతోంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ప్రాధాన్యత పెరుగుతోంది. ఈ ప్రాంతాలలో పది నుంచి పన్నెండు శాతం తక్కువ అట్రిషన్, ముప్పై నుండి యాభై శాతం తక్కువ కార్యాలయ ఖర్చులు, ఇరవై నుండి ముప్పై ఐదు శాతం తక్కువ సిబ్బంది ఖర్చుల ప్రయోజనాలను పొందడానికి జీసీసీలు మొగ్గు చూపుతున్నాయి.



## ఏపిలో గోద్రేజ్ ఆగ్రోవెట్ రూ.70 కోట్లు పెట్టుబడులు



గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్, భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ-ఆహార కంపెనీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో రూ.70 కోట్ల పెట్టుబడుల కోసం ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ పెట్టుబడులు పాడి పరిశ్రమలో ప్రాసెసింగ్ సామర్థ్యాలను పెంచడంలో, విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడంలో మరియు ఆయిల్ పామ్ రైతులకు సౌకర్యవంతమైన సమాధాన్ కేంద్రాలను ఏర్పాటు చేయడంలో వినియోగించబడతాయి. ఈ సాంకేతికత ఆధారిత సహకారంతో, పంటల ప్రాసెసింగ్, రైతుల కోసం సూచనలు, సాధనాలు మరియు సేవలను సమగ్రంగా అందించే కేంద్రాలను స్థాపించడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ-ఆర్థిక వ్యవస్థకు కొత్త మార్గాలను ఏర్పరచేందుకు ఈ అవగాహన ఒప్పందం దోహదపడతుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ ఎండీ సునీల్ కటారియా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గోద్రేజ్ ఆగ్రోవెట్ ప్రతినిధుల సమక్షంలో ఈ ఒప్పందం జరిగినది.

## భారతదేశంలో మొదటి సారి కార్-టి థెరపీ శిక్షణ ప్రారంభం




హర్యానా పాలి, నవంబర్ 11, 2025: బ్రిక్-ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ (బ్రిక్-థ్సి), మిల్టెనీ బయోటెక్ మరియు బిరాక్ సంయుక్తంగా భారతదేశంలో మొదటి సారి "సెల్ మరియు జీన్ థెరపీ ఉత్పత్తి" శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్-టి సెల్ థెరపీపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది మరియు శాస్త్రజ్ఞులు, వైద్యులు మరియు పరిశ్రమ నిపుణులకు ప్రీ-క్లినికల్ అభివృద్ధి, జీఎంపి అనుసరణ ఉత్పత్తి, మరియు క్లినికల్ అనువదింపు అంశాల్లో విస్తృతమైన ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మూడు రోజుల శిక్షణ 12%-%14 నవంబర్ 2025 మధ్య ఎన్‌సిఆర్ బయోటెక్ సైన్స్ క్లస్టర్‌లో జరుగుతుంది. మిల్టెన్యి యూనివర్సిటీ ఆన్‌లైన్ మాడ్యూల్‌తో పాటు, టిహెచ్‌ఎస్‌టిఐ లో జరిగే ప్రాక్టికల్ సెషన్లలో పన్‌గేమ్ము కార్-టి సెల్ ఉత్పత్తి, క్వాలిటీ కంట్రోల్, మరియు సెల్ ప్రాసెసింగ్ వంటి అంశాలలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటారు. ఈ కార్యాచరణలు భారతదేశం లో సుదీర్ఘకాలిక, సాంకేతిక, మరియు నైపుణ్యాల పూర్ణాభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నాయి. మిల్టేని బయోటెక్, బ్రిక్-థ్సి మరియు బిరాక్ కలిసి ఈ శిక్షణను ప్రారంభించడం, భారతదేశంలో కెల్ మరియు జీన్ థెరపీ ఉత్పత్తి మరియు డెలివరీను గ్లోబల్ స్థాయిలో మరింత బలోపేతం చేయడంలో కీలకమైన దశగా నిలుస్తుంది.

## గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ క్యూ2 ఫలితాలు: 220% పెరిగిన పిఎటి

గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ (ఇండియా) లిమిటెడ్ తన సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం ₹15,856.26 లక్షలు చేరుకుని 6.81% పెరిగింది. పన్ను తర్వాత లాభం (పిఎటి) ₹446.38 లక్షలు, గత త్రైమాసికంతో పోలిస్తే 220% పెరిగింది. మేనేజింగ్ డైరెక్టర్ భావిక్ పారిఖ్ ప్రకారం, ఈ పెరుగుదల మెరుగైన మార్జిన్లు మరియు అధిక కార్యాచరణ సామర్థ్యంపై ఆధారపడి ఉంది. అలాగే, కంపెనీ తన పేరును గ్లోబ్ టెక్స్‌టైల్స్ (ఇండియా) లిమిటెడ్ నుండి గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ (ఇండియా) లిమిటెడ్‌గా మార్చింది. ప్రమోటర్ భావిక్ సూర్యకాంత్ పారిఖ్ ₹1.28 కోట్లు విలువైన షేర్లను కొనుగోలు చేసి కంపెనీ పట్ల తన నిబద్ధతను పెంచారు. ముంబైలో కొత్త వర్చువల్ బ్రాంచ్ ఆఫీస్‌ను ప్రారంభించడం, ప్రింటింగ్ ప్లాంట్‌ను మారుతి టెక్స్‌టైల్స్‌కు విక్రయించడం, ఆన్‌లైన్ వ్యాపారాన్ని విలీనానికి ఏర్పాటు చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయి.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో కే 2 జెనాక్స్ విస్తరణ, 15% వృద్ధి లక్ష్యం

హైదరాబాద్, 14 నవంబర్ 2025: కే 2 జెనాక్స్, భారత్‌లో అతి యువ మరియు వేగంగా పెరుగుతున్న టిఎంటి బార్ల తయారీ కంపెనీ, తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్‌లో తన విస్తరణను వేగంగా పెంచుతున్నది. ఈ రెండు రాష్ట్రాల్లో ఉక్కు ఉత్పత్తుల అవసరాలను తీర్చేందుకు, కంపెనీ టిఎంటి బార్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని 15% పెంచాలని నిర్ణయించింది. ఇంకా, డీలర్లు మరియు పంపిణీ నెట్‌వర్క్‌ను 12% విస్తరించేందుకు మసాన్, బిల్డర్ సమావేశాలు నిర్వహించనున్నది. కే 2 జెనాక్స్ ఉత్పత్తి అధిక నాణ్యత గల టిఎండి బార్లతో నిర్మాణాల్లో సద్వినియోగం, భూకంప-ప్రధాన ప్రాంతాల్లో ఖచ్చితమైన భద్రత అందించడం, 720 డిగ్రీ హెక్సాగన్ యాంగిల్స్‌తో అధిక బాండింగ్ శక్తి కలిగి ఉంటుంది. ఎఫ్ఇ 500 & 500డి ఎత్తు నుండి తయారు అయిన ఈ ఉత్పత్తి, నిర్మాణాల్లో 20% ఉక్కు పొదుపు చేస్తుంది మరియు బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా స్థిరమైన నాణ్యతను అందిస్తుంది.

## లివోజెన్ ఐరన్ గమ్మీస్: మహిళల కోసం ఇనుము అవసరాలు పూర్తి




ముంబై, 15 నవంబర్ 2025: ప్రాక్టర్ & గాంబల్ హెల్త్ లిమిటెడ్, మహిళల రోజువారీ ఇనుము అవసరాలను తీర్చేందుకు లివోజెన్ ఐరన్ గమ్మీస్ను మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. ఇవి స్ట్రాబెర్రీ రుచి తో వచ్చి, తినటానికి సులభమైన, గుండెను దెబ్బతినకుండా, ఇనుము సప్లిమెంటేషన్‌ను అందిస్తున్నాయి. రోజుకు రెండు లివోజెన్ ఐరన్ గమ్మీస్ తినడం ద్వారా రెండు గిన్నెలు పాలకూరలో ఉన్న ఇనుము సమానమైన పరిమాణం అందుతుంది. ఇనుము శరీరంలో రక్తహీనత, జుట్టు పడ్డే సమస్యలను అధిగమించడానికి సహాయపడుతుంది. భారతదేశంలో సుమారు 50% మహిళలు ఇనుము లోపం కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. లివోజెన్ ఐరన్ గమ్మీస్, ఈ సవాలు ఎదుర్కొనే లక్ష్యంతో రూపొందించబడ్డాయి మరియు 5 సంవత్సరాలు లేదా ఎక్కువ వయసు ఉన్న పిల్లలకు కూడా ఉపయోగపడతాయి. లివోజెన్ బ్రాండ్ 50 సంవత్సరాల వారధిని అధిగమించి, వైద్యుల ద్వారా సిఫారసు చేయబడిన ఉత్పత్తిగా ఉన్నది. మా డాక్టర్ల మద్దతుతో రూపొందించిన ఈ స్ట్రాబెర్రీ-ఫ్లేవర్ గమ్మీస్ నిజంగా గేమ్ ఛేంజర్. రోజుకు రెండు గమ్మీస్ తీసుకోవడం ద్వారా, రెండు గిన్నెల పాలకూరలో ఉండేంత ఐరన్ లభిస్తుందిలిలి, ఇది అలసట మరియు జుట్టు రాలడం వంటి ఐరన్ లోప లక్షణాలను అధిగమించడంలో సహాయపడుతుంది," అని పీ & జీ హెల్త్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ విజయ్ కుమార్ పాంపనా అన్నారు.

కొత్త లివోజెన్ ఐరన్ గమ్మీస్ దేశవ్యాప్తంగా ప్రముఖ మెడికల్ స్టోర్లలో లభ్యమవుతున్నాయి. ధర: 30 గమ్మీస్ ప్యాక్ - ₹599

# 6 రోజుల వరుస లాభాలకు బ్రేక్ నష్టాల్లో సూచీలు




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల నేపథ్యంలో సూచీలు నష్టాల బాట పట్టాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, రియాల్టీ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. అమెరికా టెక్ స్టాక్స్‌లో విక్రయాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు సహా మన మార్కెట్లూ నష్టాలు చవిచూశాయి. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసే కీలక డేటా ఈ వారం వెలువడనుండడంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. ఈ క్రమంలోనే సూచీల ఆరు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 85,042.37 (క్రితం ముగింపు 84,950.95) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 84,558.36- 85,042.41 మధ్య కదలాడింది. చివరికి 277.93 పాయింట్లు నష్టపోయి 84,673.02 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 103.40 పాయింట్లు క్షీణించి 25,910.05కి పడిపోయింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.61గా ఉంది. సెన్సెక్స్ 30లో టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, ఎటెర్నల్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా నష్టాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టైటాన్, పవర్ గ్రిడ్ షేర్లు లాభాలు నమోదు చేశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.02 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,041.49 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# మిచెలిన్ ఇండియా హైదరాబాద్‌లో రెండు కొత్త స్టోర్లు ప్రారంభం



హైదరాబాద్, 18 నవంబర్ 2025: ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ టైర్ టెక్నాలజీ సంస్థ అయిన మిచెలిన్, నగరంలో తన ఉనికిని మరింత బలోపేతం చేస్తూ, రెండు కొత్త మిచెలిన్ టైర్స్ &సర్వీసెస్ (ఎంటీఎస్ల) స్టోర్లను ప్రారంభించింది. అశోక వీల్స్ మరియు 4 వీల్జ్ & టైర్స్‌తో భాగస్వామ్యంలో ఏర్పాటు చేయబడిన ఈ కొత్త స్టోర్లు బంజారా హిల్స్ మరియు కొల్లూర్ గ్రామాలలో వ్యూహాత్మకంగా ఉన్నాయి. ఈ విస్తరణతో, హైదరాబాద్‌లో మిచెలిన్ నెట్‌వర్క్ మొత్తం 5 స్టోర్లకు చేరుకుంది, దీనివల్ల వినియోగదారులకు మరింత చేరువవుతూ, నగరంలో తన ప్రీమియం రిటైల్ స్థానాన్ని మరింత పెంచుకుంది.

మిచెలిన్ యొక్క ఈ డీలర్‌షిప్ విస్తరణ, భారతదేశంలో కీలకమైన ఆటోమోటివ్ మార్కెట్లలో వినియోగదారులకు మరింత చేరువ కావడానికి లక్ష్యంగా అమలు చేయబడింది. అంతే కాక, మిచెలిన్ ఇటీవల తన తొలి మేడ్-ఇన్-ఇండియా ప్రీమియం ప్యాసింజర్ కార్ టైర్లను కూడా ఆవిష్కరించి, దేశంలో తన తయారీ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసింది.

ఈ కొత్త డీలర్‌షిప్‌లు, అత్యాధునిక సాంకేతికత మరియు మెరుగైన వినియోగదారుల అనుభవాన్ని అందించేందుకు రూపొందించబడ్డాయి. మిచెలిన్ యొక్క ప్రీమియం టైర్ శ్రేణితో పాటు, చక్రాల అమరిక, రోడ్ ఫోర్స్ బ్యాలెన్సింగ్, మరియు ప్రీమియం టైర్ ఫిట్‌మెంట్ వంటి సేవలు ఈ స్టోర్లలో అందుబాటులో ఉంటాయి.

మిచెలిన్ ఇండియా నేషనల్ సేల్స్ మేనేజర్, మిస్టర్ ప్రశాంత్ శర్మ ఈ రెండు స్టోర్లను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో, మిచెలిన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ శంతను దేశ్‌పాండే వ్యాఖ్యానిస్తూ, "హైదరాబాద్ దక్షిణ భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆటోమోటివ్ మార్కెట్లలో ఒకటి. నగరంలో పెరుగుతున్న లగ్జరీ వాహనాల డిమాండ్, మిచెలిన్‌కి దీన్ని ఒక కీలకమైన మార్కెట్‌గా మార్చింది. ఈ కొత్త స్టోర్లు, మా నెట్‌వర్క్ విస్తరణకు, ప్రాప్యత పెంచడానికీ, వినియోగదారులకు అత్యుత్తమ ప్రీమియం ప్రోడక్టులు అందించడానికీ మాకు సహాయపడతాయి" అని తెలిపారు.

ఈ భాగస్వామ్యంతో, మిచెలిన్ తన ప్రీమియం టచ్‌పాయింట్ల నెట్‌వర్క్‌ను దేశవ్యాప్తంగా విస్తరిస్తూ, భారతదేశంలో తన ఉన్నతమైన ఉత్పత్తులను వినియోగదారులకు చేరవేస్తోంది.

# రోటరీ సభ్యులు దక్షిణ ఆసియాలో సేవా పనికి పునరుద్ధరణ



హైదరాబాదు, 18 నవంబర్ 2025: రోటరీ సభ్యులు భారతదేశం మరియు దక్షిణ ఆసియా మొత్తం ప్రాంతాల్లో ప్రాధాన్యతలు మరియు స్థిరమైన సమాజ సేవా మార్గాలను మలచుకుంటూ, ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శాంతి నిర్మాణం, విద్య మరియు వాతావరణ నిరోధకత పై రోటరీ సంస్థ చేస్తున్న ప్రగతి పట్ల పునరుద్ధరించారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో రోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఫ్రాన్సెస్కో ఆరెజ్జో, భారత ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్, రాజ్యసభ సభ్యులు శ్రీ సుధాన్షు త్రివేది మరియు డాక్టర్. సి.ఎన్. మంజునాథ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో 5 భారతీయ యువకులను "రోటరీ యువ ప్రతిభలు"గా గుర్తించి, వారికి 1 లక్ష రూపాయల నగదు బహుమతులు అందజేయడం ముఖ్యమైన కార్యక్రమంగా నిలిచింది. అవార్డు పొందిన వారిలో:అకర్షణ సతీష్ - "ది ఓపెన్ లైబ్రరీ" అనే సంస్థ స్థాపించి 24 గ్రంథాలయాలు ఏర్పాటు చేసినందుకు. అనీషా నరైన్ - ప్రాజెక్ట్ ఓగాన్ ద్వారా 7000 మందికి వింటర్ క్లోతింగ్ అందించినందుకు. భవిని భర్గవ - "ఆవో గావో సే జధే" ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ బాలికలను క్రీడల్లో పాల్గొనడానికి ప్రేరేపించినందుకు. నిధి రాణా - వృద్ధపోషణ మరియు పర్యావరణ పరిరక్షణకు చేసిన ప్రాజెక్టుల వల్ల గుర్తింపు పొందిన యువ నాయకురాలు. సుహానా సైని - ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మెడల్స్ సాధించిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి.

అంతేకాక, రోటరీ సర్వీసులో సామాజిక మార్పు తీసుకురావడంలో విశిష్టమైన పాత్ర పోషించిన పుష్పా ప్రియా, డాక్టర్. అపర్ణా దేశ్‌ముఖ్ మరియు రుద్ర ప్రసాద్ మోహపాత్రలను కూడా గుర్తించారు.

భారత ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్, రోటరీ యొక్క సేవా దృక్పథాన్ని కొనియాడుతూ, "రోటరీ ఒక అంతర్జాతీయ సంస్థ, ఇది మనుగడ నుండి మరణం వరకు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తుంది. ఈ సంస్థ కలిగిన సమాజ సేవా భావం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది," అన్నారు.

రోటరీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఫ్రాన్సెస్కో ఆరెజ్జో మాట్లాడుతూ, "సేవ ఒక శక్తివంతమైన మార్గం, ఇది వ్యాధి, భేదభావం, దరిద్రం నుండి విముక్తి కల్పిస్తుంది. రోటరీ సభ్యులు ప్రపంచవ్యాప్తంగా సేవలో భాగస్వామ్యంగా ఉన్నారు," అన్నారు.

ఈ కార్యక్రమం, సమాజంలో ఇన్‌స్టిట్యూషనల్ ప్రగతి, సామాజిక మార్పు మరియు రోటరీ యొక్క సేవా విధానాలపై మరింత అవగాహన పెంచడంలో సహాయపడింది.

# ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ-ఫాక్టర్ ఫండ్‌ను ప్రారంభించింది

ముబాంయి, నవంబర్ 2025: ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ (ఇండియా) ఈ రోజు ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ-ఫ్యాక్టర్ ఫండ్ (ఎఫ్ఐఎంఎఫ్) అనే కొత్త ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఒక ఓపెన్-ఎండెడ్ ఈక్విటీ స్కీమ్, ఇది మల్టీ-ఫ్యాక్టర్ ఆధారిత పరిమాణాత్మక పెట్టుబడి వ్యూహంను అనుసరిస్తుంది. ఎఫ్ఐఎంఎఫ్ డేటా ఆధారిత, వ్యవస్థీకృత విధానాన్ని ఉపయోగించి, క్వాలిటీ, విలువ, సెంటిమెంట్ మరియు ఆల్టర్నేటివ్స్ వంటి అంశాలపై ఆధారపడి స్టాక్‌లను ఎంపిక చేస్తుంది. ఈ ఫండ్ పెట్టుబడుల పరిధి భారతదేశంలోని మార్కెట్ క్యాపిటలైజేషన్ ఆధారంగా అగ్ర 500 కంపెనీలుగా ఉంటుంది. ఫండ్ లక్ష్యం క్రమశిక్షణతో కూడిన, మోడల్ ఆధారిత విధానాన్ని ఫండ్ మేనేజర్ యొక్క అంతర్దృష్టులతో కలిపి ఉపయోగించడం ద్వారా రిస్క్‌కు అనుగుణమైన రాబడులను అందించడం. ఎన్‌ఎఫ్ఓ సబ్‌స్క్రిప్షన్ కోసం 2025 నవంబర్ 10 నుండి నవంబర్ 24 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ కాలంలో యూనిట్లు రూ.10 ప్రతియూనిట్ ధరకు లభ్యమవుతాయి. ఫండ్ ప్రారంభం సందర్భంగా ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇండియా అధ్యక్షుడు అవినాష్ సత్వలేకర్ మాట్లాడుతూ "సాంకేతికత మన రోజువారీ జీవితంలో మిళితమై ఉంది. ఇది మనం పనిచేసే విధానాన్ని, మాట్లాడే తీరును, ప్రతిరోజు నిర్ణయాలు తీసుకునే విధానాన్ని పూర్తిగా మార్చుతోంది. సాంకేతికతలోని పురోగతి మరియు కృత్రిమ మేధస్సు యొక్క ఆవిర్భావంతో, ఇప్పుడు విస్తృతమైన డేటాను విశ్లేషించగల పరిమాణాత్మక డేటా మోడళ్లను రూపొందించడం సాధ్యమైంది. ఇవి పోర్ట్‌ఫోలియో మేనేజర్లకు పెట్టుబడి అవకాశాలను గుర్తించడంలో సహాయపడతాయి. ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ-ఫ్యాక్టర్ ఫండ్ ఈ సాంకేతికతను పెట్టుబడి వ్యూహాలలో సమన్వయం చేసిన అత్యుత్తమ ఉదాహరణగా నిలుస్తుంది. ఇది ఆధునిక సాంకేతికత, డేటా విశ్లేషణ, మరియు నిపుణుల పర్యవేక్షణను కలిపిన సమగ్ర పెట్టుబడి పరిష్కారాన్ని అందిస్తుంది.

మా పెట్టుబడిదారులకు ఫ్రాంక్లిన్ ఇండియా మల్టీ-ఫ్యాక్టర్ ఫండ్ ను పరిచయం చేయడం మా ఆనందంగా ఉంది. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా మరియు రిస్క్‌ను పరిగణనలోకి తీసుకునేలా ఈ ఫండ్ రూపొందించబడింది. ఇది వివిధ మార్కెట్ సమయంలో కూడా స్థిరమైన విలువను అందించడంలో కట్టుబడి ఉంటుంది. ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇన్వెస్ట్‌మెంట్ సొల్యూషన్స్ హెడ్ అడమ్ పేట్రిక్ మాట్లాడుతూ "ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇన్వెస్ట్‌మెంట్ సొల్యూషన్స్ టీమ్ ప్రస్తుతం 98 బిలియన్ అమెరికన్ డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహిస్తోంది.

సుమారు 160 సంవత్సరాల కంటే ఎక్కువ పెట్టుబడి అనుభవం కలిగిన మా గ్లోబల్ క్వాంటిటేటివ్ ఇన్వెస్ట్‌మెంట్స్ టీమ్, సంప్రదాయ పెట్టుబడి విధానాలతో పోలిస్తే విభిన్నమైన, లోతైన పరిజ్ఞానం మరియు క్రమబద్ధమైన, వ్యవస్థీకృత పెట్టుబడి దృష్టికోణాన్ని తెస్తుంది. ఆర్ఓఈ, విలువ, మరియు ఎర్నింగ్స్ మోమెంటం వంటి స్టాక్-స్పెసిఫిక్ సూచీలు, అలాగే భవిష్యత్ దృష్టి సంకేతాలు మరియు మ్యాక్రో ఎకానమిక్ అవగాహనను కలిపి, భారతీయ పెట్టుబడిదారులకు డేటా ఆధారిత, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మారగల, ఆర్థికంగా బలమైన వ్యూహంను అందిస్తున్నాము. అంతేకాక, మేము చురేకైన మానవ పర్యవేక్షణకు తగినంత సౌలభ్యాన్ని కల్పిస్తున్నాము, తద్వారా మానవ నిర్ణయాలు డేటా ఆధారిత విశ్లేషణకు పరస్పర పూరకంగా పనిచేస్తాయి.

# అపోలో గ్రూప్‌నకు ఐడీఎల్ ఎక్స్‌ప్లోజివ్స్ కీలక రక్షణ రంగంలో విస్తరణ



అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన అపోలో డిఫెన్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, గోకల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి ఐడీఎల్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్ పూర్తి కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా ముగించింది. నవంబరు పదిహేడవ తేదీ రెండు వేల ఇరవై ఐదున హైదరాబాద్ నుండి ఈ ప్రకటన వెలువడింది. ఈ లావాదేవీ ముగియడంతో, ఐడీఎల్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్ ఇప్పుడు అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ యొక్క స్టెప్ డౌన్ అనుబంధ సంస్థగా మారింది. ఈ కీలక సంస్థ రూర్‌కెలాతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా తయారీ కేంద్రాలను కలిగి ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న రక్షణ పేలుడు పదార్థాల విభాగంలో సంస్థ యొక్క వ్యూహాత్మక ప్రణాళికలకు అనుగుణంగా ఈ వ్యాపారాన్ని విస్తరించడానికి మరియు బలోపేతం చేయడానికి అపోలో బృందం గట్టి పట్టుదలతో ఉంది.

ఈ కొనుగోలు ప్రక్రియ ఒక వ్యూహాత్మక ఏకీకరణకు నాంది పలికింది. ఇది రెండు వేల ఇరవై ఐదు ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం నుండి ప్రారంభమవుతుందని అంచనా. ఈ విలీనం ద్వారా అపోలో బృందం రక్షణ రంగంలో తమ పట్టును మరింత దృఢం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆయుధ వ్యవస్థల ఎలక్ట్రానిక్స్, ప్లాట్‌ఫారమ్‌లలో తమకు ఇప్పటికే ఉన్న నైపుణ్యానికి తదుపరి తరం, ఉన్నత స్థాయి రక్షణ శ్రేణి పేలుడు పదార్థాలు, చోదక పదార్థాలు మరియు వార్‌హెడ్ వ్యవస్థల యొక్క క్లిష్టమైన సామర్థ్యాలను జోడించడం ద్వారా తమ స్థానాన్ని పటిష్టం చేసుకోవాలని చూస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన బద్దం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ వ్యూహాత్మక కొనుగోలుకు తాము ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని, ఐడీఎల్ సంస్థ యొక్క విలువ, వారసత్వాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఐడీఎల్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్ భారతదేశ పారిశ్రామిక మరియు గనుల రంగాలలో గాఢంగా పాతుకుపోయిన చరిత్రను కలిగి ఉంది. ఇప్పుడు ఇది అపోలో బృందం నాయకత్వంలో పరివర్తన చెందుతుంది. ఈ కొనుగోలు ప్రక్రియ రక్షణ రంగంలో భారతదేశం యొక్క ఆత్మనిర్భర్ చొరవతో సంపూర్ణంగా సరిపోలుతోంది. ఈ విలీనంతో, అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ తమ వృద్ధి తదుపరి దశలోకి ప్రవేశిస్తుంది. ఆయుధ వ్యవస్థ ఎలక్ట్రానిక్స్ నుండి సంపూర్ణ ఆయుధ వ్యవస్థ వరకు పూర్తి పరిష్కారాలను అందించే, పూర్తిగా ఏకీకృత, బహుళ క్రమశిక్షణా రక్షణ వేదిక సరఫరాదారుగా రూపాంతరం చెందడానికి సిద్ధమవుతోంది. అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ (ఏఎంఎస్) గురించి చెప్పాలంటే, ఇది ఒక వేల తొమ్మిది వందల ఎనభై ఐదులో స్థాపించబడింది. ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది. రక్షణ రంగానికి ఉన్నత పనితీరు, మిషన్-క్లిష్టమైన పరిష్కారాలను అందించే అగ్రగామి సాంకేతిక సంస్థ ఇది. నలభై సంవత్సరాల సాంకేతిక శ్రేష్ఠతను పునాదిగా చేసుకుని, ఇది తదుపరి తరం ఆవిష్కరణలను నడిపించడానికి ఒక బహుళ క్రమశిక్షణా రక్షణ వ్యవస్థల కేంద్రంగా ఎదగడానికి సిద్ధంగా ఉంది.

## ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా క్యూ2ఎఫ్ వై26 ఫలితాలు ప్రకటించింది




ఎల్జి ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ (ఎల్‌జీఈఐఎల్) ఎఫ్ వై26 రెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ కాలంలో కంపెనీ ₹61.74 బిలియన్ ఆదాయం సాధించింది, ఇది గత సంవత్సరం ఇదే కాలం కంటే 1% పెరుగుదలని చూపిస్తుంది. ఇబిఐటిడిఎ ₹5.48 బిలియన్, 8.9% మార్జిన్‌తో, మరియు పిఎటి ₹3.89 బిలియన్‌గా నమోదయ్యాయి. వ్యాపారంలో కొన్ని సవాళ్ల ఉండటానికి రాగ్మెన్, ఎల్‌జీఈఐఎల్ మంచి స్థిరత్వాన్ని చూపించుకుంది, మరియు భారత మార్కెట్లో తన స్థాయిని పెంచుకుంటూ, కొత్త ఎల్జి ఎసెన్షియల్ సిరీస్‌తో టియర్ 2, 3 మార్కెట్లలో మంచి ఆదరణ పొందింది. హోమ్ యాప్లయెన్స్ & ఎయిర్ సొల్యూషన్స్ విభాగం పటిష్టంగా ఉన్నప్పటికీ, హోమ్ ఎంటర్టైన్మెంట్ విభాగం 3% పెరిగింది. సంస్థ 'మేక్ ఫర్ ఇండియా', 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'భారతదేశాన్ని ప్రపంచీకరించండి' లక్ష్యాలను కొనసాగిస్తూ, తన ఉత్పత్తులను భారతీయ అవసరాలకు అనుగుణంగా రూపొంచుతుంది. ఎల్‌జీఈఐఎల్ తన మూడవ ప్లాంట్ నిర్మాణం, ఎగుమతులను పెంచడం, మరియు కొత్త ప్రోడక్టుల ద్వారా భారతదేశంలో తన స్థాయిని మరింతగా పెంచాలని ఉత్సాహంగా ఉంది.

## ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ విస్తరణకు అనాంత్ రాజ్



అనాంత్ రాజ్ లిమిటెడ్ అనద్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త డేటా సెంటర్లు మరియు ఐటి పార్క్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తో ఒప్పందం చేసుకుంది. అనాంత్ రాజ్ క్లౌడ్ ప్రైవేట్ లిమిటెడ్, అనాంత్ రాజ్ యొక్క పూర్తి సొంత సంస్థ, సుమారు ₹4,500 కోట్ల పెట్టుబడితో ఈ ప్రాజెక్టును రెండు దశల్లో అమలు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 8,500 ప్రత్యక్ష మరియు 7,500 పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయి మరియు రాష్ట్ర డిజిటల్ పరిరేఖను అభివృద్ధి చేస్తుంది. ప్రస్తుతానికి మణేశర్, పంచ్కుల మరియు రాయిలో 307 మెగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని విస్తరించడానికి కంపెనీ లక్ష్యం పెట్టింది. జూన్ 2024లో ఫ్రెంచ్ ఐటి సేవల కంపెనీ ఒరేంజ్ బిజినెస్ తో భాగస్వామ్యం చేసి నిర్వహించబడే క్లౌడ్ సేవలను భారత్‌లో అందించడం ప్రారంభించింది. 1969లో స్థాపించబడిన అనాంత్ రాజ్ ఇప్పటి వరకు 9.96 మిలియన్ చదరపు అడుగుల రెసిడెన్షియల్ మరియు వాణిజ్య ప్రాజెక్టులను పూర్తి చేసింది మరియు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో సుమారు 320 ఎకరాల రుణ రహిత భూమిని కలిగి ఉంది. FY26 తొలి సగం సంవత్సరంలో కంపెనీ ఆదాయం ₹1,223.20 కోట్లు మరియు నికర లాభం ₹264.08 కోట్లు నమోదైంది.

## భారత సైన్యం నుండి ₹100 కోట్లు విలువైన ఆర్డర్



ముంబై, 15 నవంబర్ 2025: ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్, యుఎవి రంగంలో భారతదేశంలో అగ్రగామి కంపెనీ, తన కొత్త జోల్ట్ టాక్టికల్ యుఎవి కోసం భారత సైన్యంచే ₹75 కోట్ల విలువైన క్యాపిటల్ ఎమర్జెన్సీ ప్రొక్యూమెంట్ ఆర్డర్ పొందింది. ఈ ఆర్డర్ భారత సైన్యానికి చేయబడిన విస్తృత పరీక్షల, ఎలక్ట్రానిక్ వార్ వాతావరణాల్లో కూడిన ఫీల్డ్ ట్రయల్స్, మరియు దేశ మూల్యతను ధృవీకరించడంపై ఆధారపడి ఉంటుంది. జోల్ట్, ఏరో ఇండియా 2025లో విడుదల అయిన ఒక అధునాతన టాక్టికల్ యుఎవి, దీర్ఘ-రేంజ్ ఐఎస్ఆర్, ప్రిసిషన్ పేలోడ్ డెలివరీ, మరియు ఆపరేషనల్ స్వయం-నిర్వహణలో పరిపూర్ణతను అందిస్తుంది. అంతేకాకుండా, స్విచ్ వి2 విటిఓఎల్ హైబ్రిడ్ యుఎవి కోసం ₹30 కోట్ల ఆర్డర్ కూడా పొందినట్లు ప్రకటించింది. జోల్ట్ యుఎవి, శక్తివంతమైన ఎలక్ట్రానిక్ కౌంటర్-కౌంటర్ మెజర్ సామర్థ్యాలను కలిగి, గణనీయమైన కమ్యూనికేషన్ జామింగ్‌కు ప్రతిఘటనను అందిస్తుంది. ఈ టెక్నాలజీ అత్యంత కఠినమైన వాతావరణాల్లో భారత సైన్యానికి అత్యంత నమ్మకమైన సాధనాలను అందిస్తుంది. ఐడియాఫోర్జ్, స్వదేశీ ఆవిష్కరణలో కీలక పాత్ర పోషిస్తూ, యుఎవి వ్యవస్థల స్వయంకృషి పట్ల దేశానికి ప్రగతిని తీసుకురావడంలో ముందంజ వహిస్తుంది.

## అద్భుతమైన పుస్తకాలపై అమెజాన్ ఆఫర్లు

నవంబర్ 2025లో పిల్లల దినోత్సవం సందర్భంగా, అమెజాన్.ఇన్ అత్యంత ప్రజాదరణ పొందిన బాలల పుస్తకాలపై ప్రత్యేక తగ్గింపులు అందిస్తోంది. హాస్యం, సాహసం, విజ్ఞానం మరియు నీతిని బోధించే కథా సంపుటాల నుండి ఎంపిక చేసిన పుస్తకాలను ఇక్కడ చూడవచ్చు. హ్యారీ పోటర్ కలెక్షన్, ది కిడ్ హూ కేమ్ ఫ్రమ్ స్పేస్, శ్రేష్ఠ బాల కహానియా, ది పంచతంత్ర ఆఫ్ విష్ణు శర్మ వంటి పుస్తకాలపై నలభై ఐదు శాతం వరకు తగ్గింపు ఉంది. దీనికి అదనంగా, కెనరా బ్యాంక్ క్రెడిట్ కార్డు లావాదేవీలపై పది శాతం తక్షణ తగ్గింపు లభిస్తుంది. సుధా మూర్తి రాసిన 'ది మ్యాజిక్ ఆఫ్ ది లాస్ట్ టెంపుల్', జెఫ్ కిన్నే రాసిన 'డైరీ ఆఫ్ ఎ వింపీ కిడ్: పార్టీపూపర్', తెలుగు అక్షరమాల, ఒడియాలో పంచతంత్ర కథలు వంటి పుస్తకాలు తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఇది పిల్లలలో చదువుపై ఆసక్తిని పెంచడానికి మరియు వారి ఊహాశక్తిని ప్రేరేపించడానికి ఒక మంచి అవకాశం. పుస్తకాలు త్వరితగతిన డెలివరీ చేయబడతాయి.

## సామకో చిన్న క్యాప్ ఫండ్: భారత్ గతి ఆధారిత నిధి ప్రారంభం

సామకో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, భారతదేశంలోనే మొదటి గతిఆధారిత చిన్న క్యాప్ ఫండ్ అయిన "సామకో స్మాల్ క్యాప్ ఫండ్"ను ప్రారంభించింది. ఈ కొత్త ఫండ్ ఆఫర్ నవంబర్ పద్నాలుగో తేదీ నుండి నవంబర్ ఇరవై ఎనిమిదో తేదీ వరకు చందా కోసం తెరవబడుతుంది. ఈ ఫండ్, మార్కెట్ క్యాపిటలైజేషన్ (విపణి మూలధనం) ప్రకారం రెండు వందల యాభై ఒకటో స్థానం నుండి ఏడు వందల యాభైవ స్థానం వరకు ఉన్న చిన్న క్యాప్ కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. దీని ముఖ్య ఉద్దేశం, పటిష్టమైన రాబడి, ఆదాయం మరియు ధరలలో గతిని ప్రదర్శించే అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలను గుర్తించడం. సామకో యొక్క ప్రత్యేక సి.ఎ.ఆర్.ఇ. గతి వ్యూహం ఈ ఫండ్‌కు శక్తినిస్తుంది. ఈ వ్యూహం పరిమాణాత్మక మరియు ప్రాథమిక అంశాలను మిళితం చేసి, రేపటి పెద్ద క్యాప్ నాయకులను ఈ రోజు గుర్తించడానికి ప్రయత్నిస్తుంది. దీర్ఘకాలిక పెట్టుబడికి అనుకూలమైన ఈ ఫండ్ ద్వారా పెట్టుబడిదారులు ఐదు వేల రూపాయల కనీస మొత్తంతో లేదా నెలకు ఐదు వందల రూపాయల సిప్ తో పాల్గొనవచ్చు.

## యాక్సిస్ బ్యాంక్ స్టార్టప్‌ల ఉద్యోగులకు ప్రత్యేక జీతం పథకం

యాక్సిస్ బ్యాంక్, భారతదేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటి, నవంబర్ పద్దెనిమిదో తేదీన "న్యూ ఎకానమీ గ్రూప్ " ఆధ్వర్యంలో స్టార్టప్‌ల ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేట్ జీతం పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ పథకం ముఖ్యంగా జెన్-జడ్ మరియు జెన్-ఆల్ఫా ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని రూపొందించబడింది. ఈ కార్యక్రమం కింద, జీరో బ్యాలెన్స్ పొదుపు ఖాతా, సమగ్ర బీమా రక్షణ, ప్రత్యేక క్రెడిట్ కార్డ్ ప్రయోజనాలు మరియు వ్యక్తిగతీకరించిన రుణ ఎంపికలు వంటి ఆర్థిక, జీవనశైలి మరియు ఆరోగ్య సంబంధిత ప్రయోజనాలను అందిస్తుంది. ఈ పథకంలోని 'స్విచ్ టు సేవ్' ఫీచర్ ద్వారా ఉద్యోగులు సంవత్సరానికి నలభై ఆరు వేల రూపాయల నుండి రెండు లక్షల నలభై వేల రూపాయల వరకు పొదుపు చేసుకోవచ్చని బ్యాంక్ తెలియజేసింది. ఈ కొత్త కార్యక్రమం ద్వారా, యూనికార్న్‌లలో అరవై ఐదు శాతం కంటే ఎక్కువ సంస్థలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్న యాక్సిస్ బ్యాంక్, స్టార్టప్‌ల పెరుగుదలకు మరియు డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది. యాక్సిస్ బ్యాంక్ యొక్క న్యూ ఎకానమీ %డ% ఫైనాన్షియల్ స్పాన్సర్స్ గ్రూప్ అనేది స్టార్టప్‌లు, వెంచర్ పెట్టుబడులున్న సంస్థలు, ఇన్వెస్టర్ల బ్యాంకింగ్ అవసరాలను తీర్చేందుకు రూపొందించిన ప్రత్యేకమైన విభాగం. కీలకమైన అన్ని ఇన్నోవేషన్ హబ్‌లలో ఇది కార్యకలాపాలు సాగిస్తోంది. ప్రస్తుతం 45 శాతం పైగా ఫండెడ్ స్టార్టప్‌లకు న్యూ ఎకానమీ గ్రూప్ బ్యాంకింగ్ సేవలు అందిస్తోంది. డిజిటల్ ట్రాన్సాక్షన్ బ్యాంకింగ్, ట్రెజరీ సర్వీసుల నుంచి వ్యవస్థాపకులకు కార్పొరేట్ క్రెడిట్ కార్డులు, వెల్త్ సొల్యూషన్స్ వరకు వివిధ సొల్యూషన్స్, సేవలను అందిస్తోంది. అనేక స్టార్టప్‌లతో ఏపీఐ ఇంటిగ్రేషన్ ద్వారా న్యూ ఎకానమీ గ్రూప్, సాంప్రదాయ బ్యాంకింగ్‌కి మించి ప్రత్యేకమైన సొల్యూషన్స్‌ను అందిస్తోంది.



"ప్రేమ అనేది మీ స్వంత ఆనందం కోసం మరొక వ్యక్తి ఆనందం తప్పనిసరి."
రాబర్ట్ ఎ. హీన్లీన్



"చర్చిలో కూర్చోవడం మిమ్మల్ని క్రైస్తవుడిని చేస్తుందని భావించే ఎవరైనా గ్యారేజీలో కూర్చోవడం మిమ్మల్ని కారుగా మారుస్తుందని కూడా భావించాలి."
గారిసన్ కీల్లర్



"మీరు ఊహించగలిగే ప్రతిదీ వాస్తవమే."
పాబ్లో పికాసో

# ఎన్ఐఏ కస్టడీకి ఎర్రకోట బాంబు పేలుడు సహ కుట్రదారు

- ఎన్ఐఏ అభ్యర్థన మేరకు జసీర్‌కు 10 రోజుల కస్టడీకి అనుమతిచ్చిన పటియాలా హౌస్ కోర్టు
- పేలుడుకు ముందు నబీకి జసీర్ సాంకేతిక సాయం అందించినట్టు గుర్తింపు



న్యూఢిల్లీ : ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడులో సహకుట్రదారు జసీర్ బిలాల్ను ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు 10 రోజులఎన్ఐఏ కస్టడీకి అనుమతించింది. ఎన్ఐఏ అభ్యర్థన మేరకు న్యాయమూర్తి జస్టిస్ అంజూ బజాజ్ చంద్నా కస్టడీకి అనుమతి ఇచ్చారు. జసీర్ బిలాల్ను కోర్టుకు తీసుకెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో భారీగా పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. అనంతనాగ్ జిల్లా కాజీగుండ్ నివాసి అయిన జసీర్ను సోమవారం శ్రీనగర్లో అరెస్టు చేశారు. కారు బాంబు ఘటనకు ముందు జసీర్ సాంకేతిక సహాయం అందించినట్టు ఎన్ఐఏ తెలిపింది. డ్రోన్లలో మార్పులు చేయడంతో పాటు, రాకెట్లను తయారీ చేసేందుకు ప్రయత్నించాడని పేర్కొంది. ఉగ్ర కుట్ర కేసులో అరెస్టైన నిందితుల సమాచారం ఆధారంగా శ్రీనగర్ పోలీసులు ఇప్పటికే జాసిర్ను అదుపులోకి తీసుకున్నారు. తాను గతేడాది అక్టోబర్లో కుల్గాంలో ఉగ్ర నెట్వర్క్ సభ్యులను కలిశానని, అక్కడి నుంచి తనను అల్ ఫలా విశ్వవిద్యాలయంలోని అద్దె వసతి గృహానికి తీసుకెళ్లారని జాసిర్ తెలిపాడు. "నన్ను 'జైషే మహమ్మద్' ఉగ్రసంస్థకు సహాయకుడిగా (ఓవర్ గ్రౌండ్ వర్కర్)గా ఉంచాలని టెర్రర్ మాడ్యూల్లోని ఇతర సభ్యులు కోరుకున్నారు. కానీ, ఉమర్ మాత్రం నన్ను ఆత్మాహుతి బాంబర్గా మారేలా ఒప్పించేందుకు చాలా నెలలు ప్రయత్నించాడు" అని జాసిర్ వివరించాడు. అయితే వివిధ కారణాలతో జాసిర్ వెనక్కి తగ్గడంతో ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చలేదు.

**మరో కీలక నిందితుడు అమీర్ రషీద్ అలీకి 10 రోజుల కస్టడీ**

అంతకుముందు సోమవారం ఈ కేసులో మరో కీలక నిందితుడు అమీర్ రషీద్ అలీని కూడా 10 రోజుల కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. ప్రధాన నిందితుడు నబీకి ఆశ్రయం కల్పించడంతో పాటు, లాజిస్టిక్ సపోర్ట్ అందించినట్టు కోర్టుకు తెలిపింది. డాక్టర్ ఉమర్ నబీతో చిట్టచివరిగా మాట్లాడిన వ్యక్తిగా భావిస్తున్న అమీర్ రషీద్ను అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఢిల్లీ ప్రధాన జిల్లా-సెషన్స్ న్యాయస్థానంలో సోమవారం హాజరుపరిచారు. నిందితుడిని పదిరోజుల విచారణ నిమిత్తం అప్పగించాలని కోరగా న్యాయమూర్తి అంగీకరించారు. ఆత్మాహుతి బాంబర్గా మారిన నబీతో కలిసి అతడు కుట్ర చేసినట్లు ఆరోపిస్తూ ఎన్ఐఏ అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. అలీని కశ్మీర్కు తీసుకువెళ్లి లోతుగా ప్రశ్నిస్తామని అధికారులు తెలిపారు. నవంబర్ 10న ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు.

**జసిర్ తండ్రి నిప్పంటించుకుని ఆత్మహత్య!**

మరోవైపు ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు జసిర్తోపాటు అతడి తండ్రి, డ్రైఫ్రూట్స్ విక్రేత బిలాల్ అహ్మద్ వనీని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఆయనను విచారించిన అనంతరం వదిలిపెట్టారు. అయితే, ఆదివారం ఆయన తనకు తాను నిప్పంటించుకోవడంతో తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు.

# మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షపై యూఎన్ స్పందన



వాషింగ్టన్ : మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారని ఆరోపణలపై బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణశిక్ష విధించడంపై ఐక్యరాజ్యసమితి (యూఎన్) స్పందించింది. ఈ తీర్పు బాధితులకు చాలా కీలకమని పేర్కొంది. అయితే షేక్ హసీనాకు మరణశిక్ష విధించడంపై విచారం వ్యక్తం చేసింది. మరోవైపు, షేక్ హసీనా ప్రకటనల గురించి బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆ దేశ మీడియాకు కీలక సూచనలు చేసింది.'మరణశిక్షను వ్యతిరేకిస్తున్నాం' ఎటువంటి పరిస్థితులలోనూ మరణశిక్ష విధించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని యూఎన్ చీఫ్ ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ తెలిపారు. ఇదే వైఖరిని యూఎన్ చీఫ్ అంటోనియో గుటెర్రస్ సైతం వ్యక్తం చేశారని తెలిపారు. "సాధారణ వ్యక్తులైనా, నాయకత్వ స్థానాల్లో ఉన్నవారైనా

**మరణ శిక్ష బాధితులకు కీలకమే... అయినా బాధాకరమని వ్యాఖ్యలు**

అంతర్జాతీయ ప్రమాణాలకు జవాబుదారీగా ఉండాలి. ఎందులోనైనా జవాబుదారీతనం చాలా కీలకం. బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా కేసులో తీర్పు తర్వాత అక్కడి ప్రజలు ప్రశాంతంగా ఉండాలి. అందరూ సంయమనం పాటించాలి" అని యూఎన్ చీఫ్ ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ పేర్కొన్నారు.

**శశిథరూర్ ఏమన్నారంటే?**

మరోవైపు, బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా మరణ శిక్ష విధించడంపై తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. ఇది చాలా తీవ్రమైన పరిణామమని అభిప్రాయపడ్డారు. తాను దేశవిదేశాల్లో ఎక్కడైనా మరణిశిక్ష విధించడాన్ని సమర్థించనని అన్నారు. "మరొక దేశ న్యాయవ్యవస్థ తాలుక అంతర్గత విషయాలపై నేను వ్యాఖ్యానించడం సముచితం కాదు. అయితే షేక్ హసీనాకు మరణిశిక్ష విధించడం తీవ్ర పరిణామం" అని శశిథరూర్ వ్యాఖ్యానించారు.

**మీడియాకు బంగ్లా సర్కార్ వార్నింగ్ :** తనకు మరణ శిక్ష విధించడాన్ని ఖండిస్తూ షేక్ హసీనా విడుదల చేసిన ప్రకటనను ప్రచురించవద్దని మీడియాను బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం హెచ్చరించింది. దోషిగా తేలి, పరారీలో ఉన్న మాజీ ప్రధాని షేక్ హసీనా జారీ చేసిన ప్రకటనలను నివేదించకుండా ఉండాలని అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, ఆన్లైన్ మీడియా సంస్థలకు సూచించింది. హసీనా ప్రకటనలలో హింస, నేర కార్యకలాపాలను ప్రేరేపించి సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ఆదేశాలు ఉండవచ్చని నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ ఓ పత్రికా ప్రకటన రిలీజ్ చేసింది. ఈ క్రమంలో జాతీయ భద్రత దృష్ట్యా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మీడియాను కోరుతున్నట్లు తెలిపింది."కొన్ని మీడియా సంస్థలు దోషిగా తేలిన షేక్ హసీనా పై ప్రకటనలను ప్రచురిస్తున్నాయి. ఆ విషయం తెలిసి నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తీవ్ర ఆందోళన చెందుతోంది. దోషులుగా నిర్ధారణ అయి పరారీలో ఉన్న వ్యక్తుల ప్రకటనలను ప్రసారం చేయడం లేదా ప్రచురించడం సైబర్ సెక్యూరిటీ ఆర్డినెన్స్ నిబంధనలను ఉల్లంఘించడమే. జాతీయ సమగ్రత, మతపరమైన ద్వేషాన్ని, హింసను నేరుగా ప్రేరేపించే కంటెంట్ను తొలగించడానికి లేదా నిరోధించడానికి ఎన్సీఎస్ఏకు అధికారం ఉంది. ద్వేషపూరిత ప్రసంగం, హింసకు పాల్పడమని ఇచ్చిన ప్రకటనను ప్రచురించడం శిక్షార్హమైన నేరం. రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా 10 లక్షల టాకాల వరకు జరిమానా విధించవచ్చు. మేము పత్రికా, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తాం. అయితే దోషులుగా తేలిన వ్యక్తుల హింసాత్మక, రెచ్చగొట్టే ప్రకటనలను మీడియా నివారించాలి. తమ చట్టపరమైన బాధ్యతలను గుర్తుంచుకోవాలి" అని నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తెలిపింది.

**షేక్ హసీనాకు మరణశిక్ష :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు హత్యానేరం కేసులో ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్ సోమవారం మరణ శిక్ష విధించింది. ఇదే కేసులో బంగ్లాదేశ్ మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్కు కూడా మరణ శిక్ష విధించింది. అప్పటి పోలీస్ చీఫ్ చౌధురి అబ్దుల్లాకు ఐదేళ్ల కారాగార శిక్ష వేసింది. మానవత్వం లేకుండా నేరాలకు పాల్పడ్డారన్న అభియోగాల వాదనలు విన్న ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ సోమవారం ఈ తీర్పును వెల్లడించింది.

**ఖండించిన షేక్ హసీనా :** అయితే ఈ తీర్పును షేక్ హసీనా ఖండించారు. ఈ తీర్పు మోసపూరితమైనదని అన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని విమర్శించారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు న్యాయమైన అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. న్యాయమూర్తులు పక్షపాతంగా వ్యవహరించారని అన్నారు. మరోవైపు, షేక్ హసీనాకు మరణశిక్ష విధిస్తూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ స్వాగతించారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని అనే ప్రాథమిక సూత్రాన్ని ఈ తీర్పు ధ్రువీకరించిందని అన్నారు.

# బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదా?

- ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తీవ్ర విచారకరంగా ఉంటోంది
- 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆఫీస్ బేరర్లతో ఖర్గే భేటీ




న్యూఢిల్లీ బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) వెంటనే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈసీ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తీవ్ర విచారకరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఓట్ల చోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రస్తుతం ఎస్ఐఆర్ జరుగుతున్న 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆఫీస్ బేరర్లతో మంగళవారం ఢిల్లీలో ఖర్గే భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్, ఆయా రాష్ట్రాలు/యూటీల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఐసీసీ ఇంఛార్జ్లు, ఏఐసీసీ కార్యదర్శులు, సీఎల్పీ నేతలు పాల్గొన్నారు. ఈ వివరాలతో ఎక్స్ వేదికగా ఖర్గే ఓ ట్వీట్ చేశారు.

**'ఈసీ మౌనంగా సహకరిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది**

'12 రాష్ట్రాలు/యూటీలలో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై మేం పార్టీపరంగా సమీక్ష నిర్వహించాం. ఓటర్ల జాబితా సమగ్రత దెబ్బతినకుండా చూడటానికి మేం కట్టుబడి ఉంటాం. దీనిపై ఎలాంటి సందేహమూ అక్కర్లేదు. ప్రజాస్వామిక సంస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసం సన్నగిల్లుతున్న వేళ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఈసీ నిర్వహిస్తున్న తీరు చాలా బాధ కలిగించేలా ఉంది. ఈ తరుణంలో బీజేపీ కనుసన్నల్లో పనిచేయడం లేదని వెంటనే నిరూపించుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఏ అధికార పార్టీకీ తలొగ్గకుండా, కేవలం భారత ప్రజలకు విధేయతగా ఉంటామని చేసిన రాజ్యాంగ ప్రమాణాన్ని ఈసీ గుర్తుంచుకోవాలి. ఓట్లచోరీకి పాల్పడేందుకు ఒక అస్త్రంగా ఎస్ఐఆర్ ప్రక్రియను బీజేపీ వాడుకుంటోందని మేం బలంగా నమ్ముతున్నాం. ఒకవేళ ఇలాంటి మార్గాన్ని ఈసీ ఎంచుకొని ఉంటే, ఈ వైఫల్యం పాలనాపరమైన అంశానికి పరిమితం కాదు. ఓ తప్పుకు ఈసీ మౌనంగా సహకరిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది' అని ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఒక్క తప్పుడు యత్నం జరిగినా వెలుగులోకి తెస్తాం :** ఖర్గే 'ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీలలో మా కార్యకర్తలు, బూత్ లెవల్ అధికారులు, జిల్లా/నగర/బ్లాక్ స్థాయి అధ్యక్షులు చాలా అప్రమత్తంగా ఉన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏ ఒక్క తప్పుడు ప్రయత్నం జరిగినా, మేం తప్పకుండా వెలుగులోకి తెస్తాం. బోగస్ ఓట్ల చేరికను అడ్డుకుంటాం. వాస్తవిక ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగిపోకుండా చూస్తాం. ప్రజాస్వామిక సంస్థలను దుర్వినియోగం చేసి ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించే యత్నాలను కాంగ్రెస్ అడ్డుకొని తీరుతుంది' అని ఖర్గే స్పష్టం చేశారు.

**బిహార్ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఆరోపణలు :** ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష మహాగఠ్బంధన్ కూటమికి ఘోర పరాజయం ఎదురైంది. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాల్లో 202 స్థానాలు ఎన్డీఏ కూటమి ఖాతాలోకి వెళ్లాయి. మహాగఠ్బంధన్ కూటమికి 35 సీట్లే వచ్చాయి. ఈ కూటమిలోని ఆర్జేడీకి 25 స్థానాలు, కాంగ్రెస్కు 6 స్థానాలు దక్కాయి. నవంబరు 14న ఈ ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బిహార్ ఎన్నికల ఫలితం తనను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. దీనిపై ఇండియా కూటమి లోతుగా సమీక్షిస్తుందని ఆయన వెల్లడించారు. పెద్దఎత్తున ఓట్లచోరీ జరగబట్టే బిహార్లో ఇలాంటి ఫలితం వచ్చిందని, దీనికి మాస్టర్ మైండ్లుగా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి, ఈసీ ఉన్నారంటూ కాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

**ఈ రాష్ట్రాల్లోనే ప్రస్తుతం ఎస్ఐఆర్**

ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న రాష్ట్రాలు/యూటీల జాబితాలో ఛత్తీస్గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బంగాల్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్ ఉన్నాయి. వీటిలో నవంబరు 4న మొదలైన రెండో విడత ఎస్ఐఆర్ ప్రక్రియ, డిసెంబరు 4 వరకు కొనసాగనుంది. ఈ రాష్ట్రాల్లోని 51 కోట్ల మంది ఓటర్లకుగానూ 50.99 కోట్ల మందికి ఎన్యుమరేషన్ ఫామ్లను పంపిణీ చేశామని సోమవారమే ఈసీ వెల్లడించింది. ఈ ప్రక్రియ జరుగుతున్న తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్లలో 2026 సంవత్సరంలోనే అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. అసోంలోనూ వచ్చే ఏడాదే ఎలక్షన్స్ జరగబోతున్నాయి. అందుకే ఈ పర్యవేక్షించేలా పార్టీ క్యాడర్ను సమాయత్తం చేస్తోంది.

# నవంబర్ 30 అమిత్‌షా డెడ్ లైన్

- 12రోజుల ముందే హిడ్మా ఎన్‌కౌంటర్
- లక్ష్యాన్ని ముందే పూర్తి చేసిన బలగాలు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా మృతి చెందారు. చాలాకాలంగా భద్రతా బలగాలకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా ఉన్న హిడ్మాను పట్టుకోవడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల అధికారులకు స్పష్టమైన డెడ్లైన్ విధించినట్లు సమాచారం. నవంబర్ 30లోగా హిడ్మాను పట్టుకోవడం లేదా ఎన్కౌంటర్ చేయాలని కేంద్ర బలగాలకు అమిత్ షా ఆదేశించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో హిడ్మా లక్ష్యంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన బలగాలు అమిత్ డెడ్లైన్ ఇచ్చిన 12రోజుల ముందే హిడ్మా ఎన్కౌంటర్ చేశాయి.ఓ భద్రతా సమీక్షా వేశంలో 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారని వెల్లడించాయి. అయితే ఆ డెడ్లైన్ కన్నా ముందుగానే భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా హతమయ్యాడని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం నక్సల్స్పై జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే వచ్చే ఏడాది మార్చి కంటే ముందుగానే దేశంలో నక్సలిజం అంతమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నాయి. అలాగే భద్రతా దళాలు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాను మట్టుబెట్టిన తర్వాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలుస్తోంది.మావోయిస్టులకు వేరే మార్గం లేదు: బస్తర్ ఐజీ హిడ్మా ఎన్ కౌంటర్ పై బస్తర్ ఐజీ పీ సుందర్ రాజ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సొరంగంలో దాక్కున్నా, ఆకాశంలో దాక్కున్నా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవడం తప్ప మావోయిస్టులకు వేరే మార్గం లేదన్నారు. ఈ ఎన్ కౌంటర్ దండకారణ్య ప్రాంతం లేదా బస్తర్ కు మాత్రమే కాకుండా యావత్ దేశానికి, భద్రతా దళాలకు నిర్ణయాత్మక ప్రయోజనమని అన్నారు."మంగళవారం ఆంధ్రప్రదేశ్ లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్ లో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు. వారిలో ఒకరు మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడు, గతంలో పీఎల్ జీఏ బెటాలియన్ కు కమాండర్ గా పనిచేసిన మద్వి హిడ్మా. ఆరు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఘటనాస్థలిలో పెద్ద మొత్తంలో ఏకే 47 గన్లు, పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం. మావోయిస్టులకు వేరే మార్గం లేదు. లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోవడం తప్ప. లేదంటే తీవ్ర పర్యవసానాలను మావోయిస్టులు చవిచూడాల్సి వస్తుంది." అని సుందర్ రాజ్ వ్యాఖ్యానించారు.

**చిన్నవయసులో మావోయిస్టుగా మారిన హిడ్మా :** 1981లో ఛత్తీస్గఢ్లోని సుక్మా జిల్లా పూవర్తి గ్రామంలో హిడ్మా జన్మించాడు. 17 ఏళ్ల వయసులోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడై పార్టీలో చేరాడు. మురియా తెగకు చెందిన హిడ్మాకు ఆంగ్లం, హిందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉంది. దండకారణ్యంలో పార్టీ శ్రేణుల్ని ముందుండి నడిపించడంలో ఆరితేరాడు. భారీ దాడులకు వ్యూహకర్తగా గుర్తింపు పొందాడు. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా మారాడు. చిన్నవయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్నాడు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశాడు.

**మోస్ట్ వాంటెడ్గా మారిన హిడ్మా :** అడవుల్లోని కేంద్ర బలగాల క్యాంపులపై మెరుపు దాడులు నిర్వహించడంలో నిష్ణాతుడిగా పేరు పొందాడు హిడ్మా. ఈ క్రమంలోనే మిలిటరీ దాడులకు మారుపేరైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్ జీఏ)లో నంబరు 1 బెటాలియన్కు సారథ్యం వహిస్తున్నాడు. ప్రతి భారీ దాడిలో స్వయంగా హిడ్మానే పాల్గొంటాడు. ఈ క్రమంలో కేంద్ర బలగాలకు మోస్ట్ వాంటెడ్గా మారిపోయాడు. గత రెండు దశాబ్దాల్లో ఛత్తీస్గఢ్ దండకారణ్యంలో హిడ్మా ప్రమేయంతోనే చాలా దాడులు జరిగాయి. అనేక ఆపరేషన్లలో హిడ్మా స్వయంగా పాల్గొని 200 మందికి పైగా పోలీసు సిబ్బంది మృతికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమయ్యాడని తెలుస్తోంది.

**హిడ్మా జరిపిన భారీ దాడులు :** 2010లో ఛత్తీస్గఢ్లోని దంతెవాడలో హిడ్మా జరిపిన దాడిలో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీర మరణం పొందారు. 2013లో జైరామ్ ఘాటీలో జరిపిన మెరుపుదాడిలో 27 మంది ప్రాణాలు విడిచారు. అందులో పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారు. 2021లో సుక్మా-బీజాపుర్లో జరిగిన మెరుపుదాడిలో 22 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. ఇలా వందలాది ప్రాణాలు తీయడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా హిడ్మా పాత్ర ఉంది.ఆంధ్రప్రదేశ్లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి .

## ప్రధాని ఎలక్షన్ మోడ్ కాదు ఎమోషనల్ మోడ్

- ప్రధాని మోదీపై శశిథరూర్ మరోసారి ప్రశంసలు
- మరణశిక్ష సరైందేనా? హసీనా కేసుపై కాంగ్రెస్ సీనియర్ నేత స్పందన
- ఏ పార్టీలో ఉన్నావంటూ కాంగ్రెస్ నేతల ఫైర్




న్యూఢిల్లీ : ప్రధాని మోదీ ప్రభుత్వానికి అనుకూల వ్యాఖ్యలు చేస్తూ సొంత పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తాజాగా మరోసారి ప్రధానిని ప్రశంసించారు. సోమవారం ఢిల్లీలో ప్రధాని మోదీ హాజరైన ఓ ప్రైవేటు కార్యక్రమంలో శశిథరూర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు విషయాలపై ప్రధాని మోదీ ప్రసంగించగా అందులోని కొన్నింటిని ఎక్స్ వేదికగా శశిథరూర్ ప్రస్తావించారు. ఎప్పుడూ ఎలక్షన్ మోడ్లో ఉంటానని అందరూ అంటారని తన ప్రసంగంలో ప్రధాని మోదీ వెల్లడించిన అంశాన్ని థరూర్ గుర్తు చేశారు.ప్రజల సమస్యలపై ఎప్పుడూ ఎమోషనల్ మోడ్లో ఉంటానన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. విద్యపై వలసవాదం ప్రభావం గురించి ప్రధాని మోదీ చెప్పిన మాటలను ఈ సందర్భంగా శశిథరూర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్న ఆయన ప్రధాని మోదీకి సంబంధించిన ఫొటోలను సైతం షేర్ చేశారు. థరూర్ చేసిన పోస్టుపై కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. అసలు థరూర్ ఏ పార్టీలో కొనసాగుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.థరూర్ ప్రధానిని ప్రశంసించడం ఇది మొదటిసారి కాదు. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత జరిగిన దౌత్యపరమైన కృషి జాతీయ సంకల్పం, ప్రభావవంతమైన వ్యక్తీకరణకు ప్రధానిని రుజువుగా పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన పరిణామాలు, ఆపరేషన్ సిందూర్తో భారత్ దృఢమైన ప్రతిస్పందనను చాటిచెప్పిందని కేంద్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. ఫిబ్రవరిలో టారిఫ్ల విషయంలో ట్రంప్తో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో మోదీ హుందాగా నడుచుకున్నారని ప్రశంసించారు.మరోవైపు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కు మరణశిక్ష విధిస్తూ.. ఆ దేశ అంతర్జాతీయ నేర ట్రైబ్యునల్ (ఐసీటీ) సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై తాజాగా కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరణశిక్ష విధించడం చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు.విలేకరులతో మాట్లాడుతూ థరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరణశిక్ష విధించడం సరైందని తాను విశ్వసించడం లేదన్నారు. ఏ కేసులో అయినా ప్రతిఒక్కరికీ.. తమని తాము సమర్థించుకుంటూ వాదించే అవకాశం ఉంటుందన్నారు. ఆ తర్వాత ఇలాంటి మరణశిక్ష విధించాలన్నారు. మరో దేశానికి చెందిన న్యాయవ్యవస్థ, అంతర్గత విషయాలపై తాను వ్యాఖ్యానించడం సరైనది కాదన్నారు. కానీ, తాజా తీర్పు చాలా ఆందోళనకరంగా ఉందన్నారు. గతేడాది బంగ్లాదేశ్లో స్వాతంత్ర్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన తెలిపారు. ఇది చివరకు దేశవ్యాప్త ( తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనల నేపథ్యంలో హసీనా తన పదవికి రాజీనామా చేసి.. భారత్కు వచ్చారు. అనంతరం బంగ్లాలో మహ్మద్యూనస్ నేతృత్వంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడింది. స్వదేశంలో జరిగిన ఆందోళనల్లో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారని ఆమెపై కేసులు నమోదయ్యాయి. దీనిపై తాజాగా విచారణ జరిపిన ఐసీటీ హసీనాను దోషిగా తేల్చి.. మరణశిక్ష విధించింది. ఈ క్రమంలో హసీనాను తమకు అప్పగించాలంటూ యూనస్ ప్రభుత్వం భారత్కు విజ్ఞప్తి చేసింది. ఈ తీర్పును హసీనా పక్షపాతం, రాజకీయ ప్రేరేపితమన్నారు

## బంగ్లాదేశ్‌లో భారీ నిరసనలు

- హసీనాకు మరణశిక్ష..పై ప్రజాగ్రహం
- దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు
- అల్లర్లలో ఇద్దరు మృతి పలువురికి గాయాలు



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు స్థానిక 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' మరణ శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ.. హసీనా మద్దతుదారులు బంగ్లాదేశ్లో ఆందోళనలు చేపట్టారు. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అల్లర్లలో ఇద్దరు మృతి చెందగా పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. ఢాకా సహా దేశంలోని పలు ప్రాంతాల్లో ఐసీటీ తీర్పునకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునిస్తూ రెండు రోజులపాటు బంద్ ప్రకటిస్తున్నట్లు అవామీ లీగ్ ప్రకటించింది. దీంతో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో పోలీసులను మోహరించింది.షేక్ హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ ఇల్లు ఉన్న ధన్మొండి 32 సహా పలు ప్రాంతాల్లో హసీనా మద్దతుదారులు రహదారులను దిగ్బంధించి, ఇతర నివాసాలు, దుకాణాల పైకి రాళు రువ్వడంతో వారిని చెదరగొట్టడానికి పోలీసులు సౌండ్ గ్రెనేడ్లు, టియర్ గ్యాస్ను ఉపయోగించాల్సి వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. పోలీసులు నిరసనకారులపై లాఠీ ఛార్జ్ చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**హసీనా ప్రకటనలు ప్రసారం చేయొద్దని మీడియాకు హెచ్చరికలు..**

పరారీలో ఉన్న షేక్ హసీనా సోషల్ మీడియా వేదికగా చేస్తున్న పోస్టులు, ప్రకటనలకు సంబంధించిన విషయాలను ప్రచారం చేయొద్దని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, ఆన్లైన్ మీడియా సంస్థలను హెచ్చరించింది. దేశంలో శాంతిభద్రతల దృష్ట్యా హింస, నేర కార్యకలాపాలను ప్రేరేపించే హసీనా వ్యాఖ్యలను ప్రసారం చేయొద్దని తెలిపింది. ఇవి సైబర్ భద్రతా ఆర్డినెన్స్ నిబంధనల ఉల్లంఘనల కిందకు వస్తాయని పేర్కొంది. అటువంటి వార్తలు ప్రసారం చేసేవారికి రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తామంది.విద్యార్థుల ఆందోళనలతో ప్రధాని పదవి వీడిన షేక్ హసీనా.. గతేడాది ఆగస్టులో బంగ్లాదేశ్ నుంచి భారత్కు వచ్చారు. నాటినుంచి దిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు. స్వదేశంలో ఆందోళనల సమయంలో మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారని ఆమెపై కేసులు నమోదయ్యాయి. వాటిని విచారించిన ఐసీటీ సోమవారం హసీనాను దోషిగా తేల్చింది. ఈ క్రమంలోనే ఆమెకు మరణ శిక్ష విధించింది. ఈ తీర్పును ఆమె ఖండించారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని విమర్శించారు. తనకు వ్యతిరేకంగా తీర్పు వచ్చినందుకు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని తన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీంతో అవామీ లీగ్ పార్టీ మంగళవారం దేశవ్యాప్తంగా బంద్ ప్రకటించింది.

## పాత వాహనదారులకు కేంద్రం షాక్

**వాహనాల ఫీజురూ. 2,500 నుంచి ఏకంగా రూ. 25,000కి పెంపు!**

న్యూఢిల్లీ : పాత వాహన యజమానులకు కేంద్ర ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. దేశవ్యాప్తంగా వాహనాల ఫిట్నెస్ పరీక్ష ఫీజులను భారీగా పెంచుతూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. కొన్ని కేటగిరీలలో ఈ పెంపు పది రెట్ల వరకు ఉండటం గమనార్హం. కేంద్ర మోటారు వాహన నియమాల (ఐదవ సవరణ) కింద చేసిన ఈ మార్పులు తక్షణమే అమల్లోకి వస్తాయని మంత్రిత్వ శాఖ ప్రకటించింది. రోడ్ల పైనుంచి పాత, అసురక్షిత వాహనాలను తొలగించడమే లక్ష్యంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ సవరణలలో అత్యంత ముఖ్యమైన మార్పు వయో పరిమితిని తగ్గించడం. గతంలో 15 ఏళ్లు దాటిన వాహనాలకు అధిక ఫీజులు వర్తింపజేయగా, ఇప్పుడు ఆ పరిమితిని 10 సంవత్సరాలకు తగ్గించారు. అంతేకాకుండా, వాహనాల వయసు ఆధారంగా మూడు కొత్త వర్గాలను ప్రవేశపెట్టారు: 10-15 ఏళ్లు, 15-20 ఏళ్లు, 20 ఏళ్లకు పైబడిన వాహనాలు.



"మరియు, మీరు ఏదైనా కోరుకున్నప్పుడు, దానిని సాధించడంలో విశ్వమంతా మీకు సహాయం చేయడానికి కుట్ర చేస్తుంది."
- పాలో కోయెల్హో



"నేను కలలు కనేవాడిని అని మీరు అనవచ్చు, కానీ నేను ఒక్కడినే కాదు. ఏదో ఒక రోజు మీరు మాతో చేరతారని నేను ఆశిస్తున్నాను. మరియు ప్రపంచం ఒకటిగా జీవిస్తుంది."
- జాన్ లెన్నాన్



"కాబట్టి, ఇది నా జీవితం. మరియు నేను సంతోషంగా మరియు విచారంగా ఉన్నానని మరియు అది ఎలా ఉంటుందో నేను ఇంకా తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నానని మీరు తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నాను."
- స్టీఫెన్ చోబోస్కీ





# బీసీ వ్యతిరేకులకు గుణపాఠం తప్పదు

● పార్టీ పరంగా వద్దు..చట్టపరంగా ఇవ్వాలి ● నమ్మించి మోసం చేశారు - దీనికి తగు గుణపాఠం చెబుతాం
● ఈ నెల 21న దీక్షలు - కలెక్టరేట్ల వద్ద ధర్నా ● బీసీ జాక్ చైర్మన్, ఎంపీ ఆర్. కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : చట్టబద్ధంగా ఇస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు, పార్టీ అధ్యక్షులు పదేపదే ప్రకటించి ఒక సంవత్సరం కాలంగా నమ్మించారు. ఇప్పుడు అది కాదని పార్టీ పరంగా 42% ఇస్తామని ఈరోజు క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గం. బీసీలను నమ్మించి మోసం చేయడం – దగా చేయడం కదా అని బి.సి జాక్ చైర్మన్ ఆర్.కృష్ణయ్య విమర్శించారు. ఈ మోసానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకుంటుందని విమర్శించారు. ఇకముందు జరిగేది యుద్ధమేనని హెచ్చరించారు. రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం మొదటి నుంచే వివిధ పార్టీల మద్దతు ద్వారా పోరాడేతే సాధించే అవకాశం యున్న చిత్తశుద్ధితో ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ నాయకత్వం వహించే ఇండియా కూటమికి లోక్ సభలో 240 మంది ఎంపీలు ఉన్న ఒక్కరోజు పార్లమెంట్ ప్రశ్నించలేదు. అలాగే ప్రధానమంత్రి తో కలిసి చర్చించలేదు.

నిన్న జరిగిన క్యాబినేట్ లో మొదటగా గ్రామా పంచాయితీ ఎన్నికలు జరుపుతాం అని ప్రకటించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు పార్టీపరంగా ఉండవు. పార్టీ పరంగా ఇస్తామని చెప్పడం ఎంతవరకు కూడా సమంజసం కాదు. మార్చి లోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే 3వేల కోట్లు వృథా అవుతాయని ముఖ్యమంత్రి అంటున్నారు. 3 వేల కోట్ల బడ్జెటు కంటే బి.సి రిజర్వేషన్ ముఖ్యం. ఎందుకంటే 3వేల కోట్లను సర్దిచేయడం సులువే కాని 2 కోట్ల మంది బి.సి సమాజం ఎదురుచూస్తున్నా రిజర్వేషన్లను సదరకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. మర్చి లోగా బడ్జెటు ఆగిపోతాయి అన్నారు. మార్చికి ఇంకా 4 నెలలు సమయం యున్నది. హై కోర్టు లో ఉన్న కేసు నెలలోపు పూర్తి అవుతుంది. ఇంతలో అఖిల రాజకీయ పక్షాలతో ప్రధానమంత్రితో చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయవచ్చు. ఇప్పుడు హైకోర్టులో కేసు ఉంది. ఈ కేసు బలంగా ఉంది. ప్రభుత్వం పేరుగాంచిన సీనియర్ ప్రముఖ అడ్వకేట్లు పెట్టి కేసు వాదించాలి. అలాగే 40 బీసీ సంఘాలు కేసు వేశారు. వారి తరుపున ప్రముఖ అడ్వకేట్లను పెట్టి వాదించాలి. అందరి వాదనలు వినాలి. ఎందుకంటే ఈ కేసు బలంగా ఉంది. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా బలమైన పునాదులు యున్నవి. న్యాయపరమైన అడ్డంకులు లేకుండా జనాభా లెక్కలు తీశారు. ఎలాంటి అవరోధాలు లేవు. కేసు వాదనలు సరిగ్గా వినిపిస్తే 100% గెలుస్తుంది. అందుకు చర్యలు తీసుకోవాలి.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు. సుప్రీంకోర్టులో బీసీల కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్‌ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున కోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు.

జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలనీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు.

ఇందుకోసం ఇండియా కూటమిలో యున్న 240 పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్ లో గట్టిగా పోరాడాలి. ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ "బంద్" కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి. అదే విధంగా రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ఎలాంటి ఆధారం లేకున్న ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్ధత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు.

ఈ నెల 21న దీక్షలు – కలెక్టరేట్ల వద్ద ధర్నా

చట్టబద్ధంగానే 42 శాతం బి.సి రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు దీక్షలు జరపాలని పిలుపునిచ్చారు.

# సివిల్స్ ఇంటర్వ్యూ అభ్యర్థులకు ప్రోత్సాహకాలు

● రెండో విడత రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ● తెలంగాణకు చెందిన అభ్యర్థులందరూ అర్హులే
● గతంలో దరఖాస్తు చేసుకోలేని అభ్యర్థులకు అవకాశం ● సింగరేణి సీఎండీ బలరామ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు శుభవార్త. సింగరేణి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంలో భాగంగా సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష ప్రోత్సాహకం కోసం అర్హులైన అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మంగళవారం తెలిపారు. ఈ పథకంలో భాగంగా గతంలో మెయిన్స్ కు ఎంపికై ఇప్పటికే లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందుకున్న వాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని, తెలంగాణకు చెందిన ఇతర అభ్యర్థులు ఎవరైనా ఇంటర్వ్యూలకు ఎంపికైతే వారికి కూడా ఈ ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. సమాచారం లేకపోవడం వల్ల తాము దరఖాస్తు చేసుకోలేదని, సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యామని, తమకు ఆర్థిక ప్రోత్సాహకం అందించాలని పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారని, ఈ నేపథ్యంలో వారికి కూడా అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సంబంధిత అభ్యర్థులు తమ దరఖాస్తులను, వివరాలను ఈ నెల 21వ తేదీ లోపు హైదరాబాద్ సింగరేణి భవన్ లో అందజేయాలని కోరారు. త్వరలో అర్హులందరికీ రెండో విడత లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ యువతకు చేయూతగా రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం..

గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం ద్వారా మొదటగా మెయిన్స్ కు ఎంపికైన 140 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేయగా.. వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూలకు ఎంపికైన 20 మందికి మరో విడతగా రూ.లక్ష చొప్పున సాయం అందించగా.. వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో టాపర్గా నిలిచిన 11వ ర్యాంకర్ కూడా ఇందులో ఉన్నారని వివరించారు. ఈ ఏడాది ప్రిలిమ్స్ పాసైన 202 మందికి ఆర్థిక చేయూత అందించగా.. 43 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని వెల్లడించారు.



# పార్టీ పరంగా ఇచ్చే 42 శాతం భిక్షం మాకొద్దు

● రిజర్వేషన్లు కొలిక్కి రాకుండా స్థానిక ఎన్నికలా? ● ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం
● బీసీలను నమ్మించి మోసం చేస్తే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్తాం ● బీసీ రిజర్వేషన్లపై మొదటి ముద్దాయి కాంగ్రెస్, రెండవ ముద్దాయి బిజెపి ● బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ పరంగా ఇచ్చే బీసీ రిజర్వేషన్ల భిక్షను బీసీ సమాజం అంగీకరించ బోదని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలను ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడతామని బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. హైదరాబాదులోని హోటల్ అభినంద గ్రాండ్ లో ఏర్పాటుచేసిన బీసీ జేఏసీ ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశం లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర మంత్రి పో%శీ%గులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనను తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడకపోతే రాష్ట్రంలో అగ్గిపుట్టిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బిసి జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు. నిన్న సాయంత్రం ఢిల్లీలో కేంద్రమంత్రి బిజెపి నేత కిషన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసిన మూడు గంటల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు వెళ్తామని ప్రకటించడం బట్టి చూస్తే బీసీ రిజర్వేషన్లను ఆటకెక్కించి బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కై అడ్డుకుంటున్నారని అర్థమవుతోందని ఆయన ఆరోపించారు కేంద్రంతో పోరాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పోరాడకుండా పారిపోయిందని, బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించాల్సిన బాధ్యతనుండి తప్పించుకోవడానికి ఒక పథకం ప్రకారం కేంద్ర మంత్రి క్రిషన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారని, బీసీ రిజర్వేషన్ల అంశంలో దీనిని బట్టి మొదటి ముద్దాయి కాంగ్రెస్ పార్టీ అయితే, రెండవ ముద్దాయి బిజెపి పార్టీని ఈ రెండు పార్టీలను బీసీలు బీసీ ద్రోహులుగా ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

3000 కోట్ల రూపాయల నిధులు ఆగిపోతున్నాయి కనుక సర్పంచ్ ఎన్నికలకు వెళ్తాం అంటున్న రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల నలభై వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో 3000 కోట్లు ఒక్క శాతం కూడా కాదని, మెగా కృష్ణారెడ్డికి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంట్రాక్ట్ కంపెనీలకు ఇచ్చిన దాంట్లో 3000 కోట్లు ఆవగింజ కూడా కాదని ఆయన తెలిపారు. 3000 కోట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల మంది బీసీల నోట్లో మట్టి కొట్టిందని, రాహుల్ గాంధీ జపం చేస్తూ 42 శాతం ఇస్తామని జబ్బలు సరుచుకుంటూ తీరా బీసీలను నమ్మించి తడిగుడ్డతో గొంతు కోసి సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని బీసీలను దగా చేసిందని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ గుర్తులు లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలలో 42% పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని, పార్టీ పరంగా ఒకవేళ ఇవ్వాలనుకుంటే తెలంగాణలో జరిగిన కులగనన ఆధారంగా 60 శాతం అయినా ఇస్తామని ప్రకటించాలే కదా అని ఆయన ప్రశ్నించారు. 42 శాతం బీసీలకు ప్రకటించి సగం మంది అగ్రకులాలను ఇండిపెండెంట్ లుగా పోటీ చేయించి అంతిమంగా బీసీలను రాజకీయంగా ఓడించి తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి దాకా రెడ్ల రాజ్యం తీసుకురావాల నే ప్రయత్నంలో భాగంగానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు

రాష్ట్ర ప్రభుత్వ నికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిపై ఒత్తిడి పెంచాలని ఇండియా కూటమి ఎంపీల ద్వారా డిసెంబర్ మొదటివారం నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదించుకోవాలని లేని పక్షంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని అటు కేంద్ర ప్రభుత్వం పైన బీసీల పోరాటం ఉద్ధృతంగా నిర్వహిస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, కోఆర్డినేటర్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, బీసీ నేతలు నందగోపాల్, ఈడిగ శ్రీనివాస్ గౌడ్, నరసింహ నాయక్, గొడుగు మల్లికార్జున్ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, ఉదయనేత, మల్లికార్జున యాదవ్, పానుగంటి విజయ్, గూడూరు భాస్కర్ మేరు, నరసింహ చారి, లచ్చ గౌడ్, కవుల జగన్నాథం, కవిత, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నిర్లక్ష్యం.. విద్యుత్ ప్రమాదానికి పెద్ద ముప్పు

● కరెంటు సరఫరాపై అప్రమత్తత తప్పనిసరి ● తెగిన విద్యుత్ తీగలతో తస్మాత్ జాగ్రత్త ● కార్యాలయాలు, ఇళ్లల్లో ఎర్తింగ్ తప్పనిసరి ● ఇనుప స్తంభాలకు దూరం ఉండండి ● తెలంగాణ విద్యుత్తు ప్రధాన భద్రతాధికారి కే. నందకుమార్ సూచన
● విద్యుత్ ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ పాటు పడాలని హితవు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : చిన్న నిర్లక్ష్యం.. విద్యుత్ ప్రమాదానానికి పెద్ద ముప్పు అని తెలంగాణ విద్యుత్తు ప్రధాన భద్రతాధికారి (సీఈఐజీ) కే నందకుమార్ తెలిపారు. నందకుమార్ ప్రస్తుతం టీజీఎస్పీడీసీఎల్‌లో చీఫ్ ఇంజినీర్ ప్రాజెక్ట్స్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో " విద్యుత్ భద్రత నియమాల" పై మంగళవారం నాడు సిఈఐజి ఆఫీసులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కే నందకుమార్ విద్యుత్ కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదాల్లో 90 శాతం జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. విద్యుత్ ప్రమాదాల నివారణ కు ప్రతి ఒక్కరూ పాటు పడాలని హితవు చెప్పారు. విద్యుత్ భద్రత నియమాలు గురించి వివరించారు. విద్యుత్ సిబ్బంది కరెంటు విషయంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని తడిసిన గోడల వద్ద స్విచ్ బోర్డులను ముట్టుకోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తాయని నందకుమార్ తెలిపారు. తడి చేతులతో కరెంట్ పరికరాలు ముట్టు కోవద్దని, వర్షం పడినప్పుడు రైల్వే విద్యుత్ లైన్ల కిందకు గొడుగులతో వెళ్లొద్దని హితవు పలికారు. ప్రస్తుతం వానలు కురుస్తుండడంతో కరెంటు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. ఏమరుపాటుగా ఉంటే మొదటికే మోసం వస్తుందని హెచ్చరించారు. కరెంటు తీగలు, ఇనుప స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, ఇళ్లల్లో స్విచ్ బోర్డులు , అలాగే బాత్ రూం లలో వేడి నీటి కోసం వినియోగించే గీజర్లు, ఇళ్లలో బోరు, సంపు మోటారు ఇలా విద్యుత్ సరఫరా పరంగా వేటితోనూ నిర్లక్ష్యంగా ఉన్నా. ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదముందని హెచ్చరించారు. ఇటు విద్యుత్ పరంగా కార్యాలయాలు, ఇళ్లలో లోడు కు తగినట్లు ఎర్తింగ్ ఉండేలా చూడాలని సిబ్బందికి నందకుమార్ సూచించారు. ఎర్తింగ్ కారణంగా షార్ట్సర్క్యూట్ ప్రమాదాల తీవ్రత తగ్గుతుందన్నారు. అతుకులతో కూడిన వైరింగ్ను తొలగించి కొత్తవి బిగించుకోవడం శ్రేయస్కరమని ఆయన చెప్పారు. వర్షాలు పడినప్పుడు ఇనుప విద్యుత్ స్తంభాలు ముట్టుకోద్దని ఆయన సూచించారు. కరెంట్ వైర్లతోపాటు కుప్పలుగా ప్రైవేట్ తీగల్లో ఏ తీగ నుంచైనా ఎర్తింగ్ వస్తే కరెంట్ షాక్ తగిలే ప్రమాదముందన్నారు. ఇళ్లల్లో చాలామంది ఐరన్ తీగలను బట్టలు ఆరేసేం దుకు వినియోగిస్తుంటారని ప్రమాద వశాత్తూ ఆ తీగలకు ఎక్కడైనా విద్యుత్ వైర్ తగిలినా మొత్తం షాక్ కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఐ. రాజు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టుల రాష్ట్ర అధ్యక్షుడు జిసి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సలహాదారుడు , మాజీ ఎలక్ట్రికల్ లైసెన్స్ ఇన్ బోర్డ్ సభ్యుడు నక్క యాదగిరి, బోర్డు సభ్యులు నేమాల బెనర్జీ , నామిని వెంకటేష్, .రాజు మహారాజ్, చిన్న పుల్లారావు, రాఘవేంద్రరావు, విజయ పాల్ రెడ్డి , రాజేష్, నర్సింగ్ రావు, నాగయ్య, మహేష్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంఘ విద్రోహులను శిక్షించాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జేఎన్టీయూ యూనివర్సిటీలో అక్రమంగా ఉంటూ, అనేక సంఘ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతూ , యూనివర్సిటీ కి సంబందించిన అనేక విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకుంటున్న నాన్ బోర్డర్ అయిన శాడగొండ కరుణాకర్ రెడ్డి అనే వ్యక్తిని యూనివర్సిటీ లోకి రాకుండా కట్టడి చేయాలని , యూనివర్సిటీ నుండి తరిమేయ్యాలని గౌరవనీయులైన జేఎన్టీయూ హెచ్ వీసి, రిజిస్ట్రార్, రెక్టార్ లకు వినతి పత్రం ఇస్తూ కంప్లైంట్ చేయడం జరిగింది. తన భార్య కాలేజ్ లెవెల్ టాపర్ అయితే దాన్ని యూనివర్సిటీ టాపర్ గా దొంగ దారిలో సర్టిఫికెట్ ప్రొడ్యూస్ చేసి, దాన్ని పెట్టి కొతారి ఫెలోషిప్ తెచ్చుకుని, ఆ వచ్చిన ఫెలోషిప్ తో మొదట ఉస్మానియా యూనివర్సిటీ లో అడ్మిషన్ తెచ్చుకుని, తన భార్యకు ఆరోగ్య కారణాలను చూపి, తమ ఇల్లు జేఎన్టీయూ కి దగ్గర అని చెప్పి, జేఎన్టీయూ కి పీహెచ్డీ అడ్మిషన్ మార్పించుకుని,అప్పటి కొంత మంది అధికారుల అండదండలతో , అక్రమ పద్ధతుల్లో యూనివర్సిటీ లోపలున్న రీసెర్చ్ స్కాలర్స్ క్వార్టర్స్ లోకి మారి, ఆ తరువాత ఫ్యాకల్టీ క్వార్టర్స్ లోకి , చివరకు తన భార్య పీహెచ్డీ అయిపోయి ఎన్నో నెలలు గడుస్తున్నా క్వార్టర్స్ ఖాళీ చేయకుండా వాళ్ళతోని, వీళ్ళతోని ఫోన్లు చేయించుకుని, ఇంకా ఇక్కడే తిష్ట వేసి, సంబంధం లేని అంశాల్లో తలదూరుస్తూ, అటు ఫ్యాకల్టీని, ఇటు స్టూడెంట్స్ ని, అధికారులను సతాయిస్తూ సంఘ విద్రోహ శక్తిగా మారిన శాడగొండ కరుణాకర్ రెడ్డి ని వెనువెంటనే క్వార్టర్స్ ఖాళీ చేయించి, యూనివర్సిటీ నుండి మెడ బట్టి గెంటేయాలని, అవసరమైతే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం లో తాను బీఆర్ఎస్ మనిషనని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నేను కాంగ్రెస్ కార్యకర్తనని, అక్కడక్కడ ప్రజాప్రతినిధులతో దిగిన ఫోటోలను పోస్టు చేస్తూ, స్టేటస్ లు పెట్టుకుంటూ, సోషల్ మీడియాలో తనని తాను లీడర్ గా ఫేక్ ప్రచారం చేసుకుంటున్న, యూనివర్సిటీ లో చాలా మందిని బ్లాక్ మెయిల్ చేస్తూ, డబ్బులు దండుకుంటున్న, పిలవని ప్రతి కార్యక్రమాలకు వస్తూ, బెదిరింపులకు, వసూళ్లకు పాల్పడుతున్న, బయట ప్రయివేటు మరియు అనుబంధ కాలేజీల్లో జేఏసీ పేరుతో, గౌరవ అధ్యక్షుడు అనే పేరుతో, ఇంకా రకరకాల స్వంతగా సృష్టించుకున్న, యూనివర్సిటీ కి ఎటువంటి సంబంధం లేని, యూనివర్సిటీ నుండి ఎటువంటి గుర్తింపు లేని సంఘాలు, అసోషియేషన్లు, గ్రూపులు, ఆర్గనైజేషన్ ల పేర్లతో, బ్యూరోక్రాట్లకు వాట్సాప్ లో మెసేజులు, వివిధరకాల లెటర్లు ఇస్తూ, ధర్నాలు, బందులు, ఘోరావులు, రాస్తా రోకోలు, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ, చేయిస్తూ యూనివర్సిటీ అకడమిక్ వాతావరణాన్ని, కల్చర్ ని ధ్వంసం చేస్తున్న ఈ చీడ పురుగుని, కరడుగట్టిన బ్లాక్ మెయిలరని, వెంటనే యూనివర్సిటీ నుండి బయటకు పంపాలని తద్వారా ఒక ప్రశాంతమైన చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని అధికారులను కోరడం జరిగింది.

అదే విధంగా వాడికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించే ఇతర వ్యక్తులు వాళ్ళు అధికారులైనా, ఫ్యాకల్టీ అయినా, విద్యార్థులైనా, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఎవరైనా వాళ్లను కూడా కఠినంగా శిక్షించాలని కోరడం జరిగింది.

ఈ విషయంలో మీడియా మిత్రులు పూర్తి నిష్పక్షపాతంతో వ్యవహరించాలని , విద్యార్థులు, సిబ్బంది, యూనివర్సిటీ అభివృద్ధి కోణంలో సహకరించాలని కోరడం జరిగింది.

## కేంద్రం జంగిల్ రాజ్ పరిపాలనకు పరాకాష్ట

హిడ్మా ఎన్ కౌంటర్‌పై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్?కౌంటర్ పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరరావు స్పందించారు. మావోయిస్టులను చంపుకుంటూ పోవడమంటే మానవ హననం తప్ప మరొకటి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు జంగిల్ రాజ్ పరిపాలనకు ఇది పరాకాష్ట అని విమర్శించారు. ఈ మేరకు ఇవాళ ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన.. కేంద్ర ప్రభుత్వ జంగిల్ రాజ్ పరిపాలనలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల పోలీసులు కూడా పావులుగా మారారని ధ్వజమెత్తారు. ఇవాళ మారేడుమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్‌కౌంటర్?తో పాటు గతంలో మావోయిస్టులపై జరిగినవన్నీ ఫేక్ ఎన్‌కౌంటర్స్ అని ఆరోపించారు. బూటకపు ఎన్ కౌంటర్స్‌తో మనుషులను చంపుకునే వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదని, మావోయిస్టులు ఏద్కెన నేరాలు చేసివుంటే వారిని అరెస్టు చేసి చట్టభద్దంగా విచారణ జరిపించాలని ఇలాంటి ఫేక్ ఎన్‌కౌంటర్‌లు చేయడం విచారణకరమని అన్నారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై విచారణ జరిపించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# అందెశ్రీ నేపథ్యం అద్భుత ఘట్టం

● సమాజ హితం కోసం పనిచేసిన అందెశ్రీ
● భావితరాలకు ఆత్మబంధువు అందెశ్రీ ● అందెశ్రీని ఆదర్శంగా తీసుకోవాలి ● నేను సరస్వతి కాలి అందె అంద అందెశ్రీ
● అందెశ్రీ తెలుగు కవుల్లో ఆయన ప్రత్యేకత వేరు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జ్ఞాన సరస్వతి " కాలి అందే" జారిపడి అందెశ్రీగా ఓరుగల్లులో ఉదయించిందని, పశువుల కాపరిగా ఉన్న కవి కాళిదాసుని అనుగ్రహించిన కాళికాదేవి అందెశ్రీ నోట కూడా బీజాక్షరాలు రాసి ఉంటుందని, కవిత్వాన్ని ఉపాధిగా కాకుండా ఉద్యమ శ్వాసగా, సమాజమే ధ్యాస గా, జన గుండెల్లో నినదించి, చైతన్యాన్ని బాటలై,పాటలై రాసిన అందెశ్రీ గొప్ప కవి అని, జాతీయ తెలుగు సారస్వత కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ రవీంద్ర భారతి సమావేశ మందిరంలో 108 మంది కవులతో– మహాకవి, లోక కవి అందెశ్రీ యొక్క నివాళి కార్యక్రమాన్ని, కవి సమ్మేళన సందర్భంగా పాల్గొని మాట్లాడారు. అందెశ్రీ అనేది ఒక పదం కాదని, కోట్ల మందికి స్ఫూర్తినిచ్చిన పథం అనీ, విలువల బుద్ధిని, జ్ఞాన సిద్ధిని అందించిన గొప్ప ప్రబంధం అనీ, ఖండాల నదులన్నీ దాటినవాడు జీవిత సాగరాన్ని దాటడానికి పలు అడ్డంకులు పడి, నవ్య తేజమై తొందరపడి దివిని చేరాడు అని కేశిరాజు రాంప్రసాద్ అన్నారు.

భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ గొప్ప వ్యక్తిత్వానికి నిలువెత్తు ప్రతీక అందెశ్రీ అని కొనియాడారు, పూల తోట, అందెల సవ్వడి అనే పుస్తకాలకు ఆయన రచయిత అనే పేరు లేకుండానే ముద్రించుకోవడం జరిగింది. దీనిని బట్టి చూస్తే సమాజంలో పేరు పొందాలని ఆకాంక్ష లేని వ్యక్తిగా వారు కనబడతారు. ప్రముఖ ప్రజాకవి ప్రజావాగ్గేయకారులు శ్రీ జయరాజు మాట్లాడుతూ వారి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారి రాసినటువంటి పాటలను కమ్మని గొంతుతో ఆలపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ కవులకు ఎనలేని గౌరవాన్ని తీసుకొచ్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి రామోజీ బాలా చారి మాట్లాడుతూ కవి కృషివలుడు గొప్ప కవి, గోదావరి నీళ్ళ కవి అని వారితో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సభాధ్యక్షుడు రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి అమూల్యమైనటువంటి గీతాలు అందించినటువంటి వ్యక్తి అందెశ్రీ అని అన్నారు. ఈ కార్యక్రమము తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలుగు భాషా చైతన్య సమితి, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ విభాగం, కుసుమ ధర్మన్న కళా పీఠం, పాలడుగు నాగయ్య కళా పీఠం లక్ష్యసాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 108 మంది కవులతో అందెశ్రీ కి కవిత నీరాజనం నివాళి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞా రాజు, బడే సాహెబ్, కలిదిండి విశ్వనాథరాజు, గజవెల్లి సత్యనారాయణ, గంటా మనోహర్ రెడ్డి, పాలడుగు సరోజినీ దేవి, డాక్టర్ రాధాకుసుమ, డాక్టర్ ఎడ్ల కలేష్ , ఎల్.జగన్ ఎంతోమంది ప్రసిద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గిగ్ వర్కర్లకు ఇస్తున్నట్లే

# మాకు ఉద్యోగ భద్రత ఇవ్వండి

● ఇందుకోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయండి
● సీఎంకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ లేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గిగ్ వర్కర్ల కోసం ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, అదే గౌరవాన్ని ప్రభుత్వానికి వెన్నుముక అయిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఇచ్చి సమాన పనికి సమాన వేతనం అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో తెలంగాణ స్టేట్ జెఏసి కమిటీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ మంగళవారం విజ్ఞప్తి చేసింది. పదేళ్ల నుంచి పదిహేనేళ్ల వరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయి పనితో సేవ చేస్తున్న ఐదు లక్షల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో మాత్రం ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ స్టేట్ జెఏసి కమిటీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రాజమ్మద్ మరియు రాష్ట్ర కార్యవర్గం పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లింది. ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను పూర్తిగా రద్దుచేయాలని, ఏజెన్సీల దోపిడీని ఆపేందుకు ప్రభుత్వం స్వంతంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆరోగ్య భద్రత ఈఎస్ఐ, ఈపీఎఫ్ ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం , కోర్టు తీర్పు వెంటనే అమలు చేయాలని, మరణించిన ,రిటైర్ అయిన ఉద్యోగుల కుటుంబాలకు భద్రతా పథకాలు ఇవ్వాలని కోరారు. వేతనాలు ఆలస్యం కాకుండా నెలనెలా చెల్లింపు వ్యవస్థ అమలు చేయాలని, ఏజెన్సీల అవినీతి విచారణ చేసి లైసెన్సులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇద్దరికీ భద్రత ఇస్తేనే ఇది నిజమైన సంక్షేమ ప్రభుత్వం అవుతుందని గుర్తించాలన్నారు. తద్వారా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు న్యాయం కోరుతున్నాం, గౌరవం కోరుతున్నాం, భద్రత కోరుతున్నాం , దీనిపై సీఎం గా మీరు సత్వరమే చర్య తీసుకోవాలని పులి లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రాజమ్మద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ దఫ్తరులలో వెన్నుముకలా పనిచేస్తున్న లక్షలాది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు హృదయవిదారకంగా ఉన్నాయన్నారు. సేవలందిస్తూనే మరణించిన ఉద్యోగుల కుటుంబాలు రోడ్డుపై పడుతున్నాయన్నారు. సంవత్సరాల తరబడి ప్రభుత్వంలో పనిచేసి మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి కూడా సహాయం లేదన్నారు. ఏజెన్సీ నుంచి కూడా ఒక్క రూపాయి లేదని పేర్కొన్నారు. సర్కారీ పనులు చేస్తూ జీవితాన్ని అర్పించినా పెన్షన్ లేదు, గ్రాట్యుటీ లేదు, భద్రతా పథకాలు లేవు అని దీనిపై చర్యలు తీసుకోండని విన్నవించారు. సీఎం కు లేఖ రాసిన వారిలో జనరల్ సెక్రటరీలు దోయిపతి శ్రీధర్, దుర్గం శ్రీనివాస్, ట్రెజరర్ కే. సంతోష్ కుమార్, ఎం. జగదీష్ కూడా ఉన్నారు.



# జనసంక్షోభంలో జపాన్ దేశం

## భారీగా తగ్గుతున్న సంతానోత్పత్తి - పెరుగుతున్న వృద్ధులు

## ఇళ్లన్నీ ఖాళీ.. అవుతుండటంతో ఫ్రీగా ఇచ్చేయడానికి సిద్ధమవుతోన్న ప్రభుత్వం

*జపాన్‌లో జనాభా సమస్య రోజురోజుకు ముదురుతోంది. 2024లో జననాల రేటు 5శాతం తగ్గి 7,20,988 గా నమోదైంది. 1899 తర్వాత ఇంత తక్కువ జననాలు నమోదవడం ఇదే తొలిసారి. మరోవైపు వృద్ధుల సంఖ్య పెరిగిపోవడంతో పని చేసే వయస్సులో ఉన్న జనాభా గణనీయంగా తగ్గుతోంది. దీని ప్రభావంగా పన్ను ఆదాయం తగ్గిపోతోంది. జననాల సంఖ్య తగ్గడం ఇది వరుసగా తొమ్మిదో ఏడాది కావడం ఆందోళన కలిగించే అంశం. జననాల రేటును పెంచేందుకు అక్కడి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోంది. అయినా జపాన్ యువత వివిధ కారణాలతో పెళ్లి, పిల్లల విషయంలో ఆలస్యం చేస్తోంది. దీంతో ప్రపంచంలోనే జపాన్ అత్యల్ప బర్త్ రేట్ను నమోదు చేసింది. పిల్లలు కావాలని కోరుకునే యువ కుటుంబాలకు ఆర్థికంగా సహాయం అందించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చీఫ్ క్యాబినెట్ కార్యదర్శి యోషిమాసా హయాషి అన్నారు. అటు జపాన్లో విదేశీయులు కూడా భారీగానే తగ్గుతున్నారు. జపాన్ యువ విదేశీయులను తమ శ్రమ వనరుగా మార్చుకుంది. కానీ ప్రభుత్వం కఠినమైన వలస విధానాన్ని కొనసాగించింది. ప్రస్తుతం విదేశీ కార్మికులను తాత్కాలిక ప్రాతిపదికన మాత్రమే అనుమతిస్తోంది. దీంతో ఆ దేశంలో విదేశీయుల జనాభా కూడా గణనీయంగా తగ్గినట్లు తాజాగా వెలువడిన డేటాలో తేలింది.*

జపాన్.. ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటి. పంటలు పండించే విధానం నుంచి స్పేస్ టెక్నాలజీ వరకు చాలా అడ్వాన్స్ డ్ గా ఉన్నారు. కానీ, ఆ దేశం ఓ విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటుంది. చాలా గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. రోజు రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో ఖాళీ అవుతున్న ఇళ్ల సంఖ్య పెరిగిపోతోంది. జపనీస్ గ్రామాల మీదుగా ప్రయాణాలు కొనసాగిస్తున్న సమయంలో చాలా చోట్ల పడావుపడ్డ ఇళ్లు, దుమ్ముకొట్టుకుపోయిన కిటికీలు, పిచ్చి మొక్కలతో నిండిన భవనాలు దర్శనం ఇస్తున్నాయి. చాలా చోట్ల ఎవరూ నివసించని ఇళ్లు కనిపిస్తున్నాయి. ఇంతకీ ఎందుకు ఇళ్లు ఖాళీ అవుతున్నాయంటే.



**జపాన్‌లో 10 మిలియన్ల ఖాళీ ఇళ్లు**

ప్రస్తుతం జపాన్లో దాదాపు 10 మిలియన్ల ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. కొన్ని దేశాల జనాభాతో పోల్చితే ఈ సంఖ్య ఎక్కువ కావడం విశేషం. ఈ సంఖ్య త్వరలో 11 మిలియన్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంటే.. ప్రస్తుతం జపాన్ లో ఉన్న అన్ని ఇళ్లలో ఖాళీ ఇళు ఏకంగా 14 శాతం ఉన్నాయి. ఇంతకీ జపాన్ లో పలు గ్రామాలు, పట్టణాలు ఎందుకు ఖాళీ అవుతున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**జనాభా పెంపుదల కోసం భారీ నిధులు**

ప్రధాని ఇషిబా జనాభా పెంపునకు చిల్డ్రన్ కేర్ పాలసీ కింద 3.6 ట్రిలియన్ యెన్ కేటాయించారు. ఈ నిధులను పిల్లల్ని కనడానికి ఆసక్తిగా ఉన్న పెద్దలకు, చిల్డ్రన్ కేర్ వర్కర్స్ కోసం ఉపయోగిస్తున్నారు.అయినా వివాహాలపై యువత ఆసక్తి లేకపోవడం, పెళ్లైనప్పటికీ పిల్లలను కనడంపై సుముఖంగా లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

**ఆర్థిక సంక్షోభానికి దారి**

ప్రభుత్వం జననాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్నా, ఆర్థికంగా అది సాధ్యం కాని పరిస్థితి. అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రకారం జపాన్ పబ్లిక్ రుణాలు జీడీపీ కంటే 232.7% అధికంగా ఉన్నాయి. ఇది దేశ ఆర్థిక స్థిరత్వానికి భారీ ముప్పుగా మారింది.

**ప్రపంచ వ్యాప్తంగా జనాభా తగ్గుదల ట్రెండ్**



జపాన్ లాగే, ఇతర దేశాలు కూడా జనాభా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. దక్షిణ కొరియాలో 9 ఏళ్లుగా తగ్గిన జననాల రేటు ఈ ఏడాది స్వల్పంగా పెరిగింది. కానీ 0.75% మాత్రమే అధికం.ఫ్రాన్స్లో 2023 నుంచి జననాల రేటు గణనీయంగా పడిపోయింది. గత 50 ఏళ్లలో ఇది కనీవినీ ఎరుగని స్థాయిలో ఉంది.చైనా మూడు సంవత్సరాలుగా జననాల రేటు తగ్గుదల నమోదు చేస్తోంది. ఈ పరిణామాలు చూస్తుంటే, జనాభా తగ్గుదల ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కంపెనీల దివాలా**

1995లో అత్యధికంగా పనిచేసే జనాభా ఉన్న జపాన్ ఇప్పుడు లేబర్ మార్కెట్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. నిరుద్యోగ రేటు 2.4% ఉండగా, ఇది 2040 నాటికి 3% వరకు పెరుగుతుందని అంచనా. రిక్రూట్ వర్కర్స్ ఇన్స్టిట్యూట్ లెక్కల ప్రకారం, 1.1 కోట్ల ఉద్యోగుల కొరత ఏర్పడే అవకాశం ఉంది.2024లో 342 కంపెనీలు దివాలా తీసా యి. కార్మికుల కొరతే ప్రధాన కారణమని టెయికోకు డేటా బ్యాంక్ వెల్లడించింది.

**సోషల్ సెక్యూరిటీ భారం పెరుగుతున్న పరిస్థితి**

రిటైర్మెంట్ వయస్సు దాటిన జనాభా పెరుగుతుండటంతో సోషల్ సెక్యూరిటీ వ్యయం భారీగా పెరిగింది. ప్రస్తుతం ప్రభుత్వం 253 బిలియన్ డాలర్లను కేటాయిస్తోంది. ఇది 10 ఏళ్ల క్రితం కంటే 20శాతం అధికం. పెన్షన్ వ్యవస్థలో చెల్లించేవారి సంఖ్య 30 లక్షలు తగ్గింది, కానీ పెన్షన్ పొం దే వారి సంఖ్య 40శాతం పెరిగి ంది. 2023లో దేశ జనాభా లో జపనీయుల సంఖ్య 5.50 లక్షల వరకు తగ్గింది. 202 4 జనవరి 1నాటికి అక్కడి జనాభా 12 కోట్ల 49 లక్ష లే ఉంది. గతేడాది 7 ల క్షల 30వేల మంది జన్మి ంచారు. 15 లక్షల 80 వేల మంది మృతి చెందినట్లు మంత్రిత్వ శాఖ డేటా వెల్లడించింది.వివిధ దేశాల నుంచి 3 లక్షలకుపైగా (11.01 శాతం) విదేశీ యులు జపాన్కి వలస వచ్చారు. తద్వారా విదేశీయుల సంఖ్య 33 లక్షల 23 వేల కు చేరింది. విదేశీ నివాసితుల సంఖ్య పెరగడం వరుసగా ఇది రెండోసారి. 2009 నుంచి జనాభా తగ్గుదల ప్రారంభమై నిరంతరం క్షీణిస్తోంది. దేశంలో మరణాల సంఖ్య అత్యధి కంగా ఉంది. నవజాత శిశువుల సంఖ్య మరింతగా తగ్గింది. టో క్యో, కనగావా, ఒసాకా, ఐచి, సైతామా, చిబా, హ్యోగో, ఫు కుయోకా ప్రిఫెక్చర్ నగరా ల్లో దేశం మొత్తం జనాభా లో సగానికిపైగా నివసిస్తు న్నారు. పెద్ద నగరాలైన వీటిలో జనాభా గణనీయంగా తగ్గుతోంది.




**రికార్డు స్థాయిలో అతిపెద్ద పతనం**

1950లో ప్రభుత్వం పోల్చదగిన డేటాను సేకరించడం ప్రారంభించింది. అప్పటి నుంచి ఇది రికార్డు స్థాయిలో అతిపెద్ద పతనం అని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. మరోవైపు జననాల రేటును పెంచేందుకు అక్కడి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా అందిస్తోంది. అయినా కూడా జపాన్ యువత పలు కారణాలతో పెళ్లి, పిల్లల విషయంలో మరింత ఆలస్యం చేస్తోంది. దీంతో ప్రపంచంలోనే జపాన్ అత్యల్ప బర్త్ రేట్ ను నమోదు చేసినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి.

**యువ కుటుంబాలకు ఆర్థిక సహాయం**

మరోవిషయం ఏంటంటే పిల్లలు కావాలని కోరుకునే యువ కుటుంబాలకు ఆర్థికంగ సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చీఫ్ కేబినెట్ కార్యదర్శి యోషిమాసా హయాసి తెలిపారు. జపాన్ లో విదేశీయులు కూడా భారీగానే తగ్గుతున్నారు. జపాన్ యువ విదేశీయులకు తమ శ్రమ వనరుగా మార్చుకుంది. కానీ ప్రభుత్వం కఠినమైన వల విధానాన్ని కొనసాగిస్తోంది. దీంతో ప్రస్తుతం విదేశీ కార్మికులను తాత్కాలిక ప్రాతిపదికన మాత్రమే అక్కడికి అనుమతిస్తోంది. దీంతో ఆ దేశంలో విదేశీయుల జనాభా కూడా గణనీయంగా తగ్గినట్లుగా తాజాగా వెలువడిన డేటాతో స్పష్టం అయ్యింది.

**జనాభా తగ్గుదల**

*జనాభా తగ్గుదల వెనుక కారణాలు : నిరుద్యోగం, అధిక జీవన వ్యయం, మహిళలపై వివక్ష, పెరిగిన పని ఒత్తిడి, వివాహాలపై యువత ఆసక్తి లేకపోవడం ఈ పరిస్థితులు కొనసాగితే 2060 నాటికి జపాన్ జనాభా 8.67 కోట్లకు తగ్గిపోవచ్చని అంచనా. వెనుక కారణాలు : నిరుద్యోగం, అధిక జీవన వ్యయం, మహిళలపై వివక్ష, పెరిగిన పని ఒత్తిడి, వివాహాలపై యువత ఆసక్తి లేకపోవడం ఈ పరిస్థితులు కొనసాగితే 2060 నాటికి జపాన్ జనాభా 8.67 కోట్లకు తగ్గిపోవచ్చని అంచనా.*

**వివాహాలపై తగ్గుతున్న ఆసక్తి..**

జనాభా తగ్గుదలకు యువత వివాహాలపై ఆసక్తి చూపకపోవడమే కారణమని తెలుస్తోంది. పెళ్లైనా పిల్లలను కనకపోతుండటంతో జనాభా భారీగా తగ్గుతోంది. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, అధిక జీవన వ్యయం, మహిళల పట్ల వివక్ష తదితర సమస్యలు అక్కడి ప్రజలను వేధిస్తున్నాయి. వివాహం చేసుకుని సంతానాన్ని కనే వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నా యువత నిర్ణయాల్లో పెద్దగా మార్పు రావట్లేదు.అందుకే ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య భారీగా తగ్గిందని.. నవజాత శిశువుల సంఖ్య దేశ వ్యాప్తంగా నామమాత్రంగానే ఉంటోందని అధికారులు చెబుతున్నారు. 2050 నాటికి 40శాతం మేర జనాభాను జపాన్ కోల్పోయే ప్రమాదం ఉందని నివేదిక తేటతెల్లం చేస్తోంది.

**నాలుగు రోజుల పని**

జపాన్ తన శ్రామిక శక్తిని ,సామాజిక మౌలిక సదుపాయాలను నిలబెట్టుకోవడంలో పెరుగుతున్న ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో టోక్యో మెట్రోపాలిటన్ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తీవ్రతరం అవుతున్న జనాభా సంక్షోభంతో టోక్యో మెట్రోపాలిటన్ ప్రభుత్వం తన ఉద్యోగులకు నాలుగు రోజుల పనిదినాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది పని, వ్యక్తిగత జీవితం బ్యాలెన్స్ చేసేందుకు, జపాన్ లో తగ్గుతున్న జననాల రేటును పెంచేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యోగాలు చేసే పేరెంట్స్ మద్దతుగా ఈ ఫ్యాసిలిటీ కల్పించారు. దీంతో పాటు పిల్లల సంరక్షణ పాక్షిక సెలవు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ఉద్యోగం చేస్తున్న పేరెంట్స్ రోజువారీ పనిగంటల్లో రెండు గంటలు మినహాయింపు ఉంటుంది. ఇది పిల్లల ఆలనాపాలన చూసేందుకు వినియోగించాలి.

**వృద్ధులే అధికం**

దేశంలో వంద ఏళ్లు దాటిన వృద్ధుల సంఖ్య లక్ష దాటినట్లు ప్రభుత్వం వెల్లడించింది. వరుసగా 55వ సంవత్సరం ఆ దేశం కొత్త రికార్డును నమోదు చేసింది. సెప్టెంబర్లో శతాధిక వృద్ధుల సంఖ్య 99,763 మందికి చేరుకున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి వెల్లడించారు. అయితే దీంట్లో 88 శాతం మంది మహిళలే ఉండడం గమనార్హం. జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండటంతో మరణాల రేటు 1.8% పెరిగి 16 లక్షలకు చేరుకుంది.ఈ పరిస్థితిని నియంత్రించేందుకు జపాన్ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నా ప్రయోజనం లేకుండా పోతోంది. అత్యధిక కాలం జీవిస్తున్న వారి సంఖ్య జపాన్లో అధికం. ఆ లిస్టులో జపాన్ టాప్లో ఉంటుంది.1963లో శతాధిక వృద్ధులను లెక్కింపు చేయడం మొదలుపెట్టారు. ఆ సమయంలో 153 మంది వందేళ్లు దాటిన వాళ్లు ఉన్నారు. 1981లో ఆ సంఖ్య వెయ్యి దాటింది. 1998 నాటికి ఆ సంఖ్య పది వేలకు చేరుకున్నది. జపాన్లో ఓబెసిటీ కేసులు తక్కువ. రెడ్ మీట్ తక్కువగా తింటారు. ఎక్కువగా చేపలు, కూరగాయలు తింటారు. జపాన్ మహిళల్లో ఓబెసిటీ కేసులు మరీ మరీ తక్కువ. దాని వల్లే అక్కడ మహిళల్లో జీవిత కాలం ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగితా ప్రపంచ దేశాలన్నీ తమ డైయిట్లో షుగర్, ఉప్పుకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా.. జపాన్ మాత్రం భిన్నంగా ముందుకెళ్లింది. ఉప్పును తగ్గించి తీసుకోవాలని జపాన్లో ప్రచారం చేశారు. కేవలం ఆహారం మాత్రమే కాదు.. జీవితంలో యాక్టివ్గా ఉండేందు.. ఎక్కువగా వాకింగ్ చేస్తారు. ప్రజా రవాణా వ్యవస్థ మీద ఎక్కువగా ఆధారపడుతారు.



**నగరాలకు పెరుగుతున్న వలసలు**



జపాన్ యువత కూడా నగరాల్లోనే జీవించాలని కోరుకుంటుంది. టోక్యో, ఒసాకా, నగోయా లాంటి పెద్ద నగరాలకు ఎక్కువగా వలసపోతోంది. అక్కడే ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నారు చాలా మంది యువతీ,యువకులు. చాలా గ్రామాల నుంచి వలస వెళ్తున్న వారితో ఈ నగరాలు రోజు రోజుకు మరింత విస్తరిస్తున్నాయి. చిన్న పట్టణాలు, పొలాలలో పనులు దొరకడం కష్టం అవుతోంది. యంత్రాలు ఎక్కువ కావడంతో కార్మికుల అవసరం తగ్గిపోతుంది. ఈ కారణంగా చాలా మంది నగరాలకు పనుల కోసం వెళ్లిపోతున్నారు. వ్యవసాయం, మత్స్యరంగం కుదేలు అయ్యింది. ఫలితంగా, పలు గ్రామాలు, పట్టణాలు ఖాళీ అవుతున్నాయి.

***రోజు రోజుకు తగ్గిపోతున్న జనాభా :*** అటు జపాన్ లో జనాభా రోజు రోజుకు తగ్గిపోతోంది. 2008లో 128 మిలియన్లు ఉండగా, ఇప్పుడు 125 మిలియన్లకు తగ్గింది. 2070 నాటికి, ఈ సంఖ్య 30% కంటే తక్కువ కానున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. మరిన్ని ఇళ్లు ఖాళీ అయ్యే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. అయితే, జపాన్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లను మరమ్మతులు చేసుకోవడానికి ఆర్థికసాయం చేస్తోంది. మరికొన్ని పట్టణాల్లోని ఖాళీ ఇళ్లను హోటళ్ళు, పర్యాటకుల కోసం పొలాలుగా మారుస్తోంది. విదేశీయులు వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసి పిక్ నిక్ స్పాట్లుగా తీర్చిదిద్దుతున్నారు. మరికొన్ని చోట్ల డెవలప్ చేస్తామని చెప్పే వారికి జపాన్ ప్రభుత్వం ఉచితంగానే ఇళ్లు, స్థలాలను కేటాయిస్తోంది.1950ల నుండి సంతానోత్పత్తి రేటు తగ్గుతూ వస్తోంది, 2023 నాటికి ప్రతి వెయ్యి మందికి 5.8 జననాలు అనే అత్యల్ప స్థాయికి చేరుకుంది. అధిక మరణాల రేటు: జనాభాలో వృద్ధుల సంఖ్య అధికంగా ఉండటం వల్ల మరణాల సంఖ్య జననాల సంఖ్య కంటే ఎక్కువగా ఉంది.సంస్థాగత సమస్యలు: పెన్షన్ మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల వంటి సామాజిక మౌలిక సదుపాయాలను నిర్వహించడం కష్టమవుతోంది.జపాన్ జనాభా తగ్గుతున్నదానికి ప్రధాన కారణం తక్కువ జననాల రేటు మరియు అధిక మరణాల రేటు. దీని ఫలితంగా, దేశం యొక్క వృద్ధాప్య జనాభా సమస్యలు, శ్రామిక శక్తి కొరత, మరియు సామాజిక మౌలిక సదుపాయాలపై ఒత్తిడి వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది.

***శ్రామిక శక్తి కొరత :*** కార్మికుల కొరత కారణంగా ఫ్యాక్టరీలు మూతపడటం వంటి ఆర్థిక సమస్యలు ఏర్పడుతున్నాయి.

**ప్రభావాలు :** ఆర్థిక వ్యవస్థపై ప్రభావం: ఆర్థిక వృద్ధి నెమ్మదిగా ఉంటుంది మరియు వినియోగదారుల వ్యయం తగ్గవచ్చు. సామాజిక మౌలిక సదుపాయాలపై ఒత్తిడి: వృద్ధాప్య జనాభా కారణంగా పెన్షన్ మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుంది. శ్రామిక శక్తి కొరత: కార్మికుల లభ్యత తగ్గడంతో పరిశ్రమలు ప్రభావితం అవుతున్నాయి.

# గంభీర్ గైడ్‌లో మరోవేడుక




గౌతం గంభీర్ మార్గదర్శనంలోని టీమిండియాకు స్వదేశంలో టెస్టు ఫార్మాట్లో మరోసారి ఘోర పరాభవం ఎదురైంది. గతంలో న్యూజిలాండ్ చేతిలో కనీవినీ ఎరుగని రీతిలో టెస్టు సిరీస్లో 3-0తో వైట్వాష్కు గురైన భారత జట్టు.. తాజాగా సౌతాఫ్రికాతో తొలి టెస్టులోనూ చేదు ఫలితమే చవిచూసింది.

**30 పరుగుల తేడాతో :** కోల్కతా వేదికగా ఈడెన్ గార్డెన్స్ మైదానంలో సఫారీలు విధించిన 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక.. 30 పరుగుల తేడాతో ఓటమిని మూటగట్టుకుంది. తద్వారా రెండు మ్యాచ్ల సిరీస్లో ప్రొటిస్ జట్టు 1-0తో ఆధిక్యంలోకి వెళ్లగా.. రెండో టెస్టులో తప్పక గెలవాల్సిన ఒత్తిడిలో టీమిండియా కూరుకుపోయింది.కాగా గంభీర్ హెడ్కోచ్గా నియమితుడైన తర్వాత టెస్టుల్లో టీమిండియా స్వదేశంలో బంగ్లాదేశ్, వెస్టిండీస్లను మాత్రమే ఓడించింది. న్యూజిలాండ్ చేతిలో వైట్వాష్ అయింది. ఆస్ట్రేలియా పర్యటనలో 3-1తో బోర్డర్- గావస్కర్ ట్రోఫీని కోల్పోయింది. ఇంగ్లండ్ టూర్లో 2-2తో సిరీస్ను సమం చేసుకుంది.

**జీర్ణించుకోలేకపోతున్నాం :** ఈ పరిణామాల నేపథ్యంలో భారత మాజీ బ్యాటర్ మొహమ్మద్ కైఫ్.. కోచ్ గంభీర్ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఏకపక్ష నిర్ణయాలతో కోచ్లను నియమిస్తే ఇలాగే ఉంటుందటూ బీసీసీఐని విమర్శించాడు. సొంతగడ్డపై టెస్టు మ్యాచ్లో ఓటమిని తాము జీర్ణించుకోలేకపోతున్నామని.. కోచ్ల నియామకంలో పారదర్శకత ప్రదర్శిస్తే బాగుండేదంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశాడు.

పెద్దగా బాధపడే వారు కాదు.. కానీ ఈసారి అదే సమయంలో వీవీఎస్ లక్ష్మణ్ పేరును కైఫ్ తెరమీదకు తెచ్చాడు. ఈ మేరకు.. "అవును.. స్వదేశంలో టెస్టు మ్యాచ్ ఓడితే కచ్చితంగా ఒత్తిడి పెరుగుతుంది. ఇందులో ఎలాంటి సందేహాలకు తావులేదు. గతంలో.. ఆస్ట్రేలియా పర్యటన అంటే ఓటమి ఖరారు అనే భావన ఉండేది. ముందుగానే అభిమానులు కూడా ఫిక్స్ అయ్యే వారు కాబట్టి పెద్దగా బాధపడే వారు కాదు.ఆస్ట్రేలియా, ఇంగ్లండ్లలో ఓటమిని మరీ ఎక్కువగా మనసుకు తీసుకునేవారు కాదు. కానీ మన సొంతగడ్డపై ఇలా మ్యాచ్లు ఓడటం ఎంతమాత్రం ఆమోదయోగ్యనీయం కాదు. సౌతాఫ్రికా మన కోటను బద్దలు కొట్టింది. న్యూజిలాండ్ గతంలోనే వైట్వాష్ చేసింది. ఇలాంటపుడే వీవీఎస్ లక్ష్మణ్ పేరు..కాబట్టి ఒత్తిడి పెరుగుతోంది. ఇలాంటపుడే వీవీఎస్ లక్ష్మణ్ పేరు అందరికీ గుర్తుకువస్తుంది. అయన లాంటి మరికొందరి పేర్లు కూడా కోచింగ్ పోటీదారుల జాబితాలో ఉంటే బాగుంటుందని అనిపిస్తుంది. నిజానికి కోచింగ్ ఇచ్చేందుకు చాలా మంది ముందుకు వస్తారు.ఇంటర్వ్యూ ద్వారా కోచ్ను సెలక్ట్ చేస్తే బాగుంటుంది. కానీ.. దరఖాస్తులు ఆహ్వానించినా తమకు నచ్చిన వారి కోసం.. మిగతా వారిని నిర్దద్వంగా తిరస్కరిస్తున్నారు. ఒక్కోసారి ఇంటర్వ్యూ లేకుండానే కోచ్ను ఎంపిక చేస్తున్నారు. అలాంటపుడు ఎవరు మాత్రం ఎందుకు

**ముందుకు వస్తారు?**

పారదర్శకత లేదు తమ దరఖాస్తు తిరస్కరణకు గురి అవుతుందని కచ్చితంగా తెలిసిన తర్వాత అవమానపడాలని ఎందుకు అనుకుంటారు?.. అక్కడ పారదర్శకత లేదని నేను కచ్చితంగా చెప్పగలను" అని కైఫ్ తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు వెల్లడించాడు.కాగా రాహుల్ ద్రవిడ్ హెడ్కోచ్గా ఉన్న సమయంలో.. హైదరాబాదీ దిగ్గజం వీవీఎస్ లక్ష్మణ్ బ్యాకప్ కోచ్గా వ్యవహరించాడు. ప్రస్తుతం అతడు జాతీయ క్రికెట్ అకాడమీ హెడ్గా పనిచేస్తున్నాడు. కోచింగ్ పరంగా వీవీఎస్కు ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని కైఫ్ ఈ మేరకు అతడు హెడ్కోచ్గా వస్తే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం చేశాడు. కాగా ఇంతకుముందు ఎలాంటి కోచింగ్ అనుభవం లేకుండానే గంభీర్ విషయం తెలిసిందే.

# గిల్ రెండో టెస్టుకు దూరం?




సౌతాఫ్రికాతో రెండో టెస్టుకు టీమిండియా కెప్టెన్ శుబ్మన్ గిల్ దూరం కానున్నట్లు తెలుస్తోంది. మెడ నొప్పి తీవ్రంగా ఉండటంతో అతడు ఈ మ్యాచ్కు అందుబాటులో ఉండటం లేదని సమాచారం. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినా ఇంకా కనీసం మూడు, నాలుగు రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు అతడికి సూచించినట్లు బీసీసీఐ వర్గాలు జాతీయ మీడియాకు వెల్లడించాయి.

**ఊహించని ఆటగాడు :** గిల్ ప్రస్తుతం విమానంలో ప్రయాణించే పరిస్థితి లేదు కాబట్టి.. గువాహటి వేదికగా రెండో టెస్టు కు అతడు దూరమయ్యే పరిస్థితి ఉందని బీసీసీఐ అధికారి ఒకరు సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో తుదిజట్టులో గిల్ స్థానాన్ని మేనేజ్మెంట్ ఎవరితో భర్తీ చేస్తారనే చర్చ జరుగుతుండగా.. భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా ఊహించని ఆటగాడి పేరు తెరపైకి తెచ్చాడు.ఈ మేరకు తన యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడుతూ.. "రుతురాజ్ గైక్వాడ్)ను టెస్టు జట్టులోకి తీసుకోవాలా ఈ మాట వింటే మీకు ఆశ్చర్యం కలుగవచ్చు. ఇప్పటికే సౌతాఫ్రికాతో టెస్టులకు జట్టును ఎంపిక చేసిన తర్వాత రుతు పేరెందుకు? అని మీరు అడుగవచ్చు.

**సాయి, పడిక్కల్ కాదు!**

రెండో టెస్టులో గిల్ ఆడతాడా లేదా అన్న అంశంపై స్పష్టత లేదు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినా మెడ నొప్పి ఇంకా తగ్గలేదనే సమాచారం ఉంది. ఒకవేళ అతడు మ్యాచ్కు పూర్తిగా దూరమైతే.. సాయి సుదర్శన్, దేవ్దత్ పడిక్కల్లో ఒకరిని ప్లేయింగ్ ఎలెవన్లోకి తీసుకుంటారా ఇప్పటికే తుది జట్టులో ఆరుగురు లెఫ్టాండర్లు ఉన్నారు. మరి అలాంటపుడు మరో ఇద్దరు లెఫ్టాండర్ల (సాయి, పడిక్కల్)లలో ఒకరివైపు మొగ్గుచూపుతారా? అలాంటపుడు మొత్తంగా ఏడుగురు ఎడమచేతి వాటం ఆటగాళ్లను ఆడించాల్సి వస్తుంది.

**రుతు బెస్ట్.. ఎందుకంటే?**

అలాంటపుడే బెటర్ ఆప్షన్ కోసం చూడాలి. రుతురాజ్ ప్రస్తుతం సూపర్ ఫామ్లో ఉన్నాడు. భారత్-'ఎ' తరఫున వైట్బాల్ క్రికెట్లో సౌతాఫ్రికాతో మ్యాచ్లలో అదరగొడుతున్నాడు. రంజీ, దులిప్ ట్రోఫీ వంటి రెడ్బాల్ టోర్నీల్లోనూ పరుగులు రాబడుతున్నాడు.మిడిలార్డర్లోనూ రుతు బ్యాటింగ్ చేయగలడు. అతడి టెక్నిక్ కూడా బాగుంటుంది. నిజానికి టెస్టులకు అతడు సరైన ఆప్షన్. ఆస్ట్రేలియాతో టీ20 మ్యాచ్లో ఇదే వేదిక (గువాహటి)పై రుతు సెంచరీ చేశాడు. కాబట్టి శుబ్మన్ గిల్ రెండో టెస్టుకు అందుబాటులో లేకుంటే.. రుతురాజ్ను తీసుకువస్తే బాగుంటుంది" అంటూ ఆకాశ్ చోప్రా తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

# 16ఏళ్ల కావిమ్ సంచలనం

మహిళల బిగ్బాష్ లీగ్-2025లో సంచలనం నమోదైంది. 16 ఏళ్ల సిడ్నీ సిక్సర్స్ ఆల్రౌండర్ కావిమ్ బ్రే హ్యాట్రిక్ నమోదు చేసింది. తద్వారా హ్యాట్రిక్ సాధించిన అతి పిన్నవయస్కురాలిగా రికార్డు నెలకొల్పింది. కావిమ్కు ముందు ఆరుగురు (నికోల్ బోల్టన్, గెమ్మ ట్రిస్కారి, అమీ సాటర్త్వైట్, డేన్ వాన్ నీకెర్క్, మారిజాన్ కాప్, డార్సీ బ్రౌన్) హ్యాట్రిక్ సాధించారు. సిడ్నీ థండర్తో జరిగిన మ్యాచ్లో కావిమ్ ఈ ఘనత సాధించింది. కావిమ్ హ్యాట్రిక్ సహా నాలుగు వికెట్లతో చెలరేగడంతో థండర్పై సిక్సర్స్ 24 పరుగుల తేడాతో గెలుపొందింది.

**అత్యంత అరుదైన ప్లేయర్గా కావిమ్ :** ఇక్కడి వరకు అంతా బాగుంది. క్రికెట్లో చాలామంది బౌలర్లు హ్యాట్రిక్ సాధిస్తుంటారు. అయితే కావిమ్కు మాత్రం ఓ ప్రత్యేకత ఉంది. ఈ అమ్మాయి క్రికెట్తో పాటు ఫుట్బాల్లో కూడా ప్రావీణ్యం ఉంది. ఆస్ట్రేలియా అండర్-17 ఫుట్బాల్ జట్టులో ఆమె గోల్కీపర్గా రాణిస్తుంది. తద్వారా క్రికెట్తో పాటు మరో క్రీడలో సత్తా చాటుతున్న అరుదైన ప్లేయర్ల జాబితాలో చేరింది.కావిమ్ గాయం కారణంగా ఫుట్బాల్కు స్వల్ప విరామం ప్రకటించి, క్రికెట్వైపు మళ్లింది. ఈ క్రమంలో ఆమెకు సిడ్నీ సిక్సర్స్ నుంచి ఆహ్వానం అందింది. ఈ ఫ్రాంచైజీతో కావిమ్ మూడేళ్ల ఒప్పందంలో ఉంది. గత సీజన్లో బీబీఎల్ ఎంట్రీ ఇచ్చిని కావిమ్.. ఇప్పటివరకు 21 మ్యాచ్లు ఆడి, హ్యాట్రిక్ సహా 27 వికెట్లు తీసింది. బ్యాటింగ్లో 137 పరుగులు చేసింది. ఈ ఎడిషన్ బీబీఎల్లో సిడ్నీ సిక్సర్స్ ప్రస్థానం ముగిసిన వెంటనే కావిమ్ మళ్లీ ఫుట్బాల్లోకి ఎంట్రీ ఇవ్వాల్సి ఉంది. ఆసీస్ మహిళ-ఏ లీగ్ టోర్నీలో న్యూకాసిల్ జట్టుకు గోల్కీపర్గా వ్యవహరించాల్సి ఉంది.ప్రస్తుత ఆసీస్ జట్టులోని ఎల్లిస్ పెర్రీ కూడా ద్వంద క్రీడల్లో సత్తా చాటిన విషయం తెలిసిందే. పెర్రీ 17 ఏళ్లకే ఆస్ట్రేలియా తరఫున అంతర్జాతీయ క్రికెట్లోకి అరంగేట్రం చేసి, క్రికెట్తో పాటు ఫుట్బాల్లోనూ దేశానికి ప్రాతినిథ్యం వహించింది. 2011 పెర్రీ ఆస్ట్రేలియా తరఫున బరిలోకి దిగింది. వరల్డ్ కప్లలో పాల్గొన్న ఏకైక ఆస్ట్రేలియన్ మహిళగా పెర్రీ చరిత్ర సృష్టించింది. పెర్రీని ఆదర్శంగా



తీసుకున్న కావిమ్ కూడా క్రికెట్, ఫుట్బాల్లో జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించాలని ఉవ్విళ్లూరుతుంది.

# కమిన్స్ కెప్టెన్సీలో రన్నరప్




సన్రైజర్స్ హైదరాబాద్ రాబోయే ఎడిషన్ కోసం ఆస్ట్రేలియా పేసర్ పాట్ కమ్మిన్స్ను ఫ్రాంచైజీ కెప్టెన్గా కొనసాగించింది. కుడిచేతి వాటం బౌలర్ వరుసగా మూడవ ఎడిషన్లోనూ జట్టుకు నాయకత్వ పాత్రలో కొనసాగుతాడు. ఫ్రాంచైజ్ తన ' హ్యాండిల్లోని పోస్ట్ ద్వారా ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ పాత్రను ధృవీకరించింది, గ్రాఫిక్స్తో 'కెప్టెన్ ఎడిషన్' అనే క్యాప్షన్తో ఫాస్ట్ బౌలర్ చిత్రాన్ని పంచుకుంది.32 ఏళ్ల అతను వెన్ను గాయం కారణంగా పెర్త్లో జరగనున్న మొదటి యాషెస్ టెస్ట్కు అధికారికంగా దూరమయ్యాడు. అయితే, బ్రిస్బేన్లో జరిగే రెండవ టెస్ట్ మ్యాచ్కు అతను తిరిగి వస్తాడని భావిస్తున్నారు.నవంబర్ 21న ప్రారంభమయ్యే యాషెస్ సిరీస్లోని మొదటి మ్యాచ్లో స్టీవ్ స్మిత్ ఆస్ట్రేలియా జట్టుకు నాయకత్వం వహిస్తాడు, రెండవ టెస్ట్ డిసెంబర్ 4 నుండి బ్రిస్బేన్లో ప్రారంభమవుతుంది.2024 ఎడిషన్లో ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ను కెప్టెన్గా నియమించారు, 2024 వేలంలో ఆస్ట్రేలియన్ను రూ. 20.50 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత ఐడెన్ మార్క్రామ్ నుండి జట్టు పగ్గాలు తీసుకున్నారు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్షిప్ లో అతని విజయం మరియు 2023 ప్రపంచ కప్ విజయం తర్వాత.కమిన్స్ కెప్టెన్సీలో, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో రన్నరప్గా నిలిచింది. అయితే, వారు 2025 ఎడిషన్లో తమ ప్రదర్శనను కొనసాగించలేకపోయారు మరియు ప్లేఆఫ్కు అర్హత సాధించలేకపోయారు. ఆ ఎడిషన్లో, వారు ఆరు గెలిచారు మరియు ఏడు ఓడిపోయారు, ఒక మ్యాచ్ ఫలితం లేకుండా ముగిసింది.%బా=ఎ ఖూూ% 2026కి ముందు ఆటగాళ్లను ఉంచుకుంది మరియు విడుదల చేసింది నిలబెట్టుకున్న ఆటగాళ్లు: అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్సే, ఎషాన్ మలింగ, హర్ష్ దూబే, హర్షల్ పటేల్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జయదేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, నితీష్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్, ఆర్ స్మరన్, ట్రావిస్ హెడ్, జీషన్ అన్సారీ విడుదలైన ఆటగాళ్ళు: మహ్మద్ షమీ (ఎల్ఎస్జికి ట్రేడ్ చేయబడింది), అథర్వ తైడే, సచిన్ బేబీ, అభినవ్ మనోహర్, వియాన్ ముల్డర్, ఆడమ్ జంపా, సిమర్జీత్ సింగ్, రాహుల్ చాహర్.

# ఫైనల్స్‌లో సిన్నర్ చేతిలో ఓటమి



చెక్ రిపబ్లిక్తో డేవిస్ కప్ 2025 క్వార్టర్ ఫైనల్కు ముందు స్పెయిన్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది, ఎందుకంటే కార్లోస్ అల్కరాజ్ తన హామ్ స్ట్రింగ్ గాయం కారణంగా పోటీ నుండి వైదొలిగాడు. స్పానియార్డ్ ఇప్పటికే హామ్ స్ట్రింగ్తో ఇబ్బంది పడుతున్నాడు, కానీ %ూూ% ఫైనల్స్ సమయంలో అది మరింత దిగజారింది. వైద్య సలహా తర్వాత, ప్రపంచ నంబర్ 1 టై నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నాడు, ఈ నిర్ణయాన్ని "హృదయ విదారకం" అని పేర్కొన్నాడు. అల్కరాజ్ వైదొలగడంతో, స్పెయిన్ ఇప్పుడు నవంబర్ 20న చెక్ రిపబ్లిక్తో జరిగే ఘర్షణలో తమ కీలక ఆటగాడు లేకుండా ఆడనుంది.అల్కరాజ్ వైదొలగడం బిజీ షెడ్యూల్ ముగింపులో జరిగింది, ఇందులో భారీ మ్యాచ్లు కూడా ఉన్నాయి. అతను %ఖూ% ఓపెన్తో సహా ఏడాది పొడవునా కొన్ని ప్రధాన టైటిళ్లను కూడా గెలుచుకున్నాడు. 22 ఏళ్ల అతను ఈ సంవత్సరం ప్రారంభంలో డేవిస్ కప్ క్వాలిఫైయర్ నుండి వైదొలిగాడు. అలాగే, అతని తాజా గాయం కారణంగా అతను ఈ టైలో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకోవలసి వచ్చింది.అల్కరాజ్ తన సోషల్ మీడియా హ్యాండిల్లో ప్రకటించాడు. "బోలోగ్నాలో జరిగే డేవిస్ కప్లో నేను స్పెయిన్తో ఆడలేనని ప్రకటించడానికి నాకు చాలా బాధగా ఉంది. నా కుడి కాలు సయాటికాలో ఎడెమా ఉంది మరియు పోటీ చేయకూడదని వైద్య సిఫార్సు. స్పెయిన్ తరపున ఆడటం అన్నింటికంటే గొప్ప విషయం అని నేను ఎప్పుడూ చెబుతూనే ఉన్నాను మరియు సలాడెరా కోసం పోరాడటానికి సహాయం చేయగలగడం నాకు చాలా ఉత్సాహంగా ఉంది. నేను గుండె పగిలి ఇంటికి వెళ్తున్నాను, "అని స్పెయిన్ ఆటగాడు పేర్కొన్నాడు.అల్కరాజ్ సీజన్ను నంబర్ 1 గా ముగించాడు ఇటాలియన్ జానిక్ సిన్నర్తో జరిగిన %ూూ% ఫైనల్స్లో రెండు వరుస సెట్లలో (7-6(4), 7-5) ఓడిపోయినప్పటికీ, అల్కరాజ్ 2025 సీజన్ను ప్రపంచ నంబర్ 1 గా ముగించాడు. అతను వారం ప్రారంభంలో ర్యాంకింగ్స్లో అగ్రస్థానాన్ని ఆక్రమించాడు, లోరెంజో ముసెట్టిని 6-4, 6-1 తేడాతో ఓడించి, రౌండ్-రాబిన్ దశలో విజయవంతమైన పరుగును సాధించి, ర్యాంకింగ్స్లో సిన్నర్ కంటే పైకి ఎగబాకాడు.సీజన్ ముగిసే సమయానికి, అల్కరాజ్ 12,050 పాయింట్లు సాధించాడు - రెండవ స్థానంలో ఉన్న సిన్నర్ కంటే అతనికి 550 పాయింట్ల ఆధిక్యం లభించింది. ఏడాది పొడవునా అల్కరాజ్ యొక్క నిలకడ అతనికి క్రీడలో అగ్రగామి ఆటగాడిగా సంవత్సరాన్ని ముగించడంలో సహాయపడింది.

# 2026 విశేషాలు 3 దేశాలు, 48 జట్లు



"చాలా ఉదారవాద/కమ్యూనిస్ట్ మేయర్" అని తాను పిలిచిన కారణంగా భద్రతా సమస్యలు తలెత్తితే, సియాటిల్లో జరగనున్న %ఖీ×ఖీూ% ప్రపంచ కప్ మ్యాచ్లను వేరే నగరానికి తరలించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. డెమొక్రాట్ పార్టీ సభ్యురాలు కేటీ విల్సన్ ఇటీవల సియాటిల్లో జరిగిన మేయర్ పోటీలో గెలిచారు. ట్రంప్ నగర పరిపాలనను విమర్శించారు మరియు ఈ కార్యక్రమం సురక్షితంగా జరిగేలా తన ప్రభుత్వం చూస్తుందని అన్నారు. "ఏదైనా ఇబ్బంది వచ్చే అవకాశం ఉందని మేము భావిస్తే, దానిని వేరే నగరానికి తరలించమని నేను అడుగుతాను." "మాకు నంబర్ వన్ నగరాలు చాలా ఉన్నాయి మరియు మేము దానిని చాలా సురక్షితంగా చేస్తాము. కాబట్టి సియాటిల్లో సమస్య ఉందని మేము భావిస్తే, అక్కడ మనకు చాలా ఉదారవాద/కమ్యూనిస్ట్ మేయర్ ఉన్నారు - ఇది ఖచ్చితంగా ఉదారవాదానికి మించినది - మేము ఈవెంట్ను ప్రశంసించబడే మరియు సురక్షితంగా ఉండే ప్రదేశానికి తరలిస్తాము" అని ఆయన అన్నారు.ప్రపంచ కప్ యొక్క ఆర్థిక ప్రభావాన్ని హైలైట్ చేస్తూ, టోర్నమెంట్ గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను తెస్తుందని ట్రంప్ అన్నారు, ముఖ్యంగా షట్డౌన్ తర్వాత డెమొక్రాట్లపై ఆయన నిందలు వేశారు."దీనికి ఒక పెద్ద ఆర్థిక వరం ఉంది. డెమొక్రాట్ల వల్ల మనకు చిన్న షట్డౌన్ ఏర్పడింది, మరియు ఇది చాలాసార్లు దాన్ని భర్తీ చేస్తుంది. కాబట్టి అది మంచిది," అని ఆయన పేర్కొన్నారు."ప్రపంచవ్యాప్తంగా ఈ ఈవెంట్ యొక్క ప్రాముఖ్యత ఇదేనని నేను భావిస్తున్నాను. ఇది చాలా సూపర్ బౌల్స్ కలిగి ఉన్నట్లే... ప్రపంచవ్యాప్తంగా, ఇది ఇంకా ఎక్కువగా ఉండాలని నేను భావిస్తున్నాను" అని ఆయన అన్నారు.ట్రంప్ ఇలా అన్నారు: "మేము ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు, నేను అప్పటికి పదవీ విరమణ చేయాల్సి ఉన్నందున నేను అధ్యక్షుడిని అవుతానని ఎప్పుడూ అనుకోలేదు. నాకు కొంచెం అదృష్టం ఉంది... మనకు ఒలింపిక్స్ కూడా వస్తున్నాయి. అది చాలా బాగుంటుంది."అంతకుముందు, %ఖీ×ఖీూ% అధ్యక్షుడు జియాని ఇన్ఫాంటినో టోర్నమెంట్ గ్రాండ్ ఫినాలేకు మొదటి జరుగుతుంది.ప్రకటన యుఎస్లో 11, మెక్సికోలో మూడు మరియు కెనడాలో రెండు .

# 'ఫైర్ అండ్ ఐస్' సాంగ్ లాంచ్ లో డైరెక్టర్ పూర్వజ్

జ్యోతి పూర్వజ్, పూర్వజ్, మనీష్ గిలాడ లీడ్ రోల్స్ లో నటిస్తున్న సినిమా "కిల్లర్". చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏయూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూర్వజ్, పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీశ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వజ్



దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న ఈ సినిమా నుంచి ఫైర్ అండ్ ఐస్ సాంగ్‌ను హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాక్టర్‌కమ్, లైన్‌ప్రొడ్యూసర్ దశరథ్ మాధవ్ మాట్లాడుతూ... మా కిల్లర్ టీమ్ డివైన్‌గా చేసిన మూవీ. ఒక ప్యాషన్‌తో ప్రతీ డిపార్ట్‌మెంట్ ఎంతో కష్టపడి చేశారు. నేను స్పెషల్‌గా థ్యాంక్స్ చెప్పాలంటే మా పూర్వజ్ సుక్కుసార్‌కి చెపుతాను. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చినందుకు చాలా కృతజ్ఞతలు. ఒక పనిని ఇష్టపడి కష్టపడి చేస్తే నష్టమనేది ఉండదు అని నమ్మే వ్యక్తి సుక్కుసార్. సినిమా గురించి ఎంత చెప్పినా ఏమి చెప్పినా గంటలు తరబడి కూర్చుని ఓపికగా పని చేస్తారు. ఆ ప్రతిఫలమే కిల్లర్ మూవీ. ఇది ఒన్ మ్యాన్ షో అని చెప్పాలి. అదే విధంగా జ్యోతిగారి గురించి కూడా అందరూ మాట్లాడుకుంటారు. ఈ మూవీ తరువాత ఈ పేరు చాలా గట్టిగా వినపడుతుంది. ఈ రోజున టెక్నాలజీని వాడుకుంటూ అన్ని క్రాఫ్ట్స్‌పైన ఒక మంచి అనుభవంతో తీసిన చిత్రమే కిల్లర్. మీతో జర్నీ ఇలాగే కంటిన్యూ అవ్వాలని కోరుకుంటున్నాను. జ్యోతిగారి గురించి చెప్పాలంటే ఈ చిత్రంలో నేను జ్యోతిగారి తమ్ముడి పాత్రలో కనిపిస్తాను. ఒక ఎమోషనల్ బాండింగ్ ఉంటుంది. మీ కంపారిషన్ మీ కరేజియస్ చాలా ఇన్‌స్పైరింగ్‌గా ఉంటుంది. ఈ మూవీ కోసం బ్లడ్ అండ్ స్వెట్ పెట్టి పని చేశాం. ఎలాగైనా కొట్టాలని మంచి కాన్ఫిడెంట్‌గా పని చేశాము అన్నారు. చావా రేవా అన్నట్లు చేశారు అన్నారు.
ప్రొడ్యూసర్ పద్మనాభరెడ్డి.ఎ. మాట్లాడుతూ – మనం లైఫ్ లో గర్వపడే సందర్భాలు కొన్ని ఉంటాయి. పూర్వజ్ ను ఇంట్రడ్యూస్ చేసినందుకు నేను గర్వపడుతున్నా. తనతో కెరీర్ ప్రారంభించిన వారందరినీ తన మూవీలో ఉండేలా చూసుకోవడం పూర్వజ్ ప్రత్యేకత. ఈ సినిమా ప్రారంభించినప్పుడు కూడా ఇంత బాగా ఔట్ పుట్ వస్తుందని అనుకోలేదు. ఈ పాటలో చూపించినట్లు ఫైర్, ఐస్ తనలోనూ ఉన్నాయి. కిల్లర్ మూవీలోని విజువల్స్, సాంగ్స్ వంటి ఔట్ పుట్ చూసి సర్ ప్రైజ్ అయ్యాం. ఈ సినిమాలో కిల్లర్ పర్ ఫార్మెన్స్ లు చూస్తారు. అన్నారు.
హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మాట్లాడుతూ – నేను డాక్టర్ కావాలనుకున్నాను. కానీ ఆ డ్రీమ్ పక్కనపెట్టి ఐటీ కంపెనీలో వర్క్ చేయాల్సివచ్చింది. ఆ తర్వాత సీరియల్స్ చేసి పాపులర్ అయ్యాను. ఇప్పుడు హీరోయిన్ గా మీ ముందుకు వస్తున్నాను. ఇవన్నీ నేను లైఫ్ లో ప్లాన్ చేయలేదు. అలా జరుగుతూ వస్తున్నాయి. యాక్టర్ అయ్యాక మంచి స్టంట్స్ తో యాక్షన్ మూవీ ఒకటి చేయాలని ఉండేది. ఆ విషయం పూర్వజ్ కు చెప్పాను. ఒకవైపు మాస్టర్ పీస్ సినిమా జరుగుతుండగానే ఈ "కిల్లర్" సినిమా స్క్రిప్ట్ రెడీ చేశాడు.

# "సంతాన ప్రాప్తిరస్తు"కు వస్తున్న రెస్పాన్స్ తో టీమ్ అంతా హ్యాపీ

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని సెంటర్స్ నుంచి ఈ సినిమాకు సూపర్ హిట్ టాక్ తో ప్రదర్శితమవుతోంది. ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందించారు. "సంతాన ప్రాప్తి



రస్తు" సినిమా బాక్సాఫీస్ సక్సెస్ అందుకున్న నేపథ్యంలో ఈ మూవీ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ – మా సినిమాకు వస్తున్న రెస్పాన్స్‌తో హ్యాపీగా ఉన్నాం. సినిమాను ఆడియెన్స్ దగ్గరకు రీచ్ చేసేందుకు మా పీఆర్ఓస్ చాలా కష్టపడ్డారు. లగడపాటి శ్రీధర్ మా సక్సెస్‌మీట్‌కు రావడం సంతోషంగా ఉంది. ఆయన నన్ను ఇండస్ట్రీ లోకి తీసుకొచ్చిన వ్యక్తి. ఈ సినిమా టైమ్‌లో కూడా తన సపోర్ట్ అందించారు. హీరో విక్రాంత్, హీరోయిన్ చాందినీ తమ బెస్ట్ వర్క్ ఈ సినిమాకు ఇచ్చారు. ప్రతి సందర్భంలో సినిమాను నమ్మి నిలబడ్డారు. మురళీధర్ గౌడ్ మా సినిమాకు పెద్ద అసెట్ అవుతారని స్క్రిప్ట్ టైమ్ లోనే అనుకున్నాం. అనుకున్నట్లే ఆయన క్యారెక్టర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రతి ప్రొడక్ట్ కు పాజిటివ్, నెగిటివ్ రివ్యూస్ ఉంటాయి. మేము పాజిటివ్ ను తీసుకుని ముందుకు వెళ్తున్నాం. మా మూవీ వచ్చే ఆదివారం వరకు రూ. 6.5 కోట్ల వరకు కలెక్ట్ చేస్తుందని ఆశిస్తున్నాం. మా లాంటి చిన్న చిత్రానికి ఇది పెద్ద బాక్సాఫీస్ నెంబర్ అనుకోవచ్చు అన్నారు.

# '12ఎ రైల్వే కాలనీ' పై కాన్ఫిడెంట్‌గా వున్నాం ఖచ్చితంగా అందరినీ థ్రిల్ చేస్తుంది



హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ '12ఎ రైల్వే కాలనీ' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర మూవీ సిరీస్‌తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ.. 64 సినిమాలు చేశాను. రిలీజ్ డేట్ దగ్గర పడుతుంటే టాక్ ఏంటి, ఓపెనింగ్స్ ఏమిటి? ఎలాంటి రివ్యూస్ వస్తాయనే టెన్షన్‌గా ఉంటుంది. కానీ నాని ఫస్ట్ సినిమా చేస్తున్నాడు. తనకి ఎక్కడ టెన్షన్ లేదు ఇంత కాన్ఫిడెన్స్‌గా ఉండడానికి కారణం మా దగ్గర ఉన్న ప్రోడక్ట్ అంత స్ట్రాంగ్‌గా ఉంది. నాంది సినిమా చేస్తున్నప్పుడు విజయ్ ఎలా చేస్తాడో అని కన్సర్న్‌తో ఉండేవారు హరీష్. అలాంటి గురువు ఎవరికైనా ఉండాలి. అనిల్ కూడా నాని ఈ సినిమా చేస్తున్నప్పుడు అంతే కేర్ తీసుకున్నారు. ఇండస్ట్రీలో టాలెంట్ ఉన్న వారిని ఎవరు ఆపలేరు. నేను 35 మంది కొత్త డైరెక్టర్స్‌తో పని చేశాను. దాంట్లో చాలా మంది సక్సెస్ అయ్యారు. కొంత మంది అవ్వలేదు. ఒక డైరెక్టర్ అబ్బాయిగా నేను వాళ్ళ అందరితో ఎప్పుడూ ఉంటాను. నేను డైరెక్టర్ ఆర్టిస్ట్ ప్రొడ్యూసర్ ఆర్టిస్ట్‌గా ఉండా లనుకుం టున్నాను. గెటప్ శ్రీను హర్ష జీవన్ ఎక్కడ విసుక్కోకుండా చాలా ఓపికతో ఈ సినిమా చేశారు. రమేష్ కాంప్రమైజ్ కాకుండా అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఇలాంటి సినిమాలకి విజువల్స్ బ్యాగ్రౌండ్ స్కోర్స్ సౌండ్ డిజైన్ అద్భుతంగా ఉండాలి. ఈ మూడింటిలో మేము సక్సెస్ అయ్యాం. భీమ్స్‌కి నాకు ఇది చాలెంజింగ్ ఫిలిం. ఇలాంటి జానర్ సినిమా ఇప్పటివరకు ఎప్పుడు చేయలేదు. నువ్వా నేనా సమయంలో భీమ్స్‌లో ఎంత కసి ఉందో ఇప్పుడు అంతే ఉంది.

# 'మకుటం'కి క్లైమాక్స్ షూట్ పూర్తి

వెర్సటైల్ హీరో విశాల్ స్వీయ దర్శకత్వంలో 'మకుటం' చిత్రం రాబోతోంది. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద ఆర్ బి చౌదరి 99వ చిత్రంగా రానున్న ఈ ప్రాజెక్ట్‌కి రవి అరసు కథను అందించారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్ సంచలనంగా మారాయి. ఇక తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. వరుసగా 17 రోజుల పాటు నిర్విరామంగా షూటింగ్ చేసినట్టుగా ప్రకటించారు. ఈ మేరకు చిత్రయూనిట్ నుంచి ఓ ప్రెస్ నోట్‌ని కూడా రిలీజ్ చేశారు. అందులో ఏముందంటే.. 'విశాల్ స్వీయ దర్శకత్వంలో రానున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'మకుటం' సినిమాకు సంబంధించిన గ్రాండ్ క్లైమాక్స్ షూటింగ్ పూర్తయింది. 17 రోజులుగా నిర్విరామంగా షూటింగ్ చేశాం. ఇంటెన్స్‌తో కూడిన ఈ క్లైమాక్స్‌ను ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు చిత్రీకరించాం. ఓ వార్ సీక్వెన్స్‌కు ఎలాగైతే వందల కొద్దీ స్టంట్ ఆర్టిస్టులతో ఈ క్లైమాక్స్‌ను షూట్ చేశాం. దాదాపు 800 వందల మంది టెక్నీషియన్లతో ఈ షూటింగ్‌ను భారీ ఎత్తున కంప్లీట్ చేశాం. రా ఎమోషన్స్, విజువల్ గ్రాండియర్, బ్రీత్ టేకింగ్ యాక్షన్‌లతో ఈ క్లైమాక్స్‌ను నెవ్వర్ బిఫోర్ ఎవ్వర్ ఆఫ్టర్ అనేలా చిత్రీకరించాం. విశాల్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ మొదటి సినిమాలో



ఆయన పర్ఫామెన్స్ అదిరిపోతుంది. ఇక దిలీప్ సుబ్బరాయన్ వంటి స్టంట్ కొరియోగ్రాఫర్‌తో ఇంటర్నే షనల్ స్టాండర్డ్స్‌లో ఈ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరించాం. ఈ 17 రోజుల షెడ్యూల్‌లో ప్రతీ ఒక్కరూ ఎంతో అకుంఠిత దీక్ష, అంకిత భావం, సినిమా పట్ల నిబద్ధతతో పని చేశారు. సూపర్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద విశాల్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కంప్లీట్ కమర్షియల్ అంశాలతో రానుంది' అని అన్నారు.

# #AB4లో హీరోయిన్‌గా రషాతడాని

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, దివంగత రమేష్ బాబు కుమారుడు, సూపర్ స్టార్ మహేష్‌బాబు అన్న కొడుకు, జయ కృష్ణ ఘట్టమనేని హీరోగా లాంచ్ అవుతున్నారు. RX 100, మంగళవారం వంటి బ్లాక్ బస్టర్ చిత్రాల విజనరీ ఫిల్మ్ మేకర్ అజయ్ భూపతి దర్శకత్వంలో జయకృష్ణ వెండితెర అరంగేట్రం చేయబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను వైజయంతి మూవీస్ అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చంద మామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. అద్భుతమైన కొండల మధ్య



సాగే సినిమా మనసుకు హత్తుకునే ప్రేమకథ ప్రధానంగా ఉంటుంది. భావోద్వేగాలు, నిజాయితీ, రియలిజం కలగలిపిన ఈ సినిమా కొత్త తరహా ప్రేమకథగా ఉండబోతుంది. ఈ చిత్రాన్ని కొన్నిరోజుల క్రితం ఎనౌన్స్ చేశారు. ఇప్పుడు మేకర్స్ జయ కృష్ణ ఘట్టమనేని సరసన హీరోయిన్‌గా నేషనల్ సెన్సేషన్ రషా తడానిని అఫీషియల్ వెల్కమ్ చేశారు. రషా, హీరోయిన్ రవీనా టండన్, ప్రముఖ నార్త్ ఇండియన్ డిస్ట్రిబ్యూసర్, AA Films India యజమాని అనిల్ తడాని కుమార్తె. రషా అజాద్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసి, Uyi Amma పాటతో ఇంటర్నె ట్‌ను షేక్ చేసింది. ఇప్పుడు #AB4 ద్వారా తెలుగు సినిమా పరిశ్రమలో అడుగుపెట్టేం దుకు సిద్ధమవుతోంది. తన చిత్రాల్లో మహిళా పాత్రలకు బలమైన క్యారెక్టరైజేషన్స్ రాసే దర్శకుడు అజయ్ భూపతి, రషా కోసం ఇంటెన్స్ క్యారెక్టర్ ని డిజైన్ చేశారు. ఈ నెలలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. టైటిల్‌తో పాటు మరిన్ని వివరాలు త్వరలోనే రివిల్ చేస్తారు. న్యూ ఏజ్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.

# పైరసీని అరికట్టడంలో కీలక పాత్ర పోషించిన ప్రభుత్వానికి, పోలీసులకు ధన్యవాదాలు

భరత్ భూషణ్ మాట్లాడుతూ... "ఈ ప్రెస్ మీట్ పెట్టడానికి ముఖ్య కారణం ఐబొమ్మ అని పైరసీ వెబ్సైటు ఓనర్ ఇమ్మడి రవిని పోలీసులు పట్టుకున్నందుకు పోలీస్ డిపా ర్ట్మెంట్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసేందుకు. దీనికోసం కష్టపడి పనిచేసిన పోలీసు బృందంకి, ప్రభుత్వానికి అలాగే ఛాంబర్ నందు ఉన్న పరిసి సెల్ వారికి కృతజ్ఞతలు. నిర్మాత సి. కళ్యాణ్ మాట్లాడుతూ... "చిత్ర పరిశ్రమ



కోసం డిపార్ట్మెంట్ నుండి సీనియారిటీ ఉన్న పోలీసులు పని చేశారు. ఈ ప్రయత్నంలో విదేశి పోలీసులు కూడా మనకి సాయం చేశారు. దేశం మొత్తంలో తెలుగు చిత్ర పరిశ్రమ మాత్రమే పైరసీ సెల్ మెయింటైన్ చేస్తుంది. చాలా కష్టపడి ఐబొమ్మ రవిను పట్టుకున్నారు. దానికి సపోర్ట్ చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, పోలీసులకు ధన్యవాదాలు తెలుపు కుంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ ప్రభుత్వం కలిసి సినీ పరిశ్రమకు అండగా నిలబడాలి అని కోరుకుంటున్నాము. సోషల్ మీడియా ద్వారా పైరసీ వల్ల జరిగే నష్టాన్ని ప్రేక్షకులకు మరింత అర్థం అయ్యేలా చేయాలి. పైరసీ చేసేవారిని కఠినంగా శిక్షించాలి. త్వరలో ప్రభుత్వం నుండి మాకు ఇంతగా అండగా నిలబడి సాయం చేసిన వారిని సత్కరించి మా ధన్యవాదాలు తెలుపుకుంటాము" అన్నారు. చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ... " పైరసీ వారిని పోలీస్ వారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. పట్టుకున్న సినిమా టికెట్ ధరలు ఎక్కువ ఉండటం వల్ల ప్రేక్షకులు సినిమాలను పైరసీలో చూస్తున్నారు అంటున్నారు.

# క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'పాంచ్ మినార్'



రాజ్ తరుణ్ హీరోగా రామ్ కడుముల దర్శకత్వంలో రూపొం దిన క్రైమ్ కామెడీ ఎంటర్ టైనర్ 'పాంచ్ మినార్'. రాశి సింగ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. గోవింద రాజు ప్రజెంట్ చేస్తున్న ఈ చిత్రాన్ని కనెక్ట్ మూవీస్ ఎల్ఎల్పి బ్యానర్ పై మాధవి, ఎమ్. ఎస్.ఎమ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సాంగ్స్, టీజర్, ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. నవంబర్ 21న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో రాజ్ తరుణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**పాంచ్ మినార్ ఎప్పుడు మొదలైంది? ఈ కథ ఎలా ఉండబోతుంది ?**

సినిమాని ఈ ఏడాదిలోనే మొదలుపెట్టాం. ఇది ప్రాపర్ క్రైమ్ కామెడీ. కథ నుంచి బయటికి వెళ్లకుండా జానర్ కి తగ్గట్టు ప్రతి సిచువేషన్ లోనూ మంచి ఫన్ ఉంటుంది. స్క్రీన్ ప్లే చాలా ప్రత్యేకంగా ఉంటుంది. నాకు కథ వినగానే చాలా నచ్చింది. నిర్మాతలు సినిమాకి కావలసిన ప్రతిదీ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సమకూ ర్చారు. మేము అడిగిన ఆర్టిస్టులని ఇచ్చారు. సినిమా మేము అనుకున్న దాని కంటే చాలా బెటర్ గా వచ్చింది.

**పాంచ్ మినార్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

ఈ సినిమాలో ఒక కీలక మలుపులో వినిపించే పదం అది. దాంతో కథ ఇంకో మలుపు తిరుగుతుంది. వినడానికి చాలా క్యాచిగా ఉండే పదం కావడంతో టైటిల్‌గా పెట్టాం. అంతేగాని పాంచ్ మినార్ అనేది ఒక ఫిజికల్ ఎంటిటీ కాదు.

**ఈ కథ, మీ క్యారెక్టర్ గురించి ఒక్క లైన్‌లో చెప్పాలంటే?**

ఉద్యోగం సంపాదించే క్రమంలో ఈజీగా డబ్బులు సంపాదించాల నుకునే ఓ కుర్రాడు ఎలాంటి సిచువేషన్ లో ఇరుక్కున్నాడు అనేది కథ. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఎంత నలిగిపోతుంటే చూసే వాళ్ళకి అంత నవ్వొస్తుంది. ఇది కంప్లీట్‌గా ఫిక్షనల్ స్టోరీ.

**గతకొంత కాలంగా మీ నుంచి వస్తున్న సినిమాలు అనుకున్న రీచ్ సాధిస్తున్నాయా?**

ఇప్పటివరకు నేను చేసిన సినిమాల ప్రతి కథలో ఒక కొత్తదనం ఉంటుంది. ఏదో కొత్త పాయింట్ చెప్పారు అనే ఫీలింగ్ క్రియేట్ చేస్తుంది. ఈ సినిమాల్లో కూడా అలాంటి ఒక కొత్తదనం ఉంది. నా గత కొన్ని సినిమాల్లో అనుకున్నంత రీచ్ కాలేదు. అయితే దానికి చాలా కారణాలు ఉండొచ్చు. ఈ సినిమా మాత్రం తప్పకుండా ఆడియన్స్ కి రీచ్ అవుతుంది. నాకు నా కెరియర్ విషయంలో ఎలాంటి తొందరపాటు లేదు. నేను గత ఏడాదిన్నరగా కొన్ని ప్రాజెక్ట్స్ చేశాను. అవి ఒక్కొక్కటిగా వస్తున్నాయి.

# "రాజు వెడ్స్ రాంబాయి" రిలీజైన రోజు నుంచి నా జీవితం మారిపోతుంది

అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నారు. ఇంటర్వ్యూలో హీరో హీరోయిన్స్ అఖిల్ రాజ్, తేజస్విని సినిమా హైలైట్స్ తెలిపారు. హీరో అఖిల్ రాజ్ మాట్లాడుతూ... యాక్టర్ కావాలి అనేది నా డ్రీమ్. ఇంటర్ చదివిన తర్వాత ఇండస్ట్రీకి వచ్చాను. మీడియాలో యాంకర్, ఫొటోగ్రాఫర్‌గా వర్క్ చేశాను. యూట్యూబ్ షార్ట్ ఫిలింస్ చేశాను. వాటిలో సఖియా, ఏవండోయ్ ఓనర్ వంటి షార్ట్ ఫిలింస్ మంచి పేరు తీసుకొచ్చాయి. విందుభోజనం అనే మూవీ చేశాను. అది థియేట్రికల్ రిలీజ్ కాలేదు, ఆహాలో స్ట్రీమింగ్‌లో ఉంది. ఇవన్నీ చేస్తున్న టైమ్ లోనే లాక్ డౌన్ వచ్చింది. అందరితో పాటు నేనూ ఆగిపోయా. కొన్నాళ్లు థియేటర్ ట్రైనింగ్ తీసుకున్నాను. "రాజు వెడ్స్ రాంబాయి" మూవీకి ఆడిషన్ చేశాక సెలెక్ట్ అయ్యాను. తెలంగాణ యాస నాకు తెలిసినా మన దగ్గర కూడా ప్రాంతాన్ని బట్టి పదాలు పలికే తీరు మారుతుంది. కథ జరిగిన ఊరులో ఎలా మాట్లాడుతారో నేను డైరెక్టర్ నుంచి తెలుసుకున్నా. రెండు నెలలు డప్పు కొట్టడం నేర్చు కున్నా, ఇప్పుడు ఆ డప్పు పూర్తిగా వచ్చింది. ఈ సిని మాలో అవకాశం అంత సులువుగా రాలేదు. చాలా ఆడి షన్స్ ఇచ్చాను. డైరెక్టర్ సాయిలు, వేణు, ఈటీవీ విన్.. ఇలా అందరి ముందు ఆడిషన్స్ ఇచ్చాక నన్ను తీసుకున్నారు. ఈ చిత్రంలో నేను చేసిన రాజు పాత్ర ప్రతి అబ్బాయికి కనెక్ట్ అవుతుంది. ప్రతి ప్రేమలో బాధ, కోపం, సంతోషం ఉంటాయి. ప్రేమ కు ఎదురయ్యే ప్రతి పరిస్థి తిలో ధైర్యంగా నిలబడతాడు రాజు. నిజమైన ప్రేమలో ఉన్న ప్రేమికులు ఒకరి కోసం మరొ కరు ఎంత బలంగా నిలబడతారు అనేది ఈ మూవీ కథ. చాలా ఇంటెన్స్ స్టోరీ ఇది. ఈ స్క్రిప్ట్ చదివేప్పుడు క్లైమాక్స్ లో ఊపిరి ఆడనట్లు అనిపించింది. క్లైమాక్స్ చదివిన బాధ లోనే ఉండిపోయా. నిజ జీవితంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడం విషాధకరం. ఆ ప్రేమికులు ఈ ఘటనను ఎలా డీల్ చేశారో కదా అని బాధగా అనిపించింది.



హీరోయిన్ తేజస్వినీ మాట్లాడుతూ... నా జర్నీ 2019లో బిగిన్ అయ్యింది. ఆ ఇయర్ ఒక షార్ట్ ఫిలింలో నటిం చాను. ఆ తర్వాత కమిటీ కుర్రోళ్లు సినిమాకు ఆడిషన్ ఇచ్చాను. నన్ను సెలెక్ట్ చేశారు. అది నా మొదటి మూవీ. కమిటీ కుర్రోళ్లు మూవీ డైరెక్టర్ యదు వంశీ ద్వారా "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా గురించి తెలిసింది. ఈ చిత్రంలో రాంబాయి క్యారెక్టర్ కు నేను సరిపోతానని సెలెక్ట్ చేశారు. అలా ఈ ప్రాజెక్ట్ లోకి వచ్చా. నేను పుట్టి పెరిగింది రాజమండ్రిలో. "రాజు వెడ్స్ రాం బాయి"లో తెలంగాణ యాసలో మాట్లాడేందుకు మా డైరెక్టర్ సాయిలు సపోర్ట్ చేశారు. ఆయనకు ఈ కథ జరిగే ఊరి వాళ్లు ఎలా మాట్లాడుతారో పూర్తిగా తెలుసు. నేను అలా మాట్లాడేలా ప్రతి పదం ఎలా పలకాలో నేర్పించారు. రాంబాయి పాత్రలో అనేక లేయర్స్ ఉన్నాయి. తను ప్రేమికుడు రాజు దగ్గర క్యూట్‌గా హ్యాపీగా ఉంటుంది, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంగా నిలబడుతుంది, తన ప్రేమను తండ్రి అంగీకరించాలని తపన పడుతుంది.

# 'ప్రేమంటే' ఫన్ థ్రిల్లింగ్ రోలర్ కోస్టర్ ట్రైలర్

ప్రియదర్శి రిఫ్రెషింగ్ రొమాంటిక్ కామెడీ మూవీ ప్రేమంటే నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. సుమ కనకాల ఒక ముఖ్యమైన పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నారు. పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మాణంలో, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది.



దివంగత నారాయణ్ దాస్ నారంగ్‌గారికి ట్రిబ్యూట్‌గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. ఈ సినిమా టీజర్, సాంగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. కొత్తగా పెళ్ళయిన జంట జీవితంలోని ప్రేమ, గొడవలు, సరదాలు, సంతోషాలని ట్రైలర్ ఫన్ రోలర్ కోస్టర్ రైడ్‌లా ప్రజెంట్ చేసింది. ప్రియదర్శి నేచరల్, హ్యూమరస్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. ప్రియదర్శి, ఆనంది కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి సిట్యువేషన్ ఎంటర్టైనింగ్ గా వుంది. కానిస్టేబుల్ క్యారెక్టర్‌లో సుమ కనకాల తన సిగ్నేచర్ మార్క్‌తో అలరించారు. ట్రైలర్ చివర్లో తను చెప్పిన డైలాగ్ హైలెట్‌గా నిలిచింది. డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ ఫన్ ఎమోషన్‌ని బ్యాలెన్స్ చేస్తూ అందరికీ కనెక్ట్ అయ్యే ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లా ప్రజెంట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ విశ్వనాథ్ రెడ్డి లైవ్లీ విజువల్స్ అందించారు. లియాన్ జేమ్స్ బ్యాగ్ గ్రౌండ్ స్కోర్ ఫన్‌ని మరింత ఎలివేట్ చేసింది. ఎడిటర్ రాఘవేంద్ర తిరున్, ప్రొడక్షన్ డిజైనర్ అరవింద్ మూలే, డైలాగ్ రైటర్స్ కార్తిక్ తుపురాణి, రాజ్‌కుమార్ అందరూ ది బెస్ట్ వర్క్ ఇచ్చారు. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. ట్రైలర్ సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044